



పట్టణ ప్రగతితో

రూ. 28.29 కోట్లతో పనులు

రూ.70 కోట్లతో 'కాళోజీ', 2,051 'డబుల్స్' పూర్తి

చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పట్టణ ప్రగతి కింద జిల్లాలో 312 పనులకుగాను 172 పనులు రూ.28.29కోట్లతో పూర్తి చేసినట్టు చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ తెలిపారు. మంగళవారం ఉదయం 11గంటలకు హన్మకొండ పరేడ్ గ్రౌండ్‌లో చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్మార్ట్ సిటీ పథకం కింద మరో 60 రకాల పనులను రూ.720 కోట్లతో చేపట్టామన్నారు. వీటిలో 25 పనులు పూర్తయినట్లు తెలిపారు. 'కుడా' ఆధ్వర్యంలో రూ.70 కోట్లతో కాళోజీ కళాక్షేత్రాన్ని నిర్మిస్తున్నామని, పనులు తుది దశలో వున్నాయన్నారు. రూ.30 కోట్లతో భద్రకాళి గుడి మాదవీధుల నిర్మాణం చేస్తున్నామన్నారు. రూ. 74.50కోట్లతో వరంగల్ బస్టాండ్ నిర్మాణం, రూ.50 కోట్లతో ఇన్నర్‌రింగ్ రోడ్డును నిర్మించనున్నట్లు చెప్పారు. ఉనికిచర్లలో 135 ఎకరాలలో మోడల్ లే ఔట్ అభివృద్ధికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. జిల్లాలో 4,480 డబుల్ బెడ్రూంలు మంజూరు కాగా, ఇప్పటి వరకు 2,051 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం పూర్తయ్యిందన్నారు. గృహలక్ష్మీ పథకం కింద జిల్లాకు 8,400 గృహాలను కేటాయించినట్టు తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్ల స్థలాల మంజూరు ప్రక్రియ పురోగతి వుందన్నారు. హుజురాబాద్-పరకాల రహదారిపై రూ.76 కోట్లతో ఆర్వోబీ, హన్మకొండ-కాజీపేట మధ్య ఆర్వోబికి రూ.76 కోట్లు, హన్మకొండ-మల్కాపూర్ మధ్య ఆర్వోబి నిర్మాణానికి రూ.35 కోట్లు మంజూరయ్యాయన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నుండి ఐనవోలు వరకు వయా కూనూరు రోడ్డు విస్తరణకు రూ.20 కోట్లు, ధర్మసాగర్ నుండి వేలేరు వరకు రహదారుల విస్తరణకు రూ.20 కోట్లు మంజూరై పనులు పురోగతిలో వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు అరూరి రమేష్, చల్లా ధర్మారెడ్డి, కుడా ఛైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, పోలీసు కమిషనర్ ఏవీ రంగనాథ్, కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ అర్బన్ జడ్పీ ఛైర్మన్ డాక్టర్ సుధీర్‌కుమార్, వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా, అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలిస్ కమిషనరేట్‌లో...

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనరేట్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలిస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పోలీసు కమిషనర్ చేతుల మీదుగా చిన్నారులు, సిబ్బందికి మిఠాయిలను పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు మురళీధర్, రవీందర్, అబ్దుల్ బారీ, ఎసీపిలు, ఇన్స్‌పెక్టర్లు, ఆర్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య స్ఫూర్తితో

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



స్వాతంత్ర్య స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పస్రా పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను సీనియర్ నాయకులు అంబాల పోసాలు ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సూడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగంలో పేర్కొన్న హక్కులు పాలకులు హరిస్తున్నారని విమర్శించాఉరు. దేశంలో మెజార్టీ మత రాజకీయాలు అమలు చేస్తూ రెచ్చగొడుతూ దేశాన్ని మత ప్రాతిపదికన చీల్చే పద్ధతిని కొనసాగిస్తున్నారని అన్నారు. దేశంలో మైనార్టీలు మెజార్టీ కట్టుబడి ఉండాలంటూ నేడు మణిపూర్‌లో 45 రోజులుగా రెండు జాతుల మధ్య కొట్లాట పెట్టారని అన్నారు. 76 ఏళ్ల తర్వాత మహిళలని నగ్నంగా ఊరేగించి సాంఘిక అత్యాచారం చేసి పైశాచిక ఆనందం పొందారంటే సమాజం ఎటు పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మత రాజకీయాలను విడనాడాలని హితవు పలికారు. రాజ్యాంగ విలువలను కాపాడాలని, దేశంలో భిన్నత్వంలోని ఏకత్వాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు తీగల ఆదిరెడ్డి, గొంది రాజేష్, కడారి నాగరాజు, ముమ్మిడి ఉపేంద్ర చారి కారం రజిత, అంబాల మురళి రెడ్డి, పురుషోత్తం రెడ్డి, ధర్మారెడ్డి కొడెపాక పోశాలు, బద్దమోహన్ రెడ్డి, మంచాల కవిత, రాజేశ్వరి, సరిత తదితరులు పాల్గొన్నారు.

సమరయోధుల స్ఫూర్తితో ప్రగతి వైపు

మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-మహబూబాబాద్

స్వాతంత్ర సమరయోధుల స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధిని ప్రగతి వైపు పయనింప చేయడానికి అధికార యంత్రాంగం, ప్రజలు కృషి చేయాలని మంత్రి సత్యవతి రాథోడ్ ఆకాంక్షించారు. మంగళవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో 77వ స్వాంతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గిరిజన, స్త్రీ - శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ జాతీయ జెండా ఎగురవేశారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులను ఘనంగా సన్మానించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వివిధ ప్రభుత్వ శాఖల ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన శకటాలను మంత్రి సందర్శించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి వారిని అభినందించారు. వివిధ శాఖల్లో ప్రతిభను కనబరిచిన ఉద్యోగులకు మంత్రి ప్రశంస పత్రాలను అందజేతీ ప్రసంగించారు. నవతరానికి, స్వాతంత్ర్య పోరాట ఘటనలు తెలియచేయాలని అన్నారు. ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశ ఔన్నత్యాన్ని చాటినట్లు తెలిపారు. జూన్ 2వ తేది నుండి 22 వరకు రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల పేరిట 21 రోజుల పాటు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నామన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో రాష్ట్రం, జిల్లా సాధించిన ప్రగతిని వివరించారు. జిల్లా అభివృద్ధిలో తమవంతు సహకారం అందిస్తూ, భాగస్వామ్యులవుతున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, జెడ్పీ ఛైర్మన్ ఆంగోతి బిందు, కలెక్టర్ కె.శశాంక, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



దేశంలోనే తెలంగాణ నెంబర్‌వన్

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-జనగామ

సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో సమగ్రాభివృద్ధి చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా నిలిపారని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జనగామ పట్టణం ధర్మ కంచ మినీ స్టేడియంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందానాన్ని స్వీకరించి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఉక్కు సంకల్పంతో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో 2014, జూన్ 2వ తేదీన తెలంగాణను తెచ్చుకున్నామని తెలిపారు. అనతి కాలంలోనే కేసీఆర్ సమర్థ పరిపాలనతో రాష్ట్రం అద్భుత విజయాలను సాధించిందని తెలిపారు. జాతీయ స్థాయిలో మన రాష్ట్రం అనేక రంగాల్లో సాధించిన అవార్డులు, సమర్థవం తంగా సాగుతున్న పరిపాలనకు గీటురాళ్లు అన్నారు. కరువు కాటకాలతో ఉండే జనగామ ప్రాంతం ఇవ్వాళ సాగునీటితో సస్యశ్యామలం అయింది అన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ సహ కారంతో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, రాజయ్యతో కలిసి అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేసేందుకు అధికారులు అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, జడ్పీ ఛైర్మన్ పాకాల సంపత్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోగల జమున లింగయ్య, ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ శివలింగయ్య, అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తొలిజాబితాపై

సర్వత్రా ఉత్కంఠ

నాలుగు స్థానాలపై సస్పెన్స్..



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో తొలిదఫాలో బిఆర్ఎస్ అభ్యర్థులెవరనేది తీవ్ర ఉత్కంఠ కలిగిస్తుంది. జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 8 స్థానాలకు అభ్యర్థులను బిఆర్ఎస్ పార్టీ ఖరారు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. ఇదిలావుంటే 6 స్థానాలే ఖరారయ్యాయనే ప్రచారం కూడా వుంది. త్వరలోనే ఈ జాబితా ప్రకటించే అవకాశముండడంతో రాజకీయంగా ఉత్కంఠ నెలకొంది. అధికారికంగా ప్రకటన వెలువడితేనే తొలిదఫా ఎన్ని స్థానాలు ఖరారవుతాయో తేలనుంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాల్లోనూ బిఆర్ఎస్ పార్టీ టికెట్‌నాశిస్తున్న ఆశావహులు అధికంగానే వున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలను మార్చే పరిస్థితి వస్తే వారిని ఎలా కట్టడి చేయాలన్న విషయంలోనూ అధిష్టానం వ్యూహాత్మకంగా వ్యవహరించే అవకాశం లేకపోలేదు.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 12 శాసనసభ నియోజకవర్గాల్లో త్వరలోనే బిఆర్ఎస్ పార్టీ 6 లేదా 8 స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేస్తుందనే ప్రచారం జరుగుతుంది. పలు స్థానాల్లో సిట్టింగ్‌లను మార్చే యోచనలో పార్టీ నాయకత్వం వుందని తెలుస్తుంది. జిల్లాలో ఇప్పటికే 12 స్థానాల్లో 11 స్థానాలు బీఆర్ఎస్ ఖాతాలో వున్న విషయం విదితమే. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పాలకుర్తి, నర్సంపేట, వరంగల్ వెస్ట్, వర్ధన్నపేట, భూపాలపల్లి, పరకాల నియోజకవర్గాల విషయంలో పార్టీలో ఇప్పటికే స్పష్టత వున్నట్లు తెలుస్తుంది. ఇక్కడ సిట్టింగ్‌లకే అవకాశమనేది గతంలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ బహిరంగసభల్లోనే స్పష్టతనిచ్చిన విషయం విదితమే. ఇక మిగతా 6 నియోజకవర్గాల్లో సస్పెన్స్ కొనసాగుతుంది. ములుగు నియోజకవర్గంలో మాత్రమే కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క విజయం సాధించిన విషయం విదితమే. ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి ఖరారు తుది జాబితాలో మాత్రమే ప్రకటించే అవకాశమున్నట్లు తెలుస్తుంది.

ఆందోళనలో సిట్టింగ్‌లు

జిల్లాలో పలు నియోజకవర్గాల్లో సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో తీవ్ర ఆందోళన కొనసాగుతుంది. వరంగల్ తూర్పు, జనగామ, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో సిట్టింగ్‌ల మార్పు వుంటుందని ప్రచారం జరుగుతుంది. డోర్నకల్ నియోజకవర్గంలో సీనియర్ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్ వయోభారం నేపథ్యంలో ఆయన స్థానంలో ఆయన కుటుంబసభ్యుల్లో ఒకరికి ఛాన్స్ ఇస్తారన్న ప్రచారం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతుంది. మహబూబాబాద్, జనగామ నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ముప్పు తప్పదని తెలుస్తుంది. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఇద్దరు మాజీ డిప్యూటీ సీఎంలు డాక్టర్ తాటికొండ రాజయ్య, కడియం శ్రీహరి తీవ్ర పోటీ నెలకొంది. ఈ రెండు గ్రూపుల ఆధిపత్యం నేపథ్యంలో ఎవరికివారే పార్టీ టికెట్ నాదంటే నాదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. జనగామ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్థానంలో మరొకిరికి అవకాశం ఇచ్చే పరిస్థితి వుందని పార్టీ వర్గాల్లో చర్చించుకుంటున్నాయి. జనగామలో పార్టీ టికెట్ కోసం ఇద్దరు ఎమ్మెల్సీలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి గ్రౌండ్ వర్క్ చేసుకుంటుండగా, తాజాగా రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి సైతం ఇదే స్థానం కోసం పట్టు పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఏదేమైనా ఈ 4 స్థానాలపై అటు సిట్టింగుల్లో, ఇటు ఆశావహుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొని ఉంది.

దేశ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

ఎమ్మెల్సీ, రైతుబంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రతి ఒక్కరూ దేశ అభ్యున్నతికి తమ వంతు కషి చేయాలని ఎమ్మెల్సీ, రైతు బంధు సమితి అధ్యక్షులు పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లాలోని అంబేడ్కర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడు కల్లో ఆయన పాల్గొని గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గోరికొత్తపల్లి" నూతన మండలం ఏర్పాటు చేశామన్నారు. సబ్ రిజిస్ట్రార్, సహాయ కార్మిక శాఖ కార్యాలయాలు ఇటీవల ప్రారంభించుకొని సేవలందిస్తున్నట్టు తెలిపారు. ఇటీవల వరద ప్రవాహానికి మోరంచపల్లి గ్రామం నీటమునిగిందని, జిల్లా యంత్రాంగం స్పందించి సహాయ చర్యలు చేపట్టిందన్నారు. జిల్లా డిజాస్టర్ ఫోర్స్ ఏర్పాటు చేశామని, 20 మంది సభ్యులతో 2 విపత్తు రక్షక దళాలు పని చేస్తాయన్నారు. మొదటి దఫాలో రైతులకు లక్ష రూపాయల రుణాలను ప్రభుత్వం మాఫీ పూర్తి చేసిందని, ప్రస్తుతం 60 వేల 601 మంది రైతులకు 360 కోట్ల 28 లక్షల రుణమాఫీ ప్రక్రియ సెప్టెంబర్ రెండవ వారం నాటికి పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుతం వానాకాలం పంటకు సంబంధించి జిల్లాలోని లక్షా6వేల574మంది రైతులకు రూ.112 కోట్ల47లక్షల రైతుబంధు, గత సంవత్సరం మరణించిన 286 రైతు కుటుంబాలకు రూ.14కోట్ల30 లక్షల సహాయాన్ని అందించామన్నారు. భూపాలపల్లిలో 1003 డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి అర్హులకు పంపిణీ చేస్తున్నామని, గహలక్ష్మీ కింద ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి దశలో 3వేల ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. అర్హులను ఎంపిక చేసి త్వరలో లబ్ది చేకూరుస్తామన్నారు. వికలాంగులకు రూ.4016 పింఛన్ అందిస్తున్నట్టు తెలిపారు. కార్మిక శాఖ పరిధిలో జిల్లాలో ఘననీయమైన అభివృద్ధి సాధించామన్నారు. 3,210 మంది రైతులకు పోడు పట్టా పాస్ పుస్తకాలు పంపిణీ చేశామన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ పథకం కింద ఇప్పటి వరకు 48 యూనిట్లను లబ్దిదారులకు పంపిణీ చేశామని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో 151 యూనిట్లకు దళితబంధు మంజూరు చేశామని, రెండవ దశలో ప్రతి అసెంబ్లీ నియోజక వర్గానికి 1100 యూనిట్లు మంజూరైనట్టు తెలిపారు. జిల్లాలో 91 మంది దళితులకు 3 ఎకరాల భూ పంపిణీ చేశామన్నారు. వైద్య విద్యా రంగాల్లో సమూలమైన మార్పులు తీసుకొచ్చామన్నారు. పల్లెప్రగతి ద్వారా జిల్లాలోని గ్రామాలు అభివద్ధి బాటలో ఉన్నాయని అన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీ అభివద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు కనీస మౌలిక వస్తువులు కల్పించడం, అభివద్ధి కార్యక్రమాలను అమలు చేయడంలో జిల్లా ముందు వరుసలో ఉందని అన్నారు. అనంతరం జీఓ 58 కింద 49 ఇంటి పట్టాల, స్వశక్తి సంఘాలకు చెందిన 12 కోట్ల 50 లక్షల, 48 గొర్రెల యూనిట్ల, సీఎం గిరి వికాసం కింద 7 మోటార్లు, రెగ్యులర్ చేసిన ఆరుగురు పంచాయతీ కార్యదర్శిల ఉత్తర్వులు, 12 ఈ శ్రమ్ కార్డులు పంపిణీ చేశారు. వరద సమయంలో పనిచేసిన ఎన్‌టిఆర్ఎఫ్ ముఖేష్ కుమార్ బందానికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, మున్సిపల్ ఛైర్పర్సన్ వెంకట రాణి సిద్దు ,గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ రమేష్ గౌడ్, జడ్పీ వైస్ ఛైర్ పర్సన్ కల్లెపు శోభ రఘుపతిరావు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రభుత్వం పూర్తిగా సఫలీకృతమైంది

శాసనమండలి విప్ ఎమ్మెస్ ప్రభాకర్‌రావు

నవతెలంగాణ - ములుగు

రైతుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడంలోనూ ప్రభుత్వం పూర్తిగా సఫలీకతమైందని తెలంగాణ శాసనమండలి విప్ ఎమ్మెస్ ప్రభాకర్‌రావు అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలో రైతుబంధు ద్వారా ఇప్పటి వరకు 83,448మంది రైతులకు రూ.63కోట్ల99 లక్షలు వారి ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. రైతు బీమా ద్వారా ఇప్పటివరకు 1009మంది రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున రూ.50కోట్ల45లక్షలు రైతుల నామినీల ఖాతాలలో జమ చేసినట్టు చెప్పారు. ఆహారభద్రత పథకం ద్వారా ఇప్పటి వరకు జిల్లాలో 91వేల595 కార్డులు జారీచేసి, 2లక్షల54వేల596 నిరుపేదలకు బియ్యం ఇతర సరకులు అందిస్తున్నామని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు రబీ, ఖరీఫ్ వంటలకు 165 కొనుగోలు కేంద్రాల ద్వారా 67వేల916 టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.138కోట్ల62 లక్షలు చెల్లించినట్టు తెలిపారు. అలాగే 427 ఎకరాలలో బిందు సేద్యం పరికరాలు అందించుటకు ఏర్పాట్లు చేశామన్నారు. సమీకృత జాతీయ నూనె గింజల, పామ్ ఆయిల్ పథకంలో భాగంగా 271 ఎకరాలలో మొక్కలను నాటించామన్నారు. ఎన్ఆర్యిజిఎస్. ద్వారా 536 ఎకరాల్లో పండ్ల మొక్కల పెంపకానికి 305 మంది రైతులను ఎంపిక చేశామన్నారు. అలాగే మార్కెటింగ్ శాఖ, విద్యుత్ శాఖ, పరిశ్రమల శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖల ద్వారా జిల్లాలో ఘననీయమైన అభివృద్ధి సాధించినట్టు చెప్పారు. ప్రకతి వైపరీత్యాల వల్ల జిల్లాలోని మేడారం , కొండాయి, మల్యాల, దొడ్ల, బుర్గుపేట గ్రామాలతో పాటు పలు ప్రాంతాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, పకడ్బందీ చర్యలు చేపట్టామన్నారు. ప్రాణం నష్టం జరిగిన ఒక్కొక్కరికి రూ.5లక్షలు వారి కుటుంబ సభ్యులకు అందించనున్నామన్నారు. గృహలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాకు 3790 ఇండ్లను మంజూరు చేశామన్నారు. అలాగే కార్మిక శాఖ, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుశాఖ ద్వారా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం స్వాతంత్ర సమరయోధులు బాసాని నారాయణ, చిందం రాజమల్లును సత్కరించారు. వరదల సమయంలో ఉత్తమ సేవలదించిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జెడ్పి ఛైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ డి వేణు గోపాల్, ఒస్డి అశోక్ కుమార్, ఏఎస్పీ సంకీర్త్, ఆర్డీఓ కే. సత్య పాల్ రెడ్డి, అదనపు ఎస్పి సదానందం, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ గోవింద నాయక్, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పళ్ళ బుచ్చయ్య ఎంపిపిలు గండ్ర కోట శ్రీదేవీ, శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీలు గై రుద్రమదేవి, హరిబాబు, వైద్యాధికారి అప్పయ్య, డీసీఓ సర్దార్ సింగ్, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, డీఏఓ గౌస్ హైదర్, డీపీఆర్ఓ రఫిక్, సీపీఓ ప్రకాష్ డీఈవో పానిని బీసీ వెల్ఫేర్ అధికారుల లక్ష్మణ్ డిడబ్లూఓ ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

ఓసిటి గ్రౌండ్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరంలోని ఓసిటి ఐడిఓసి మైదానంలో మంగళవారం 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభను కనబరిచిన పలువురు అధికారులకు, వరద సహాయక చర్యలో పాల్గొన్న ప్రజలను పురస్కారాలతో సత్కరించారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార అభివద్ధి సంఘం, మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు ఇతర శాఖలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ 9ఏళ్ల కెసిఆర్ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివద్ధిని వివరించారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వరంగల్ జిల్లా పరిషత్ ఛైర్మన్ గండ్ర జ్యోతి, మాజీ ఛైర్మన్ సమ్మారావు, కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలి



నిరవధిక సమ్మె ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎంపీహెచ్ఏ నోటిఫికేషన్ రద్దు చేసి రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్టు సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సమ్మె శిబిరాన్ని మంగళవారం సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ 16 ఏండ్లుగామ సెకండ్ ఏఎన్ఎంలు గ్రామాల్లో పనిచేస్తున్నా పర్మినెంట్ చేయకపోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం ప్రతి నెలలో అన్ని రకాల పనులు 24 గంటలు చేపించడం వల్ల ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా కాలంలో రెండు సంవత్సరాలు ప్రాణాలకు తెగించి వారు సేవలందించారన్నారు. వారి శ్రమను గుర్తించకుండా కాలయాపన చేయడం సరికాదన్నారు. తక్షణమే సెకండ్ ఏఎన్ఎంలను పర్మినెంట్ చేయాలని, పండగలు, వారంత సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షు, కార్యదర్శులు జమున రాణి, మంజుల,కౌసల్య, సీత, భాగ్య, లలిత, అనురాధ, సమ్మక్క, నర్సమ్మ, ఉషా, రమ, సుజాత, సత్య, తిరుపతమ్మ, సులోచన పాల్గొన్నారు.

రెగ్యులర్ చేయాలి : సుధాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏ ఎన్ ఎం లను రెగ్యులర్ చేయాలని తెలంగాణ యునైటెడ్ మె డికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి జిల్లా పల్లి సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏఎన్ఎం ల పట్ల ప్రభుత్వ వైఖరి చాలా దుర్మార్గంగా ఉందని ధ్వజమెత్తారు. 16 సంవత్సారాలు పని చేస్తున్న ఏఎన్ఎంలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్ సునీత, కె సదాలక్ష్మి, బి దీన, బి కలాప్రియ, కే మంజుల, కృష్ణమూర్తి, చారి తదితరులు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే : మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేని, పేదల కష్టాలు తీరు తాయని నాయకపోడ్ ఆదివాసీ గిరిజనులకు జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు భరోసా ఇచ్చారు. మంగళవారం మండలంలోని కొయ్యూర్ గ్రామ పరిధి పీవీనగర్‌లో ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి గిరి జనుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటి సమస్య, పారిశుద్యం,అప్రటిత విద్యుత్ కోతలు, పేదలకు ఇండ్లు రావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి ప్రజలు తీసుకొచ్చారు. గిరిజనులు అధైర్య పడొద్దని అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చినట్టు, ఇండ్లు కట్టుకోడానికి ప్రతి కుటుంబానికి రూ.5లక్షలు ఇస్తామన్నారు. తాగునీరు కోసం త్వరలో బోర్ వేయాలని ఎంపీటీసీ ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణను ఆదేశించారు. పారిశుద్యం సమస్యను ఎంపీడీఓతో, విద్యుత్ సమస్యను డీఈతో మాట్లాడి పరిష్కరించాలని



ఆదేశించారు. వరదల్లో కొట్టుకుపోయి మేటలు పెట్టిన పొలాలను వ్యవసాయ అధికారులు ఏనుమ్యురేషన్ చేసి పంపాలని అన్నారు. విరిగిన స్తంబాలు, కొట్టుక పోయిన మోటార్లు, విద్యుత్ తీగలు బిగించాలని ఆదేశించారు. అనంతరం వరదల్లో ఇండ్లు నీటమునిగిన బాధిత 80 కుటుంబాలకు బియ్యంతోపాటు నిత్యావసర సరుకులు అందజేశారు. జెడ్పిటిసి అయిత కోమలరాజిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, సర్పంచ్ లు శనిగరం రమేష్,మమత, సింగిల్ విండో డైరెక్టర్లు బొమ్మ రమేష్ రెడ్డి, సంగేం రమేష్, మత్స్యశాఖ రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి జగిడి శ్రీనివాస్, సమ్మయ్య, మండల మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు కాంగ్రెస్ అండగా ఉంటుంది

ప్రజలు అధైర్య పడొద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మంగళవారం మండలంలోని పీవీనగర్, కొండంపేట గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన, అనారోగ్యంతో మంచాన పడిన పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. పీవీనగర్ లో చిన్నారులు,యువత చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. గిరిజనులకు విద్యపై ఎలాంటి సమస్యలు వచ్చినా తన దృష్టికి తీసుకొస్తే సహకరిస్తానన్నారు. విద్య,వైద్యంపై ప్రభుత్వానికి పట్టింపులేదని ఆరోపించారు. అనంతరం పీవీ నగర్ 7వ వార్డు సభ్యురాలు ముంజం శిరిషకు కాంగ్రెస్ పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, జెడ్పిటిసి కోమల రాజిరెడ్డి, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, జిల్లా కార్యదర్శి జంగిడి శ్రీనివాస్, భోగే మల్లయ్య, సింగిల్ విండో డైరెక్టర్లు రమేష్ రెడ్డి, రమేష్, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలకు వాటర్ ఫ్రీజర్లు బహూకరణ

నవతెలంగాణ-చిట్యాల

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాంఘిక సం క్షేమ గురుకుల బాలికల పాఠశాలలకు చిట్యాల జెడ్పీఎస్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థి అమెరికాకు చెందిన కోడెల రూప నైట్ రాయన్ నైట్ దంపతులు వారి కుమారుడు రిహన్ జన్మదిన వేడుకల సందర్భంగా మంగళవారం రూ.50వేల విలువైన రెండు వాటర్ ఫ్రీజర్లు బహూకరించారు. ఈ సందర్భంగా రోపోనైట్ మాట్లాడుతూ విద్య పట్ల అంకిత భావం క్రమశిక్షణ కలిగి ఉన్నత స్థానంలోకి ఎదగాలని అన్నారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటి విద్యార్థులకు పెన్సిల్స్, స్వీట్లు, రబ్బర్లు, డిక్షన రీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూపానైట్ రాయన్ నైట్ దంపతులను ప్రధానోపా ధ్యాయులు శ్రీరాం రఘుపతి, ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతి ఉపాధ్యాయులు కలిసి సన్మా నించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ గుర్రపు రాజ మౌళి ఉపా ధ్యాయులు బొమ్మ రాజమౌళి, బుర్ర సదయ్య వైస్ ప్రిన్సిపాల్ సత్యం రూప అత్తమామలు కీష్ట నైట్, డ్యారల్ నైట్ రూప సోదరులు కోడెల సదానందం, కోడెల రాజమల్లు, రాంబాబు రాజేష్, మహేష్, సాత్విక్ మణికుమార్, తదితరులు పాల్గొన్నారు.



నిరుపేద కుటుంబానికి వార్డు సభ్యుడి చేయూత

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ఈదుల చెరువులో నిరుపేద కుటుంబానికి చెందిన పెనగొండ వినోద్ పడి మృతిచెందిన విషయం విధితమే. మంగళవారం బాధిత కుటుంబానికి 2వ వార్డు సభ్యుడు బండి స్వామి పరామర్శించి 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేసి చేయుతనిచ్చారు.



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని సూరారం గ్రామానికి చెందిన చల్ల సమ్మక్కకు మంజూరైన రూ.12000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మడక తిరుమల ప్రతాప్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా కార్యవర్గ సభ్యులు తులసి మహేశ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి లేళ్ల ముక్తేశ్వర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎనగందుల సుందర్, గ్రామ శాఖ మహిళా అధ్యక్షురాలు మేకల శంకరమ్మ, గ్రామశాఖ ఉపాధ్యక్షులు చల్ల శంకర్, గ్రామ శాఖ కార్యదర్శి ముల్కాల శ్రీను, గ్రామ శాఖ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొయ్యల శ్రీను, మాజీ సర్పంచ్ కొయ్యల మల్లయ్య, వార్డ్ మెంబెర్లు సంధ్య, సీనియర్ నాయకులు ముదురుకొల్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే బొమ్మాపూర్ గ్రామానికి చెందిన చీర్ల పొచ్చిరెడ్డికి మంజూరైన రూ.19000విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు.



మిత్రులకు తోటి మిత్రుల ఆర్థికసాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

తమతో కలిసి చదువుకున్న మిత్రులు వరదల్లో సర్వస్వం కోల్పోగా మంగళవారం తోటి మిత్రులు రూ.45 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మండలంలోని పస్రా గ్రామంలో1995-96 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు వారి సహమిత్రులైన వారితో కలసి చదువుకున్న ఎండీ ఘని పాషా , పావన సిద్దు , దుబాసి సరిత కుటుంబాలు ఇటీవల వరదల్లో సర్వస్వం కోల్పోయాయి. ఇతర మిత్రులు స్పందించి నష్టపోయిన కుటుంబాలకు రూ.45000 ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి,రణదీర్ రెడ్డి, సక్రునాయక్, రామరాజు, రమేశ్, సుబాన్, సుధాకర్, యుగెందర్, సిద్దు, ఘని, ప్రసాద్, అశోక్, అధిరెడ్డి, మల్లారెడ్డి, వెంకట్, సరిత మొదలగువారు పాల్గొన్నారు.

సీఎం ఆశీస్సులు తీసుకున్న ప్రశాంత్

నవతెలంగాణ-భూపాలపల్లి



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సిరికొండ ప్రశాంత్ మంగళవారం తన జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం కేసీఆర్‌ను కలిశారు. పుట్టినరోజు సందర్భంగా సీఎం కేసీఆర్ ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాజీ స్పీకర్, ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఉన్నారు.

నూతన 108 వాహనం పారంభం

నవతెలంగాణ-వాజేడు



స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని దవాఖానాలకు 108 వాహనాలను మంజూరు చేసిన విషయం విధితమే, మంగళవారం వాజేడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం స్థానిక పీహెచ్‌సి వైద్యులు మధుకర్ ఆధ్వర్యంలో 108 వాహన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొతో కలసిఇ అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు మధుకర్ మాట్లాడుతూ వాహనమునందు రోగులకు కావలసిన అన్ని పరికరాలు ఆధునిక పద్ధతిలో అమర్చబడి ఉన్నాయని, అత్యవసర సేవలను మండల ప్రజలకు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.

మార్గదర్శకాలకు లోబడే అధికారుల బదిలీ

పోలిస్ కమిషనర్ ఏవీ రంగనాథ్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు లోబడే కమిషనరేట్ పరిధిలో 21 మంది అధికారులను బదిలీ చేసినట్లు పోలిస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఎన్నికల సంఘానికి వివరణనిచ్చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 2వ తేదీన ఎన్నికల కమిషన్ ఇచ్చిన మార్గదర్శక సూత్రాలలో భాగంగానే అధికారులను బదిలీ చేసినట్లు నివేదికను రూపొందించి ఎన్నికల కమిషన్‌కు పంపినట్లు పోలీసు కమిషనర్ పేర్కొన్నారు.



జాతీయ జెండావిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జాతీయ జెండా ఎగురవేసి జాతీయగీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభ రఘుపతిరావు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, స్థానిక కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దేశ సేవకు పునరంకితం కావాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి పుల్ల కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రతి పౌరుడు దేశ సేవకు పునరంకితం కావాలని జయశంకర్ భూపా లపల్లి జిల్లా ఎస్పీ పుల్ల కరుణాకర్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ ఎస్పి జాతీయ జెండా జెండా విష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూభారతదేశానికి స్వేచ్ఛ కల్పించిన త్యాగధనులను స్మరించుకోడం అందరి బాధ్యత అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల పోరాటం, ప్రాణత్యాగం వల్లే స్వాతంత్ర్యం సిద్ధించిందని, స్వాతంత్ర్య వచ్చిన నాటినుండి స్వయం పాలనలో మన దేశం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. పోలిస్ అధికారులు జాతి సమగ్రత, సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేసి మెరుగైన సమాజం దిశగా అడుగు వేయలన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ భాద్యతగా దేశసేవ కోసం పాటుపడాలని అన్నారు. పోలీసులు తమ విధులను భాద్యతాయుతంగా నిర్వహించి జిల్లా పోలిస్‌శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రామోజు రమేష్, ఏఆర్ అదనపు ఎస్పి వి. శ్రీనివాస్, భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు, డీపీఓ ఏవో ఫర్హానా, సూపరింటెండెంట్ సోఫియా సుల్తానా, జిల్లా పరిధి సీఐలు, ఎస్సైలు, వివిధ విభాగాల అధికారులు, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.



కాలువ గండ్లు పూడ్చుకుంటున్న రైతులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లక్నవరం ప్రధాన చెరువులకు గండ్లు పడడంతో నాట్లు ఆలస్యం అవుతుండగా రైతులే సొంత ఖర్చులతో గండ్లు పూడ్చి కుంటున్నారు. మంగళవారం రంగాపురం కాలువ మాదిగ మత్తడి ప్రదేశంలో గండిపడగా గత ఐదు రోజుల క్రితం ఒక మారు పూడ్చగా మళ్లీ పక్క ప్రదేశంలో గండిపడడంతో రైతులు జెసిబి సహాయంతో ట్రాక్టర్ ద్వారా మట్టిని తరలించి పూడ్చుకొన్నారు. ఏ ఈ హర్షద్ మరియు డి ఈ శ్రీనివాస్ లు కూడా దగ్గరుండి రైతులు గండ్లు పోస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఇప్పటికే రైతులు ఎకరానికి రూ.200 చొప్పున పోగుచేసుకుని కాలువగండ్లు పూడ్చు కుంటున్నారు. గుత్తేదారు నుండి రైతులు పెట్టిన సొమ్ము తిరిగి ఇచ్చే విధంగా అధికారులు కృషి చేయాలని రైతులు కోరుతున్నారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపెల్లి గూడెం గ్రామానికి చెందిన పున్నం రజిత(35) మంగళవారం ఉరేసుకుని మృతి చెందినట్లు ఎస్ఐ ఎస్‌కే మస్తాన్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం పున్నం రాజు భార్య రజిత కొంతకాలంగా అనారోగ్య కారణాలతో మతిస్థిమితం లేక ఇబ్బందులు పడుతోంది. మంగళవారం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. భర్త గుర్తించి వెంటనే ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ములుగు జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి భర్త రాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తుచేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.



యువజన నాయకుడి పుట్టినరోజు వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం బీఆర్ఎస్ యువజన నాయకుడు కట్ల పూర్ణచందర్ పుట్టినరోజు వేడుకలు ఆయన అభిమానులు, స్నేహితులు, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వరరావు పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పూర్ణచందర్‌కు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



ప్రాజెక్టునగర్ వరద బాధితులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన కుటుంబాలకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు కొత్తపల్లి ప్రసాదరావు అభ్యర్థన మేరకు కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు మంగళవారం ప్రాజెక్ట్ నగర్ లోని 75 కుటుంబాలకు సుమారు రూ.లక్ష విలువైన దుస్తులు పంపిణీ చేశారు. వరదలో కొట్టుకుపోయి మృతి చెందిన ఒక్కో కుటుంబానికి రూ.15వేలతోపాటు దుస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వి రవీందర్ వైస్ ప్రెసిడెంట్ ఎర్రగట్టు స్వామి ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుధాకర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు పాలకవర్గం సభ్యుడు కోగిల సారయ్య, ప్రాజెక్ట్‌నగర్ సర్పంచ్ సనప సమ్మయ్య పాల్గొన్నారు.



బాధితులకు ఆర్థికసాయం, దుస్తులు పంపిణీ

నవతెలంగాణ -తాడ్వాయి

ఇటీవల భారీ వర్షాలకు మండలంలోని గోనెపెల్లి గ్రామానికి చెందిన బాడిష అంధయ్య వరదలో పుట్టుకపోయి మతి చెందిన ఆయన కుటుంబానికి మంగళవారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ చేతులమీదుగా కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బాడిషధర్మరాజుకు రూ.10వేలతోపాటు రూ.1500 విలువైన దుస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కేయూ విశ్రాంత ప్రొఫెసర్ల అసోసియేషన్ జనరల్ సెక్రటరీ రవీందర్, వైట్ చైర్మన్ ప్రెసిడెంట్ ఎర్రగట్టు స్వామి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుధాకర్, ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు కొత్తపల్లి ప్రసాదరావు, ములుగు జిల్లా పాలకమండలి సభ్యుడు సారయ్య పాల్గొన్నారు.



జర్నలిస్టు పిల్లలకు ఫీజు రాయితీ

నవతెలంగాణ-మహదేవపూర్

మండల కేంద్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యాశాఖాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని గుడ్ మార్నింగ్ గ్రామర్ హైస్కూల్‌లో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఉత్తర్వుల కాపీని అందించారు. సానుకూలంగా స్పందించిన కరస్పాండెంట్ ఎంఎం శశి పాఠశాలలో చదువుతున్న జర్నలిస్టు పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు పాఠశాల కరస్పాండెంట్ శశికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కాట్రేవుల లచ్చన్న, ఉపాధ్యక్షులు మిన్నుభాయ్, కోశాధికారి ముబీన్,కార్యదర్శి మాజిద్, సంయుక్త కార్యదర్శి శఫిక్, జర్నలిస్ట్ లు చీర్లవంచ రమేష్ చారి, రాజబాబు, దుర్గయ్య, సాంబయ్య, అన్వర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టులు ఐక్యతగా ఉండాలి

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్ పాషా

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

జర్నలిస్టులందరూ ఐక్యతగా ఉండి ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి సహకరించాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అఫ్జల్ పాషా తెలిపారు. 77వ స్వాతంత్ర దినోత్సవంలో భాగంగా ప్రెస్ క్లబ్‌గా గుర్తించిన స్థలంలో మంగళవారం అఫ్జల్ పాషా జండా ఆవిష్కరణ చేశారు. అనంతరం పాష మాట్లాడుతూ చాలా సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం అనేకమార్లు ఐటీడీఏ పిఓలకు, మంత్రులకు విన్నపాలు చేయడం జరిగిందన్నారు. కాగా ఇటీవల జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవోల ఆదేశానుసారం క్రాస్ రోడ్ ప్రాంతంలో రెవెన్యూ స్థలాన్ని రెవెన్యూఅధికారులు అప్పగించినట్టు తెలిపారు. ఈ స్థలంలో భవన నిర్మాణానికి గాను జిల్లా కలెక్టర్ రూ.15 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రొసీడింగ్ ఇచ్చారన్నారు. నిధులు మంజూరైన వెంటనే భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ప్రెస్ క్లబ్ భవననిర్మాణం పూర్తికాగానే జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, పక్కా ఇండ్ల కోసం అధికారులు, పాలకుల దృష్టికి తీసుకెళ్లి సాధించుకునేందుకు అందరూ సహకరించాలన్నారు. ఎలక్ట్రాన్, ప్రింట్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.

అభ్యాస పుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలి

సర్పంచ్ సింగం శ్రీలత చంద్రయ్య

నవతెలంగాణ-గోవిందరావుపేట



అభ్యాస పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బుసాపురం సర్పంచ్ సింగం శ్రీలత చంద్రయ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం గ్రామ ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమసాని రాజమౌళి అధ్యక్షతన అభ్యాస పుస్తకాల పంపిణీ కార్యక్ర మానికి సర్పంచ్ శ్రీలత చంద్రయ్య హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అందించిన ఈ వర్క్ బుక్స్‌ను సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లల ప్రగతికి ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బేతి దేవేందర్ రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి అశోక్, ఎస్ఎంసి చైర్మన్ సదానందం, ఉపాధ్యాయులు ఓదెలు,సతీష్, మల్లారెడ్డి, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పాలనను అంతం చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

నాడు ఆంగ్లేయుల అరాచక పాలనకు చరమ గీతం పాడినట్లే నేటి అవినీతి పాలనను కూడా అంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు స్వాతంత్ర పోరాటం జరిగితే నేడు రాష్ట్ర ప్రజలు స్వతంత్రం కోసం పోరాటం చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఎందరో



విద్యార్థుల ఆత్మ బలిదానాల మధ్య తెలంగాణ ఏర్పడితే నేడు ఎలా ఉన్నది అనేది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రజలకు అందించిన కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ఎస్‌సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, ఆర్‌టిఐ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు పాశం మాధవ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెం శ్రీకాంత్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, చింతనిప్పుల బిక్షపతి, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పోలీసులపై రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరికాదు

జిల్లా పోలీస్ అధికారుల సంఘం నాయకుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మర్కాల యాదిరెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఇటీవల పోలిస్ డిపార్ట్మెంట్‌పై పోలిస్ అధికారులు, సిబ్బంది మనోభావాలు ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసేలా టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తీవ్ర పదజాలంతో విమర్శలు చేయడం సరికాదని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలిస్ అధికారుల సంఘం నాయకుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మార్కాల యాదిరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో



మాట్లాడుతూ ఇటీవల రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ "100 రోజులలో మా ప్రభుత్వం వస్తుంది, పోలీసుల గుడ్డలు విప్పదీస్తాం...ండ్ డైరీ లో పోలీసుల పేర్లు రాసుకొని పెట్టుకున్నా. అని అనడం చాలా దుర దృష్టకరమని అన్నారు. ఎవరైనా సరే పోలిస్ డిపార్ట్మెంట్ పై ఈ విధంగా మాట్లాడితే ఉపేక్షించేది లేదని మండిపడ్డారు. భాద్యతాయుతంగా, జన హితం కోసం పనిచేస్తూ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధులు నిర్వర్తిస్తున్న పోలిస్ అధికారుల పట్ల రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరును ఖండిస్తున్నామని అన్నారు. రేవంత్ రెడ్డి పోలీస్ డిపార్ట్మెంట్ పైన చేసిన వాఖ్యల పట్ల ఆత్మ విమర్శ చేసుకోవాలని హితవు పలికారు. సమాజంలో శాంతి భద్రతల పర్యవేక్షణ, నేరాలను అదుపు చేయడంలో తెలంగాణ పోలీసులు దేశంలోనే మంచి గుర్తింపు ఉందన్న విషయాన్ని గ్రహించాలని అన్నారు, ఎవరు కూడా పోలీస్ అధికారుల మనోభావాలను దెబ్బ తీసేలా ప్రవర్తించొద్దని విజ్ఞప్తి చేశారు.

ఎదుగుదలను చూసి ఓర్వలేకనే కుట్రలు....

నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నక్క రాజు

నవతెలంగాణ - ములుగు

తన ఎదుగుదలను ఓర్వలేకనే కొందరు తనపై కుట్రలు చేస్తున్నారని, ప్రభుత్వ భూమిని కబ్జా చేయవలసిన అవసరం తనకు లేదని నేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపకులు నక్క రాజు అన్నారు. ములుగు మండలం బండారుపల్లి శివారులో తాను భూమిని జెరిపోతుల చొక్కయ్య వద్ద కొనుగోలు



చేసినట్లు, మోకా మీద తానే ఉన్నట్లు, నేను భూమి కొన్న విషయం బండారు పల్లి లో ఎవరిని అడిగినా చెబుతారని అన్నారు. ఇటీవల తన భూమిలో చిన్న రేకుల షెడ్డు వేసుకోగా గ్రామ పంచాయతీ అధికారులు పర్మిషన్ లేదని కూల గొట్టారని, తనపై గిట్టని వారు ఇదంతా చేస్తున్నారని అన్నారు. తాను కూడా ఒక దళితుడనని, కొందరు కక్షతో తనపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, చట్ట బద్ధంగా పోవడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

ఐసా జాతీయ కౌన్సిల్ సభ్యురాలుగా మమత



నవతెలంగాణ-హన్మకొండ

ఆల్ ఇండియా స్టూడెంట్ అసోసియేషన్ (ఐసా) జాతీయ కౌన్సిల్ సభ్యురాలుగా లోకిని మమత ఎన్నికయ్యారు. ఆగస్టు 9 నుంచి 11 వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తా నగరంలో ఐసా పదవ మహాసభలు జరిగాయి. ఈ మహాసభల సందర్భంగా 171 మందితో నేషనల్ కౌన్సిల్, 65 మందితో ఎగ్జిక్యూటివ్ కమిటీ ఎన్నుకోబడింది. నూతనంగా ఎన్నుకోబడిన నేషనల్ కౌన్సిల్ కు తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు ఎన్నికయ్యారు. అందులో మమత ఒకరు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై ఐసా ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని, సంఘం నిర్మాణాన్ని బలోపేతం చేస్తామని ఆమె తెలిపారు. నేషనల్ కమిటీలో అవకాశం ఇచ్చిన సంఘం జాతీయ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. మమత ఎన్నిక పట్ల ఆ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలంలోని గోపాల్ పూర్ గ్రామానికి చెందిన, పెండ్యాల మధుకర్ వ్యవసాయ పొలం వద్ద చెట్టుకు వేసుకొని చనిపోయినట్లు ఎస్సై గోదారి రాజకుమార్ ,స్థానికులు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల మేరకు, మధుకర్‌కు ఇద్దరు కుమారులు, భార్య స్రవంతి ఉన్నారు. అప్పులు ఎలా తీరుతాయని బెంగతో ఇటీవల మద్యానికి బానిస అయినట్లు తెలిపారు. తల్లి తల్లి కొమరమ్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ సివిల్ ఆసుపత్రికి తరలించారు.



ప్రతీ విద్యార్థి ఒక దేశభక్తుడిగా తయారవ్వాలి

ఎస్ఆర్‌యూ వైస్‌ఛాన్స్‌లర్ డాక్టర్ దీపక్ గార్గ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



ప్రతి విద్యార్థి ఒక దేశభక్తుడిగా తయారవ్వాలని ఎస్సార్ విశ్వవిద్యాలయం వైస్‌చాన్స్‌లర్ డాక్టర్ దీపక్‌గార్గ్ అన్నారు. మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ డి.రాజబాబు నాయకత్వంలో జూనియర్ అండర్ ఆఫీసర్ జాగృతి ప్రియ, ఐజీసీ అండ్ ఆర్ఆర్‌సీ క్యాంపు స ర్జంట్ శాంతి స్వరూప్, సీడీ క్యాంపు విద్యార్థుల నాయకత్వంలో ఎన్‌సీసీ విద్యార్థుల కవాతు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని 12 ఇంటర్ కళాశాలల నుంచి విద్యార్థులు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వీరిలో వాగ్దేవిఫార్మసీ కళాశాల విద్యార్థిని ఎస్.మేఘన ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి పద్మావతి డిగ్రీ కళాశాలకు చెందిన ఎండీ.నిషాఅంజూమ్, తృతీయ బహుమతి ఎస్సార్ జూనియర్ కళాశాలకు చెందిన రెహమాన్‌లు గెలుచుకున్నారు. వైస్ చాన్స్‌లర్ దీపక్‌గార్గ్, రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనారెడ్డి, డీన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ జి.పురుషోత్తమాచారి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ వేడుకలలో వివిధ విభాగాల డీన్లు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది, నాన్ టీచింగ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గండ్ర పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, న్యాయవాది బండి మొగిలి తల్లి ఐలమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించింది. మంగళవారం బాధిత కుటుంబాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సందర్శించి ఆమె చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చిట్టిరెడ్డి జైపాల్ రెడ్డి, నాయకులు గంట శ్యాంసుందర్‌రెడ్డి, పసుల ప్రవీణ్ పాల్గొన్నారు. అనంతరం శాయంపేటకు చెందిన పార్టీనాయకుడు దైనంపల్లిసుమన్ హిమబిందు దంపతుల కుమార్తె ఐరా మొదటి పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ కందగట్ల రవి, ఉప సర్పంచ్ సుమన్, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, తదితరులు పాల్గొన్నారు.

యువత ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-ఆత్మకూర్



18 ఏళ్ళ నిండిన యువతీ యువకులందరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గూడెప్పాడ్ క్రాస్ వద్ద యూత్ కాంగ్రెస్ నేషనల్ సెక్రెటరీ గొట్టిముక్కల సాగరిక ఆధ్వర్యంలో కొత్త ఓటర్ నమోదు డిజిటల్ మొబైల్ వ్యాన్ ప్రారంభించారు. అనంతరం ఇనగాల వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఎవరైనా ఓటునమోదు చేసుకోవాలనుకున్న వారు వ్యాన్‌పై ఉన్న స్కానర్‌ను మీ మొబైల్ నుండి స్కాన్ చేస్తే ఓటర్ నమోదు పేజీ వస్తుందని దాంట్లో మీ వివరాలు టైప్‌చేసి సబ్మిట్ చేస్తే ఓటర్ ఐడి నెంబర్ వస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే యువతకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో పెద్దపీట వేస్తుందని భరోసానిచ్చారు. ఈ అవకాశాన్ని పరకాల నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఓరుగంటి మహి పాల్ రెడ్డి, గుడెప్పాడు ఉపసర్పంచ్ వీసం శ్రీనివాస్‌రెడ్డి,మండల ఉపాధ్యక్షులు చిది రాల శ్రీనివాస్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు కందికొండ రఘుపతి, మండల మైనారిటీ ప్రధానకార్యదర్శి కమలుద్దీన్,యూత్ కాంగ్రెస్ నాయకులు ఎం.డి అఫ్జార్, బోటికే నాగరాజు,జన్ను శ్రీకాంత్,దూలం రవీందర్,శివ తదితరులు పాల్గొన్నారు.

11 గ్రామాల్లో గృహలక్ష్మి పథకంపై సర్వే

నవతెలంగాణ-శాయంపేట



మండల పరిధిలోని 11 గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన గహలక్ష్మి పథకంపై 22 మంది పంచాయతీ కార్యదర్శులు, 10మంది వీఆర్‌ఏలు సంయుక్తంగా మంగళవారం గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి ఇంటి వద్దకు వెళ్లి సర్వే చేపట్టారు. మండల పరిధిలోని 24గ్రామాల నుండి4,234 గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు వచ్చా యి. మండలానికి 350 మంజూరు కావడంతో అధికారులు అసలే ఇండ్లు లేని వారిని గుర్తించేందుకు సర్వే చేపడుతున్నారు. అధికారులు జారి చేసిన ఫార్మాట్ ప్రకారం గ్రామ నివాసి అయి ఉండాలని, దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారిని, ఇంటి నిర్మాణం కోసం స్థలం ఉండి, ఇల్లు లేని వారిని గుర్తిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గహలక్ష్మి సర్వేను మండల స్పెషల్ ఆఫీసర్ హరిప్రసాద్, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి సందర్శించి పర్యవేక్షించారు.

బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని కొత్తూరు గ్రామ 6వవార్డు సభ్యురాలు నీరటి మణెమ్మ యాకయ్య బిఆర్ఎస్ పార్టీని వీడి మంగళవారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మండలపార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు పార్టీలో చేరిన వారిని కండువా కప్పిపార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్ద జగన్మోహన్ రెడ్డి, మాజీ మండలపార్టీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాద్‌రావు, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శాఖమూరి ముఖేష్, మండల ఉపాధ్యక్షుడు మారబోయిన రాములు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, మండల మైనార్టీ అధ్యక్షుడు ఎస్.కె.ముస్తఫా, బుధరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె.లాల్‌సాబ్, మండల నాయకులు కందకట్ల కుమార స్వామి, కోరె రాములు, వల్లెరవి, జంగిలి రాజకుమార్, వార్డు సభ్యుడు కందుల సాంబయ్యలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నేస్తం సొసైటీ చేయూత

నవతెలంగాణ-ఎల్కతుర్తి

నిరుపేదలకు నేస్తం సొసైటీ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా, ఆపన్న హస్తం అందించారు. మండల కేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్ లో, పలువురు నిరుపేదలకు 50కిలోల బియ్యం,నిత్యావసర వస్తువులను అందించారు. సందర్భంగా నేస్తం సొసైటీ అధ్యక్షులు గడల కుమార్ మాట్లాడుతూ, ఐదుగు రుతో ప్రారంభమైన నేస్తం సొసైటీ ప్రస్తుతం 30 మందితో నడుస్తుంది,పేదలకు ఏదో రకంగా మంచి చేయాలని సదుద్దేశంతో ,ఈ సంస్థను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం మా సంస్థ నుండి పలువురి పేదవారిని ఆదుకునేందుకు గాను కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భాషిక నాగరాజు, కార్యదర్శి చిధురాల మహేష్, కోశాధికారి అల్లి సతీష్ ,జాయింట్ సెక్రెటరీ కోటగిరి చిరంజీవి, సభ్యులు పల్ల బోయిన అశోక్, వల్లాల పరుశురాములు,, సురేందర్, రాజిరెడ్డి, పున్నం, మల్లేష్, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.



జిల్లాలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా







నవతెలంగాణ-హన్మకొండ

77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం బాలసముద్రంలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్రం కోసంపోరాడిన నాయకులను జాతి ఎన్నడూ మరువదని వారి స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం ప్రారంభించి కేసీఆర్ తెలంగాణ సాధించాడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, 31వ డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తే దేశానికి సేవ చేసినట్లే

వ్యక్తిగత బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తే దేశానికి సేవ చేసినట్లే అని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్ అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సుందర్ రాజు యాదవ్ కూడా కార్యాలయంపై జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన దేశ ప్రజలందరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను మరువకూడదని స్వతంత్ర భారత దేశం ఎంతోఅభివృద్ధి చెందింది మరింత అభివృద్ధి చెందాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్‌బాషా, సీపీఓ అజిత్‌రెడ్డి, ఈఈ భీమ్‌రావ్, సెక్రటరీ మురళీధర్ రావు, ఏవోలు సత్యనారా యణ, అలీ, కుడా సిబ్బంది పాల్గొన్నారు.

బల్దియాలో ....

వరంగల్ : బల్దియాలో మంగళవారం77వ భారత స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ గుండు సుధారాణి జాతీయ జెండాను ఎగురవేసి, వందనం సమర్పిం చారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమర వీరులకు మేయర్ నివాళులు అర్పిస్తూ ఆనాటి ఉద్యమ కారులకు, ప్రముఖులకు,పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ జిడబ్ల్యూ ఎంసీ ద్వారా చేపడుతున్న అభివద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, కార్పొరేటర్లు దేవరకొండ విజయలక్ష్మి, జన్ను శిభారాణి అనిల్‌కుమార్, అరుణ విక్టర్, బస్వరాజు శిరీష, పల్లం పద్మ, ముష్కమల్ల అరుణ, నల్ల స్వరూపారాణి, గుండు చందన పూర్ణచందర్, మరుపల్ల రవి, సురేష్ జోషి, బస్వరాజు కుమారస్వామి, పోశాల పద్మ స్వామి, రమా తేజస్వి, వేముల శ్రీనివాస్‌తో పాటు సురేందర్, అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా జాతీయ జెండావిష్కరణలు..

నర్సంపేట : 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఊరురా..వీధివీధినా జాతీయ జెండాలు ఎగరవేశారు. మంగళవారం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ సంస్థల ఎదుట త్రివర్ణ జెండాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను ఎక్కడ రాజీపడకుండా అమలు చేస్తుందన్నారు. మహనీయుల ఆశయాలను సీఎం కేసీఆర్ ముందుకు తీసుకెళ్తున్నాడన్నారు. స్వాతంత్ర్య ఫలాలు ఇంకా సామాన్యుడికి దరిచేరవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు.ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆర్డీవో కృష్ణవేణి, తహసిల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ విశ్వప్రసాద్, ఏసీపీ కార్యాలయం ఎదుట ఏసీపీ తిరమల్, పోలీసు స్టేషన్ ఎదుట సీఐ రవికుమార్ తదితర ప్రభుత్వ కార్యాలాయాల ఎదుట అధికారులు జెండాను ఎగరవేశారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్ జాతీయ జెండా ఎగరవేయగా మండల పరిషత్ ఎదుట అధ్యక్షురాలు మోతె కలమ్మ, లక్నెపెల్లి గ్రామపంచాయతీ ఎదుట సర్పంచ్ గొడిశాల రాంబాబు, రామవరం సర్పంచ్ కొడారి రవి, మహేశ్వరం గ్రామ పంచాయతీ ఎదుట సర్పంచ్ మాడుగుల కవిత నీరంజన్ రెడ్డి, ఇటుకాలపెల్లి గ్రామ పంచాయతీ ఎదుట సర్పంచ్ మండల రవీందర్, రాజుపేటలో సర్పంచ్ భానోతు దస్రు, ముత్తోజిపేటలో గోలి శ్రీనివాసరెడ్డి తదితర జీపీల వద్ద సర్పంచ్‌లు జెండాలను ఎగరవేశారు. వివిధ విద్యా సంస్థల ఎదుట ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

బీజేపీ కార్యాలయం ఎదుట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, బహుజన ఐక్య వేదిక కార్యాలయం ఎదుట ఫుడ్ కమిషన్ సభ్యులు భానోతు సంగులాల్, కన్వీనర్ డాక్టర్ గుండాల మధన్ కుమార్ జెండాను ఎగువరవేశారు. ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద అధ్యక్షులు శింగిరికొండ మాధవశంకర్ జెండా ఎగరవేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. పద్మశాలి సంఘం ఎదుట అధ్యక్షులు రుద్రఓంప్రకాష్ జెండాను ఆవిష్కరించారు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరూరి

వర్ధన్నపేట :



మహానుభావులు త్యాగ ఫలితంగా ఏర్పడిన స్వాతంత్ర్య దినోత్స వాన్ని పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నామని అలాంటి త్యాగధనుల ప్రా ణ త్యాగాలను ప్రతీఒక్కరూ ఎప్పటికీ స్ఫూర్తిగా తీసుకోవాలని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినో త్సవాన్ని పురస్కరించుకొని అరూరి రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జా తీయగీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం అమలు చేసే ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలందరికి చేరే విధంగా ప్రభుత్వం కషి చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తూ దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నామని తెలిపారు. విద్య వైద్యం, సాగు నీటి ప్రాజెక్టులు, రైతు బందు, రైతు భీమా, మిషన్ భగీరథ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఆసరాపెన్షన్లు, దళిత బందు, రైతు రుణ మాఫీ వంటి అనేక పథకా లను ప్రజలకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలను ఆ ర్థికపరంగా అభివృద్ధి చేసి సమాజంలో గౌరవ స్థానం కల్పించాలన్న ఉద్దేశ్యంతో దే శంలో మరే రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలకు శ్రీ కారం చూడుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అరుణ, ఎంపీపీ అప్పారావు, జడ్పిటిసి మార్గం బిక్షపతి , పిఎసిఎస్ చైర్మన్ రాజేష్ కన్నా, మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామి రాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు తుల కుమారస్వామి, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ చౌరస్తాలోని జీవన్ లాల్ కాంప్లెక్స్ యందు సిఐటియు అనుబంధ సంస్థ షాప్, షాపింగ్ మాల్స్ వర్కర్స్ యూనియన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సిఐటియూ,జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగినది. అనంతరం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సారంగపాణి మాట్లాడుతూమన భారతదేశానికి స్వతంత్రం కోసం భారతదేశంలోని అనేకవర్గాల వారు ఈ దేశాన్ని పాలిస్తున్న విదేశీ బ్రిటిష్ ప్రభుత్వాన్ని వారి ప్రాణ త్యాగాలతో అనేక పోరాటాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం వచ్చినది వచ్చి 77 ఏళ్ల గడుస్తున్న ఈ దేశంలోకేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్న అభివద్ధి చూసుకున్నప్పుడు కొద్ది మంది బోలజాతి కంపెనీలు అంబానీ ఆదాని అతి కొద్దిమంది ఆస్తులు పెరిగినాయి తప్ప ఈ దేశంలోని ఉత్పత్తి చేసి ఈ దేశానికి అభివద్ధి మార్గంలో శ్రమజేస్తున్న శ్రమజీవులకు మాత్రం వారి జీతాలు గాని వాళ్ళ జీవితాల పరిస్థితి గానీ మెరుగుబడలేదు దీనికితోడు కేంద్ర ప్రభుత్వం రోజురోజుకు నిత్యవసరంగా ఆకాశం అంటడంతో శ్రామికుల జీతాలు పెరగకపోవడంతో కార్మికులకు కుటుంబాలు దుర్భలమైన జీవితాలు గడుపుతున్నారు. వీరికి వచ్చే ఆదాయం అంతా ఇండ్ల కిరాయిలు, నిత్యావసర వస్తువులు, విద్య వైద్యానికి చెల్లించే పరిస్థితి ఉంది కావున పెంచిన ధరలు తగ్గించాలనిఅదేవిధంగా 46 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లను ఉపసంహరించుకోవాలని కార్మికులందరికీ కనీస వేతనం రూ.26 వేలు చెల్లించే విధంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రకార్మిక వ్యతిరేక విధానాలా పై కార్మికులంతా పోరాటాలకు సిద్ధం కావాలని వారికి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ షాప్‌ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి వైనాల మహేందర్, షాప్, షాపింగ్‌మాల్స్ వర్కర్ యూనియన్ సిఐటియూ వేల్పుల వీరేష్, పిండి లక్ష్మణ్, జిల్లెల్ల కృష్ణమూర్తి, వి.సతీష్, వి.రమేష్, జి.సతీష్, పూజారి విజయ్, కే.నాగరాజ్, దాచేపల్లి కారుణ్య, ఎం.నీరజ, ఏ.అరుణ, టి.స్వాతి, ఆర్ అరుణ, ఎస్.వాణి, టి.పుష్ప, పి.మంజుల, వై.ప్రియాంక, కే.ఉమా తదితర కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రంగశాయిపేట ఏరియాలో ....

జాతీయ జెండా ఎగురవేసిన సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోతు సాగర్ పలు కేంద్రాలో మువ్వన్నెల జెండాను ఎగరవేశారు . అనంతరం మాట్లాడుతూ ఆగష్టు 15,1947 బ్రిటీష్ పాలకుల నుంచి భరతమాతకు విముక్తి కలిగిన రోజు అన్నారు ఎంతో మంది త్యాగాల ఫలితమే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని అన్నారు. 2023 ఆగష్టు 15న యావత్ భారతదేశం 77వ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటుంది. దేశం మొత్తంలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడుతాయి. ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం ఇతివత్తం 'దేశం ముందు..ఎప్పుడూ ముందు". ఈ ఇతివత్తం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జాతీయ సమగ్రత మరియు దేశ అభివద్ధిని సూచిస్తుంది కానీ పేదవాడికి బ్రతుకులు మారడం లేదు ఒకే దేశం ఒకే మతం అని చెప్పుకునే అగ్ర నాయకులే మతాలు కులాలు పెరిటి గొడవలు సష్టిస్తున్నారు అని అన్నారు మన దేశంలో ఆడపిల్లలు ఒంటరిగా తిరిగే పరిస్థితి లేదన్నారు ఎన్నో అత్యాచారాలు ఎన్నో దుర్ఘటనలు జరుతున్నాయి అన్నారు స్వాతంత్రం అంటే దేశంలో మహిళలకు స్వేచ వచ్చిన్నపుడే భారతదేశం నా మాతభూమి భారతీయూలందరు నా సోహోదరులు అందరూ సమానము అనే నినాదం ఎక్కడ పోయింది అని అన్నారు.

మణిపూర్ రాష్ట్రంలో మతకల్లోలగా ఉండకుండా ఐక్యంగా లౌకిక రాజ్యాంగం దేశ ప్రజలు అందరు ఐక్యమత్యంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఏరియా కార్యదర్శి గణేపాక ఓదెలు, సిఐటియు శ్రామిక మహిళా సంఘం జిల్లా కార్యదర్శి కూనరాధిక, సిఐటియు రంగశాయిపేట ఏరియా కమిటీ సభ్యులు తాటికాయల రత్నం, పెద్దరాజు, సింగారం ప్రకాష్ గొల్లేనా సంపత్ కందకట్ల రఘుపతి పసునూరి రమేష్ ఎస్ ప్రభాకర్ కందగట్ల స్వప్న జన్ను భరత్, మంద కిట్టు ,గూడూరు నరేష్, జ్యోతి, గోపిక, తదితరులు పాల్గొన్నారు.

మనువాద బిజెపి పాలకుల విధానాలను తిప్పికొట్టండి

మట్టెవాడ : ఎందరో స్వాతంత్ర సమరయోధుల పోరాట త్యాగాల ఫలితంగా సాధించుకున్న భారతస్వాతంత్ర్య స్వేచ్ఛ హక్కులను కాలరాస్తున్న మనువాద బీజేపీ పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతి ఒక్కరు ఐక్య పోరాటాలతో తిప్పి కొట్టి దేశాన్ని రక్షించుకోవాలని సింగారపు బాబు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం వరంగల్ 28వ డివిజన్ బొంది వాగు (సాయి నగర్ కాలనీ) ప్రాంతంలో భూ పోరాట కేంద్రంలో 77వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దుర్గయ్య, సీపీఎం నాయకులు కొల్లోజు రమేష్, కందుకూరి రమేష్, దామర శ్రీనివాస్, భారత వీరస్వామి, అనిల్, విజయ్ కుమార్, హేమలత, రేష్మ హరీష్, శ్రీనివాస్, బిక్షపతి, రాజేందర్ రాజేష్ మల్లేశ్వరి సుమలత పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ సభ్యుల సంక్షేమమే లక్ష్యం

గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు

నవతెలంగాణ-హన్మకొండ



గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆదాయ, వ్యయాలను పారదర్శ కంగా నిర్వహిస్తూ, ప్రెస్ క్లబ్ అభ్యున్నతికి పాటుపడతామని, ప్రతీ సభ్యుడి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజుఅన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్క రించుకుని మంగళవారం ప్రెస్‌క్లబ్ ఆవరణలో జాతీయజెండాను అధ్యక్షుడు వేముల నాగరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ గత కమిటీ ఆదాయ-వ్యయాల లెక్కలను నిర్ణీతసమయంలో నూతన కమిటీకి అందించలేదన్నారు. దీంతో సభ్యుల సంక్షేమానికి కృషి చేయాల్సిన విలువైన సమయం నూతన కమిటీకి వృథా అవుతోందన్నారు. ఎవరు ఎలాంటి ప్రయత్నాలు చేసినా పాతకమిటీ లెక్కలవిషయంలో రాజీపడే ప్రసక్తేలేదని, పారదర్శకంగా ఉంటామని, ప్రెస్ క్లబ్ అభివృద్ధి కోసం ముందుకు సాగుతామని వేముల నాగరాజు స్పష్టం చేశారు. ప్రెస్‌క్లబ్ సభ్యుల సంక్షేమానికి కార్యక్రమాలు కొనసాగించడానికి తమ కమిటీ కట్టుబడిఉందని పునరుద్ఘాటించారు. సభ్యుల సంక్షేమంపై దృష్టిపెడతామని త్వరలో ఇన్సూరెన్సులు, గుర్తింపుకార్డులు అందిస్తామన్నారు. ప్రభుత్వం నుంచి వర్కింగ్ జర్నలిస్టులకు అందించాల్సిన సొంతఇంటి స్థలాల సాధన కోసం యూనియన్లను కలుపుకుని క్లబ్‌కార్యవర్గం ముందుకెళుతుందని చెప్పారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలను అందించే విషయాన్ని స్వాతంత్ర్య దినోత్సవ అధికార ప్రసంగంలో చేర్చాలని కోరగానే చీఫ్‌విప్ దాస్యంవినయ్‌భాస్కర్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తన ప్రసంగంలో జర్నలిస్టులకు ఇంటి స్థలాల విషయాన్ని పొందుపర్చి నందుకు ధన్యవాదాలు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ త్వరలో ఇంటి స్థలాలు అందించి, జర్నలిస్టుల చిరకాల కోరిక నెరవేర్చాలని మరోసారి క్లబ్ కార్యవర్గం తరపున చీఫ్‌విప్‌కు విజ్ఞప్తి చేశారు.

ఈ వేడుకల్లో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, క్లబ్ పూర్వ అధ్యక్షులు పీవీ మదన్ మోహన్, పిన్నా శివకుమార్, గడ్డం కేశవమూర్తి, టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నేతలు దాసరి కష్ణారెడ్డి, గాడిపల్లి మధు, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను,దుర్గా ప్రసాద్, అల్లం రాజేష్ వర్మ యాంసాని శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శులు సంపెట సుధాకర్, వరప్రసాద్,వలిశెట్టి సుధాకర్,బూర్ల నరేందర్, పొడిచెట్టి విష్ణువర్ధన్,ఈసీ మెంబర్లు దొమ్మటి శ్రీకాంత్, ఆంజనేయులు,నయీం పాషా, దిలీప్, సంజీవయ్య,మంచాల రాజు తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్టు ఏఎన్ఎంల సమ్మె

నవతెలంగాణ-మట్టెవాడ



వైద్య ఆరోగ్యశాఖలో గత 20 ఏళ్లుగా కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలను యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం వరంగల్, హనుమకొండ జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ముందు సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెను యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాదానాయక్ పాల్గొని మాట్లాడుతూ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏఎన్ఎంలు, యూరోపియన్ ఏఎన్ఎంలు, హెచ్ఆర్‌డీ ఏఎన్ఎంలు, ఆర్‌సిహెచ్ ఏఎన్ఎంలు, ఇతర అన్నిస్కీంలలో పనిచేస్తున్న ఏఎన్ ఎంలు గత రెండు దశాబ్దాలుగా రెగ్యులర్ కాకుండా సమాన పనికి సమాన వేతనం అమలు కాకుండా, ఇతర అన్నిసమస్యలు పరిష్కారం కాకుండ నిర్లక్ష్యానికి గురవుతున్నారని ఆవేదనవ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ ఏ ఎన్ఎం లందరిని యధావిధిగా పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్ర భుత్వం ఇటీవల 1520 ఏ ఎన్ఎం పోస్టులకు నోటిఫి కేషన్ విడుదల చేస్తూ రాత పరీక్ష రాయాలని, ఇంగ్లీషు లో పరీక్ష ఉంటుందని,49 ఏళ్లుదాటిన వారికి అవకా శం కల్పించకుండ నిబంధ నలు పెట్టడం అత్యంత అ న్యాయం, ఈ నోటిఫి కేషన్ ను రాష్ట్ర ప్రభుత్వం వెంట నే బేషరతుగా రద్దుచేసి కాంట్రాక్టు ఏఎన్ఎంలందరినీ యధావిధిగా రెగ్యుల ర్ చేయాలని డిమాండ్ చేశారు.

మా న్యాయమైన సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మెను కొనసాగిస్తామని తేల్చి చెప్పారు,రాబోవు రోజుల్లో ఈ సమ్మెకు యూనియ న్లకు అతీతంగా వైద్యఆరోగ్య శాఖలోని అన్ని ట్రేడ్ యూనియన్లు, క్యాడర్ యూనియన్లు ప్రత్యక్షంగా సహకరించాలని,వివిధ ప్రజా సంఘాలు మద్దతు పలకాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్ర భావతి, సరోజ, నర్మద, విజయలక్ష్మి, రోజీ, వరలక్ష్మి, సునీత, విజయ, రజిత,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టులదే మహత్తర పాత్ర



నవతెలంగాణ-హనుమకొండ

స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టులు మహత్తర పాత్ర పోషించారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారంబాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ కార్యాలయంపై ఏర్పాటుచేసిన జాతీయజెండాను శ్రీనివాసరావు ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగంవల్లే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని ఆపోరాటంలో భగత్‌సింగ్ మొదలుకొని ఎంతో కమ్యూనిస్టు నాయకులు పాల్గొన్నారని అన్నారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని మత రాజ్యాంగంగా మార్చేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని,రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని, దేశాన్ని హిందూదేశంగా మార్చే కుట్ర చేస్తున్నదని, ఈ ప్రయత్నాన్ని లౌకిక, ప్రజాస్వామిక వాదులు, కమ్యూనిస్టులు సమిష్టిగా ఎదుర్కొని రాజ్యాంగ ప్రాథమిక లక్షణాలైన సెక్యులర్, ఫెడరల్, సమానత్వ, సామ్యవాద విధానాలను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, బికెఎంయు జాతీయ సమితి సభ్యులు మోతె లింగారెడ్డి, మునిగాల బిక్షపతి, కొట్టెపాక రవి, మాలోతు శంకర్,బొట్టు బిక్షపతి, రమేష్, దేవా తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థికి ప్రోత్సాహం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని మంగళవారం సన్మానించి, నగదు ప్రోత్సహకాన్ని బీఆర్ఎస్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి అందించారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ విద్యార్థిని కోనకటి స్పందన 2022-2023 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచింది. శాలువాతో ఘనంగా సన్మానించి 2,016 రూపాయల నగదును అందించారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గత 12 సంవత్సరాల నుండి ప్రోత్సహిస్తునట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బత్తిని రాజేందర్, సర్పంచ్ దార్ల రామ్మూర్తి, హై స్కూల్ శాశ్వత దాత వద్దిరాజు దేవేందర్, ఎంపిటిసి పింగిలి రజిత శ్రీనివాస్, ఉపసర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు బేతమల చంద్రయ్య, కార్యదర్శి గండు నాగన్న పాల్గొన్నారు.

నవతెలంగాణ

జనగామ, మహబూబాబాద్

బుధవారం 16 ఆగస్టు 2023

రెండో విడత గొర్రెలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్



తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గుంటూరు జిల్లా మాచర్ల నుండి మహబూబాబాద్ మండలం శనిగపురం గ్రామానికి 12 యూనిట్లు వచ్చిన సందర్భంగా వాటిని ఎమ్మెల్యే శంకర్ నాయక్ తనిఖీ చేసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని అధికార యంత్రాంగం సమర్థవంతంగా పంపిణీ చేయాలన్నారు. నాణ్యమైన గొర్రెలు కొనుగోలు చేసి సకాలంలో లబ్ధిదారులకు అందజేయాలని, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి నాయకులు మారినేని వెంకన్న తేర్ల శ్రీనివాసు జనార్ధన్ అశోకు ఫరీద్ పాల్గొన్నారు.

రెయిన్ బో యూత్ వేడుకలు

నవతెలంగాణ-తరిగొప్పుల



సమాజానికిసేవే లక్ష్యంగా కష్టకాలంలో మేము ఉన్నామంటూ మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో యూత్ సభ్యులుగా ఏర్పాటు చేసిన రెయిన్ బో యూత్ మంగళ వారంతో మొదటి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా యూత్ అధ్యక్షుడు అంకం రాజు ఆధ్వర్యంలో జండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ సదర్భంగా అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ మండలంలో పేద కుటుంబంలో మరణించిన అన్ని కుటుంబాలకి 5000 రూపాయల నగదుతో పాటు 25 కిలోల బియ్యం నిత్యవసర వస్తువుల అందజేయడం జరిగిందన్నారు. గుంతల మయంగా ఉన్న రోడ్ పైన మొరంతో పూరించడం జరిగిందన్నారు. జనగామ-హుస్నాబాద్ ప్రధాన రహదారిలో ప్రమాదకర మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డ్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సర కాలంలో తనకు వెన్నంటి ఉండి ప్రోత్సహించిన యూత్ సభ్యులకు, గ్రామస్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు అనూప్,హరి,అక్తర్,రాజేందర్,రాజు కుమార్, ప్రసాద్,హరి గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నరసింహులపేట



మండల కేంద్రంలో జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో 2022-23 చదువుకున్న విద్యార్థులు స్కూల్లో ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు 1994-95 బ్యాచ్ ఐదు వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీలత, వెంకటరెడ్డి, పూర్వ విద్యార్థులు ఎస్. నరసయ్య, బి.రమేష్, జి.బిక్షం, బి. రమేష్, ఎస్ఎంసి చైర్మన్ ఎండి.అంజద్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నెల్లికుదురు



మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన పగిడిపాల గట్టయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందించినట్లు కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళి నాయక్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పగిడిపాల గట్టయ్య గ్రామానికి ఎంతో సేవ చేశాడన్నారు. వారి కుటుంబానికి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నరేష్, పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని సత్యపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కాసం లక్ష్మ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దినేని ఐలయ్య,బండి గుట్టయ్య నాగరాజు, నవీన్, మల్లయ్య, గట్టయ్య, సుధాకర్ గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయికుమార్‌ను అభినందించిన గ్రామస్తులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన గాడ్డుల పుల్లయ్య లలితల కుమారుడు గాడ్డుల సాయి కిరణ్ యాదవ్,గాంధీ మెడికల్ కాలేజ్ హైదరాబాద్ నందు ఎంబీబీఎస్ 71.6 శాతంతో ఫస్ట్ క్లాస్‌లో పాసై పట్టా తీసుకున్న సందర్భంగా అమీనాపురం గ్రామ ఎంపీటీసీ అంబటి లక్ష్మీ మహేందర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారి గృహానికి వెళ్లి సాయి కిరణ్ యాదవ్‌ను అభినందించి శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అతని తల్లిదండ్రులను కూడా అభినందించి మాట్లాడుతూ అమీనాపురం గ్రామంలో మొట్టమొదటి ఎంబీబీఎస్ పట్టా తీసుకున్న వ్యక్తిగా అమీనపురం గ్రామం యొక్క పేరును నిలబెట్టినందుకు, పీజీ చేసిన తర్వాత గ్రామీణ ప్రాంతంలో హాస్పిటల్ పెట్టి పేద ప్రజలకు వైద్యం చేసి ఆ కుటుంబాలను ఆదుకొని పేరు ప్రతిష్టలు తల్లిదండ్రులకు, గ్రామానికి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు సామ సుధాకర్ రెడ్డి, కల్లెం. శ్రీనివాస్ రెడ్డి,లింగాల నేతాజీ, పోతుల రవి, జన్ను కట్టయ్య, ఇనుముల కరుణాకర్, యార సాగర్, లాకావత్ బాలు, కొనకటి మహేందర్, కుక్క ముడి సురేష్, జన్ను శ్రీను, కాసు సతీష్, అచ్చ శేఖర్, సోలాపురం విజయ్, అమ్రాజు రాజు, నాగేంద్రబాబు, అల్లరి ఎల్లయ్య, శేకిడి సతీష్, సింగి రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులుగా రావుల మురళీ

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



కేసముద్రం మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేసముద్రం పట్టణ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. కేసముద్రం పట్టణ అధ్యక్షులుగా రావుల మురళి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాదావత్ సుమన్, పట్టణ ఉపాధ్యక్షులుగా దాస్యం లక్ష్మణ్, చెడిపల్లి ఎలేందర్, బానోత్ నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ నవాజ్, కార్యదర్శులు బానోత్ బద్య, పరకాల కుమార్, కోశాధికారిగా వెలిశాల కమల్, అధికార ప్రతినిధిగా దర్మోసోధ్ సేవల్, గౌరవ సలహాదారులుగా ఓలం రమేష్, తేరాల వీరభద్రం, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులుగా మహమ్మద్ రషీద్ ఖాన్, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులుగా బోడ విక్కిలను మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు నియమించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగరాజు, వోలం రమేష్, తరాల సుధాకర్, వసంతరావు, తాజుద్దీన్, అయుబ్ ఖాన్, ఎండీ నవాజ్,పరకాల కుమార్, నరేష్, సుమన్, సేవల్, జలంధర్, శంకర్, లక్ష్మణ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు రఫీ, బాలు, హలీమ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, కోదండ పాణి, శశి, సమీర్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

అగమ్యగోచరంగా పీఎం ట్రాక్టర్ యోజన పథకం

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

ఇటీవల కొంత కాలంగా సోషల్ మీడియా, పత్రికల ద్వారా 50శాతం రాయితీపై కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి ట్రాక్టర్ యోజన పథకం ట్రాక్టర్ కొనుగోలు సౌకర్యం రైతులకు ఉందని వార్తలు ప్రచురితమవుతున్నాయి. చాలా మంది రైతులు మీసేవకు, కామన్ సర్వీస్ సెంటర్, వ్యవసాయ శాఖ ఇతరత్రా ఎక్కడ సంప్రదించినను దరఖాస్తు ఎక్కడ పెట్టాలో సరైన సమాచారం దొరకడం లేదని రైతులు అసంతృప్తిని వెలుబుచ్చుతున్నారు. కొంతమంది రైతులు గత రెండు సంవత్సరాలుగా అప్పుడప్పుడు ఇదే ప్రచారం జరుగుతుందని అర్హులైన రైతులు దరఖాస్తు చేయుటకు ఎక్కడ కూడా సరియైన ఆప్షన్ లింకు ఇవ్వడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రాయితీ ప్రకటించిన ట్రాక్టర్ల కొనుగోలుకు పథకమునకు దరఖాస్తు ఫారంతో పాటు అడ్రస్సు ప్రకటించాలని గ్రామీణ ప్రాంతంలోని ఆసక్తి గల రైతులు కోరుతున్నారు.

పల్లా వద్దు... ముత్తిరెడ్డి ముద్దు...

నవతెలంగాణ - నర్మెట్ట



జనగామ నియోజకవర్గంలో రోజు రోజుకో స్టేట్మెంట్ సోషల్ మీడియాలో ఆడియో వైరల్‌గా మరుతున్నాయి. జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డిని మారుస్తే స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లికి శ్రీనివాస్ రెడ్డికి టికెట్ ఇవ్వాలి కానీ ఎమ్మెల్సీ పళ్ళ రాజేశ్వర్ రెడ్డికి టికెట్ ఇవ్వద్దని నర్మెట్ట మండల సర్పంచులు ఫోరం ఆడియో వైరల్‌గా మారుతుంది. కెసిఆర్, ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డికి లేదా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డికి టికెట్ ఇస్తే పార్టీకి కట్టుబడి పనిచేస్తామని అంటున్నారు. పళ్ళ రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికలప్పుడు కార్యకర్తలకు నర్మెట్ట మండలం నుంచి కార్యకర్తలను తీసుకెళ్తే ఒక్క రూపాయి కూడా కార్యకర్తలకు ఇవ్వలేదని సర్పంచులు మండిపడుతున్నారు. కార్యకర్తలు కాపాడలేని పల్లా రాజేశ్వర్ రెడ్డికి నర్మెట్ట మండలం నుంచి ఎవరు సపోర్ట్ చేయమని ముకుమ్మడిగా అంటున్నారు.

ఘనంగా పంద్రాగస్టు వేడుకలు













నవతెలంగాణ-మహబూబాబాద్

భారతదేశ బానిస సంకెళ్ల విముక్తి కోసం పోరాడిన మహనీయులు ఆశయాలు స్మరించుకుందామని ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకునినిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే భాను శంకర్ నాయక్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఎందరో మహనుభావులు త్యాగాలను స్మరించుకుంటూ స్వాతంత్ర్య సాధన కోసం అలుపెరుగని పోరాటాలు చేసిన మహనీయుల ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరు పునరంకితం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మారినేని వెంకన్న, మారినేని రఘు, గద్దె రవి, గోగుల రాజు, అనురాధ, లూనావత అశోక్ పాల్గొన్నారు.

మానుకోట బీఆర్ఎస్ కార్యాలయంలో...

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబాద్ బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని జిల్లా అధ్యక్షురాలు ఎంపీ మాలోత్ కవిత జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి, ముత్యం వెంకన్న గౌడ్, జెడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా, వార్డు కౌన్సిలర్ అర్షిక రవిష్, కేసముద్రం మార్కెట్ మాజీ చైర్మన్, మర్రి నారాయణ రావు, తొర్రుర్ జడ్పీటీసీ మంగళంపల్లి శ్రీనివాస్, బూర్ల ప్రభాకర్ గౌడ్, బోడ లక్ష్మణ్, మాజీ వార్డు కౌన్సిలర్ భూక్య ప్రవీణ్ నాయక్, అజయ్, యువ నాయకులు మర్నేని కిరణ్ కుమార్, మడత వెంకన్న గౌడ్ పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో...

జిల్లా కేంద్రంలోని పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయంలో ఎస్పీ శరచంద్ర పవార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి మాట్లాడారు. స్వాతంత్ర సమరంలో పోరాడి ప్రాణం త్యాగం చేసిన మహనీయుల ఆశయాలను కొనియాడారు. సమాజంలో ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా ఉండాలని దేశభక్తి కలిగి ఉండాలని కోరారు.

మానుకోట సబ్ జైలులో...

స్వతంత్ర సంగ్రామంలో ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను కొనసాగించాలని మహబూబాబాద్ సబ్ జైలర్ మల్లెల శ్రీనివాసరావు అన్నారు. సబ్ జైల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. తొలుత స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రతిభారతీయుడు సమాజంపట్ల, దేశం పట్ల బాధ్యతతో మెలిగి దేశాభివృద్ధిలో పాలుపంచుకున్నప్పుడే స్వాతంత్ర్య పరిరక్షణకు పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జైలు అధికారులు మద్దెల రవీందర్, ఆడిగొప్పుల సదానిరంజన్, ఇఫ్తికార్ మహ్మద్, జైలు సిబ్బంది, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

మానుకోట లైబ్రరీలో...

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పాలక మండలి సభ్యుడు సైదులు, లైబ్రేరియన్ జి.విజేందర్, రుద్రారపు వీరేందర్, ఎం.విజయ్, బి.భూలక్ష్మి, శ్యాము, వేణు రెడ్డి, ధీరజ్, ఆర్సి విజ్ఞాన్, మహేష్, గోపి, శ్రీధర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో...

జిల్లా కేంద్రంలోని అర్బన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం దేశం కోసం సైనికుడిగా పనిచేసి పదవీ విరమణ చేసిన మాజీ సైనికుడు షేక్ అజారుద్దీన్‌తో అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరణ చేయించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ఎతోమంది గొప్ప నాయకులు తమ ప్రాణాలను త్యాగం చేసి, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ దేశానికి స్వాతంత్రం తీసుకు వచ్చింది మతతత్వ శక్తుల నుండి, ప్రాంతీయ శక్తుల నుండి ఈ దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ, మున్సిపల్ కౌన్సిలర్ భూక్య శ్రీను, టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి శివకుమార్, మాజీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బానోత్ ప్రసాద్ నాయక్, రాంశెట్టి వీరేందర్, రియాజ్ అన్సారీ, కిసాన్ సెల్ అధ్యక్షులు తోట వెంకన్న, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంశీ నాయక్,10వ వార్డు కౌన్సిలర్ భూక్యా శ్రీను నాయక్, జిల్లా నాయకులు నర్సింగ శ్రీనివాస్ యాదవ్, సామ రాజవర్ధన్ రెడ్డి, గండు కార్తీక్, జవహర్ బాల్ మంచ్ జిల్లా అధ్యక్షులు పిట్టల నవీన్, విష్ణు వర్ధన్, పెంద్ర సురేష్, మురళీ, సంపత్, అరున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆకుల లక్ష్మయ్య నగర్‌లో...

మహబూబాబాద్ పట్టణంలోని ఆకుల లక్ష్మయ్య కాలనీలో స్వాతంత్ర్య వేడుకలు కాలనీవాసులు నిర్వహించడం జరిగింది. సిఐటియు పట్టణ కార్యదర్శి కుమ్మరి కుంట్ల నాగన్న జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కత్తుల ఉపేందర్, అనిల్, శంకర్, సత్య సిద్ధార్థ, రఘు, ప్రసాద్, మంతు అభి, బాలు, ఎల్లయ్య పాల్గొన్నారు.

తరిగొప్పుల : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు పలు గ్రామాలలో సర్పంచ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అమరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ అరుణ,వార్డ్ సభ్యులు యాదగిరి, రాజు, లావణ్య, రమేష్, జనమ్మా తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట :మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆవరణలో ఎంపీపీ గోవర్ధన్, తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకన్న, పోలీస్ స్టేషన్లో సీఐ పాటి నాగబాబు, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ నర్మెట్ట మండల అధ్యక్షులు చింత కింది సురేష్, కాంగ్రెస్ గద్దె దగ్గర కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగిటి అంజయ్య శ్రీ శక్తి భవనం అవరణలో మండల సమాఖ్య అధ్యక్షులు సుప్రియ,నర్మెట్ట బిజెపి మండలాధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ జాతీయ జండా ఆవిష్కరణ చేశారు.ఈకార్యక్రమంలో నర్మెట్ట జెడ్పీటీసీ మాలోతు శ్రీనువాస్, జెడ్పీ కో ఆప్షన్ నెంబర్ ఎండి గౌస్, అమెడాపు కమలాకర్ రెడ్డి, మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్, ఎంపిడివో ఖాజా మోహినిద్దిన్, ఏపీఎం నాగేశ్వర్‌రావు, ఎపిఓ రమాదేవి, మండల నాయకులు,అన్ని గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, మరియు అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకుర్తి : స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో తెలంగాణలో ప్రతి ఒక్కరికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందుచున్నాయని ఎంపీపీ నల్ల నాగిరెడ్డి అన్నారు. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలో గల ఎంపీడీవో కార్యాలయం ముందు ఎంపీపీ నల్ల నాగిరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర ఫలాలను అందించేందుకు అభివృద్ధి సంక్షేమంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కృషి చేస్తున్నారని తెలిపారు. తహసిల్దార్ కార్యాలయం ముందు తహసిల్దార్ తీరందాస్ వెంకటేశం, బిఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు ఆ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, బిజెపి కార్యాలయం ఎదుట ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లింగమూర్తి, వ్యవసాయ కార్యాలయం ఎదుట ఏడిఏ పరుశురాం నాయక్, పీడీసీఎల్ పాలకుర్తి సబ్ డివిజన్ కార్యాలయం ముందు ఏఈ అవిరినేని రణధీర్ రావు, పాలకుర్తి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, పోలీస్ స్టేషన్‌లో సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్, సహకార సొసైటీ ఎదుట చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, ఎక్సైజ్ కార్యాలయం ముందు సిఐ సంతోష్ రెడ్డి, శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, పాలకుర్తి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఐలమ్మ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఇన్చార్జి కార్యదర్శి భాస్కర్, చేనేత సహకార సొసైటీ ఆధ్వర్యంలో గూడూరులో సొసైటీ అధ్యక్షుడు రచ్చ కృష్ణమూర్తి, లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో వీరమనేని సోమేశ్వర్ రావు, టిడిపి ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు గజ్జెలి (ల్యాబ్) వెంకన్న, అగ్ని మాపక కేంద్రం కార్యాలయంలో అగ్నిమాపక కేంద్ర అధికారి శ్రీరాములు, విద్యా వనరుల కేంద్రంలో నోడల్ అధికారి నారగోని యాకయ్య లు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. స్వచ్ఛంద సంస్థలు ఆటో యూనియన్లతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచులు, పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వనపర్తి అశోక్ కుమార్, మండల వ్యవసాయ అధికారి పెద్దిరెడ్డి వరలక్ష్మి, ఎస్సై తాళ్ల శ్రీకాంత్, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు ఎండి. మదర్, కూడా కండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, లయన్స్ క్లబ్ కార్యదర్శి జోడు యాకన్నా తదితరులు పాల్గొన్నారు.

నరసింహులపేట : మండల కేంద్రంలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ టేకుల సుశీల యాదిరెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో వివేక్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై జి.సతీష్, మోడల్ స్కూల్లో హెచ్ఎం ఆనంద్ బాబు, హైస్కూలలో హెచ్ఎం శ్రీలత, రైతు వేదికలో ఏఈఓ రామకృష్ణ, వెలుగు కార్యాలయంలో ఏపీఓ వీరయ్య, పీఏసిఎస్‌లో చైర్మన్ సంపేట రాము గౌడ్, మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్ వేముల రజిత రామ్ రెడ్డి, అంబేద్కర్ సెంటర్లో ఎర్ర వెంకటరాం నరసయ్య, వివిధ గ్రామాలలో పంచాయతీ కార్యాలయంలో పాఠశాలలో అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మైదం దేవేందర్, రైతు సమన్వా జిల్లసభ్యులు తోట సురేష్, దేవస్థానం చైర్మన్ బొల్లం రమేష్, బాబు, మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు కే.జగదీశ్వర్, ఉప సర్పంచ్ కర్ల నాగన్న, వైస్ చైర్మన్ సంజీవరెడ్డి, జిల్లా నాయకులు ఖాజా, వివిధ మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు వార్డు సభ్యులుతోపాటు తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

గూడూరు : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు.ఆయా పాఠశాలల విద్యార్థులు మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద చేసిన ప్రదర్శనలో ఆకట్టుకున్నాయి. గూడూరు తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎం.అశోక్ కుమార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ సుజాత మోతిలాల్, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ చల్లలింగారెడ్డి, ట్రెజరీ కార్యాలయంలో ఎస్‌టిఓ రఫీ, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రాకేష్, ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సిఐ బిక్షపతి, గూడూరు పోలీస్ స్టేషన్లో సీఐ ఫణిందర్, గూడూరు అటవీ శాఖ కార్యాలయంలో అటవీ శాఖ అధికారి సురేష్, ప్రభుత్వ కళాశాలలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ సుమన్, ఐకెపి కార్యాలయంలో ఏపీఎం రవీందర్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ నీలోఫర్ ఆజ్మీ, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి యమునా, తీగలవేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాంబాబు, డిసిసిబి బ్యాంకు కార్యాలయంలో మేనేజర్ చైతన్య, మండలంలోని మట్టవాడ, గూడూర్, సీతానగరం, దామరవెంచ గ్రామాలలోని బాల బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్యామల, రాములు, సాయిబాబా, ముత్తయ్యలు జ్యోతిరావు పూలే పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్వేత, కస్తూర్బా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మాధురి, మండలంలోని హైస్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, తీగలవేణి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు చీర భిక్షపతి, గూడూరు బాలికల పాఠశాలలో స్వరూప, బాలుర పాఠశాలలో కాంతారావు, అయోధ్యపురం హై స్కూల్లో ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు నునావత్ రమేష్, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో టౌన్ అధ్యక్షులు చిదురు వెంకన్న, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు బానోత్ మోతిలాల్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల యూత్ అధ్యక్షులు మధులు, వివిధ ప్రవేట్ ప్రభుత్వ వివిధ గ్రామాలలో సర్పంచులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రోజా రాణి , వైస్ ఎంపీపీ ఆరవీరన్న పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మండల వ్యాప్తంగా మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వల్లూరి పద్మా వెంకట్ రెడ్డి, ఎమ్మార్వో కార్యాలయంలో తాహసిల్దార్ మహబూబ్, పోలీస్ స్టేషన్లో ఎస్సై సంతోష్ కుమార్, పీహెచ్‌సీ వైద్యశాలలో డాక్టర్ కర్ణాకర్, పగిడిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో శిరీష మంగీలాల్, గుండంరాజుపల్లి గ్రామపంచాయతీలో సలీమా, గంగన్న ఆయా గ్రామపంచాయతీలో సర్పంచులు, అంగన్వాడి సెంటర్లు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వెంకటేశ్వర్లు, బిజెపి పార్టీ ఆధ్వర్యంలో యాకన్న, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులు ర్యాలీగా వీధుల్లో బయలుదేరారు. అనంతరం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరించారు.

బచ్చన్నపేట : మండల కేంద్రంతో పాటు మండల పరిధి గ్రామాలలో స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పెరిక సంఘం ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో మంచాల వెంకటయ్య జాతీయ జెండా విష్కరణ చేశారు.అలాగే వివిధసంఘాల ఆధ్వర్యంలో ఆయా గ్రామ అధ్యక్షులు జండా ఆవిష్కరణ చేశారు. కానీ మండల పరిధిలోని 26 గ్రామాలకు సేవలు అందించాల్సిన కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బచ్చన్నపేట శాఖ ఆధ్వర్యంలో త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించడంలో సంబంధిత బ్యాంకు సిబ్బంది నిర్లక్ష్యంతో చోటు చేసుకున్న విధానం మండల ప్రజలకు తీవ్ర నిరాశలకు గురి చేసింది. కేంద్ర ప్రభుత్వం చెబుతున్న విధానం వేరు ఆయా సంస్థలు నడుపుతున్న విధానంతో ప్రభుత్వాలు నడుపుతున్న విధానంపై ప్రజలు విసిగి చెందుతున్నారని చెప్పవచ్చు. ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యంగా పెరిక సంఘం ఆధ్వర్యంలో మంచాల వెంకటయ్య అధ్యక్షతన సంఘ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. సంఘ సభ్యులు ఉపాధ్యక్షులు దాచేపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శి సందెల బాల సిద్దులు, బచ్చన్నపేట గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్, పులిగిల్ల పూర్ణచందర్, చౌరస్తాలో గాంధీ విగ్రహం వద్ద కూడా సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు, అలాగే వివిధ పార్టీల అధ్యక్షులు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కోడూరు మహాత్మాచారి, బిజెపి మండల అధ్యక్షుడు సోమిరెడ్డి, ట్రాక్టర్ యూనియన్ ప్రెసిడెంట్ లింగారెడ్డి, వెటర్నరీ హాస్పిటల్ లో అస్మ, పిఏసిస్ ఆధ్వర్యంలో పులివెందుల పూర్ణచందర్, ప్రభుత్వ హాస్పిటల్‌లో సిద్ధారెడ్డి ,శ్రీనివాస్ అలాగే వివిధ కార్యాలయాల ఆవరణలో ఆయా శాఖాధిపతులు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ ఉపన్యాసాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు.

దేవరుప్పుల : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బస్వ సావిత్రి, తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హుస్సేన్, పోలీసు స్టేషన్లలో ఎస్ఐ శ్రావణ్ కుమార్ జెండాను ఎగురవేశారు. బాలయేసు ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ జేసురాజు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు మండల కేంద్రంలోని జనగామ సూర్యాపేట ప్రధాన రహదారిపై నిర్వహించిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.

లింగాలగణపురం : స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని మంగళవారం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ప్రజలు యువజన సంఘాలు అధికారులు ప్రజాప్రతినిధులు సామాజిక స్వచ్ఛంద సంస్థలు చిన్న పెద్ద తేడా లేకుండా అంగరంగ వైభవంగా స్వాతంత్ర దినోత్సవం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు మిఠాయి పండ్లు పంపిణీ చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ చిత్ర జయశ్రీ ఉపేందర్రెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ వినయ లత, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ప్రవీణ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ విజయ మనోహర్, పాల ఉత్పత్తిదారుల సంఘంలో చైర్మన్ తిరుమలయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కరుణాకర్ రాజు, పశువైద్య కేంద్రంలో డాక్టర్ అనిత, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో వెంకటేశ్వర్లు, యువజన సంఘాలు, సొసైటీలు, అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ఎంపిడిఓ సురేందర్, ఎంపిఓ మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ వేడుకల్లో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ భద్రకాళి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మౌనిక, పోలీస్ స్టేషన్‌లో సిఐ బాబురావు, అటవీశాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజర్ సుదర్శన, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో రాంజీ నాయక్, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ ఫుల్ చంద్, సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, గ్రామపంచాయతీలలో సర్పంచులు, ప్రజా ప్రతినిధులు జెండా ఆవిష్కరణ చేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు...

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నందు గాంధీ విగ్రహం వద్ద మండల అధ్యక్షులు కంబాల ముసలయ్య జాతీయా జెండాను ఆవిష్కరించిగా, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలవేసి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించగా, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్ల గుండ్ల వెంకట్ నారాయణ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భూక్యా లక్ష్మి(గణేష్), మండల మాజీ అధ్యక్షులు గంధ్రాతి సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ కేతమల్లు, నాయకులు కోడి శ్రీనివాస్, లింగయ్య రసమల్ల నాగేశ్వర్ రావు, వెంకటేశ్వర్లు, నందగిరి భద్రయ్య, జులకంటి సీతారాం రెడ్డి, తగిర సత్యనారాయణ రెడ్డి, వెంకన్న, వీరన్న, రామారావ్, నాయకులు పాల్గొన్నారు.

పెద్దవంగర : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రైవేట్ సంస్థలు, పార్టీ కార్యాలయాలు, గ్రామ ప్రధాన వీధుల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజు, ఏపీఎం నరేంద్ర కుమార్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదగాని సోమయ్య, ఏఈఓలు మానస, కాటమరాజు, యశస్విని, పశు వైద్యశాలలో వీఎల్ఓ ప్రభాకర్, ఎస్బీఐలో వీరన్న, ఆయా గ్రామాల్లో సర్పంచులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పలువురు వక్తలు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు.





























గార్ల : మండలంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు, గ్రామ పంచాయతీ కార్యాలయాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రక్షకబాట నిలయంలో ఎస్సై బానోత్ వెంకన్న, గార్ల పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్,వ్యవసాయ కార్యాలయంలో ఏవో రామారావు, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ వడ్లమూడి దుర్గ ప్రసాద్,ఎస్సీ బాలుర, బాలికల హాస్టల్‌లో వార్డెన్‌లు వీరన్న, ముత్తమ్మ తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దారు నారాయణ మూర్తి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి మూడ్ శివాజీ, ఇంజనీరింగ్ కార్యాలయంలో డిఇ అరవింద బాబు, విద్యుత్ కార్యాలయంలో ఎఈ మహేందర్ బాబు,ఆశ్రమ పాఠశాల, కస్తుర్బా పాఠశాలలో హెచ్ యం.డి.కోటేశ్వరి, ఉషారాణి, జూనియర్, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్‌లు గోవిందరావు, నరసమ్మ, సిహెచ్‌సిలో రాజ్ కుమార్ జాదవ్, పినిరెడ్డిగూడెం, గోపాలపురం,పోచారం, బాలాజీ తండా, మర్రిగూడెం, చిన్న కిష్టాపురం, పుల్లూరు, బీఆర్ ఎన్ తండా, చిన్న బంజార, బుద్దారం, మద్దివంచ, రాంపురం, ముల్కనూరు, పెద్ద కిష్టాపురం పంచాయతీలో సర్పంచ్‌లు ఎన్.జ్యోతి, బి.భారతీ, బి.మోతీలాల్, ఆర్.శంకర్,బి.బుజ్జి, జి.రుక్మిణీ, యం.జ్యోతి, బి.ప్రవల్లీక,బి.ఉషా,బి.కమిలి,కె.బాబురావు, జి.తారాబాయి, వి.జానకి రాణి, కుంతీ, ఎంపిటీసిలు కె.శ్రీనివాస్, ఎస్.రమేష్, బి.నాగరాజు, డి.రాజశేఖర్,కో-ఆప్షన్ సభ్యులు ఖదీర్, ఉప సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు సర్పంచ్ సన్మానం



నవతెలంగాణ-నడికూడ

నూతన తహసిల్దార్‌గా పదవీ భాద్యతలు చేపట్టిన జి.నాగరాజును స్థానిక సర్పంచ్ ఊర రవీందర్ రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కిన్నెర మణి, పిఏసిఎస్ డైరెక్టర్ ఊర సతీష్‌రావు, గోనెలశరత్, బిఆర్ఎస్ నడికూడ మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి బియ్యాల ప్రశాంత్ రావు, వార్డ్ మెంబర్లు దుప్పటి మొగిలి, ఎలకంటి రాజు, సంగాని శ్రీను పాల్గొన్నారు. అనంతరం రైతువేదికనందు కుట్టుమిషన్ శిక్షణ శిబిరంలో సర్పంచ్ ర వీందర్‌రావు పాల్గొని మహిళలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి, వరంగల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గద్దెపై జాతీయ జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-ఖానాపురం

స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మండలంలోని బస్టాండ్ కూడలిలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ గద్దె పైన జాతీయ జెండా ఎగరవేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసిన తీరును వారు జెండా ఎగరవేసిన చోటుకు వెళ్లి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించారు అనంతరం మండల అధ్యక్షులు ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గద్దెపై జాతీయ జెండాను ఎగిరేసి జాతీయ జెండాని, భారతదేశాన్ని అవమాన పరిచిన కాంగ్రెస్ నాయకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బత్తిని స్వప్న శ్రీనివాస్, సర్పంచులు భాషబోయిన ఐలయ్య, ఎంపీటీసీలు బొడ పూలు భారతి, షేక్ సబాన్ బి మౌలానా, సొసైటీ పాలకవర్గం, పార్టీ, యూత్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు











నవతెలంగాణ-వరంగల్

స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో జిల్లాకలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే మనం నేడు స్వేచ్ఛవాయువులు పీల్చుకుంటున్నామని తెలిపారు. వారి స్ఫూర్తితో అందరూ జిల్లా ప్రగతిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకాడే, శ్రీవత్స, ఆర్డీఓ, ఏవో, వివిధ సెక్షన్‌లకి చెందిన సూపరింటెండెంట్ లు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూర్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని అధికారులు ప్రజా ప్రతినిధులు,నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి పండ్లు స్వీట్లను పంపిణి చేసి సంబరాలను నిర్వహించుకున్నారు. మంగళవారం ఆత్మకూర్ మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన జాతీయ జెండాను ఉత్తర తెలంగాణ జిల్లాల కోర్డినేటర్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సురేష్ కుమార్,ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ మార్క సుమలత, ఆత్మకూరు గ్రామపంచాయతీలో ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,పోలీస్ స్టేషన్లో సిఐ రవి రాజు ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్పందన,కస్తూర్బా గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ వాసవి, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి,బీజేపీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం ఆధ్వర్యంలో ఆజాద్‌కి అమృత్ మహోత్సవం కార్యక్రమంలో పరకాల ఇన్చార్జి విజయచందర్ రెడ్డి పాల్గొని జూనియర్ కాలేజీలో మొక్కలునాటారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బయ్యా కుమారస్వామి, ఆటో యూనియన్ సెంటర్ లో అధ్యక్షులు పొగాకుల రాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ వేడుకల్లో జడ్పీటీసీ కక్కెర్ల రాధిక,రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు,సొసైటీ చెర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్,మత్స్య శాఖ చైర్మన్ బయ్యా తిరుపతి,జిల్లా ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిమ్మని దేవరాజ్,కొత్తపెల్లి జయశంకర్ జన్మస్థానం అక్కంపేటలో సర్పంచ్ ఎన్కతాళ్ళ విజయఅంశాల్‌రెడ్డి,పెద్దాపురంలో సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు సావురే కమల రాజేశ్వర్‌రావు, పలుగ్రామాల్లో సర్పంచ్లు జాతీయ జెండాను ఆవిష్కరించి సంబరాలను నిర్వహించుకున్నారు.

కాశిబుగ్గ : 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం పలుచోట్ల ఘనంగా నిర్వహించారు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎస్సార్ నగర్ టిఆర్ఎస్ పార్టీ శాఖ అధ్యక్షుడు పసలాది మల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, సీనియర్ నాయకులు కేతిరి రాజశేఖర్ మచ్చర్ల స్టాలిన్, పిట్టల సంజీవ, సమ్మక్క సరిత రజిత తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లో.. గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని బాలాజీ నగర్‌లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ తూర్పటి సులోచన సారయ్య ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ ప్రధాన కార్యదర్శి పత్రి సుభాష్ స్థానిక నాయకులు రాజ పోశాలు, పస్తం యాదగిరి, సుధాకర్, యాకస్వామి, కనకయ్య, సతీష్, శ్రీనివాస్, యూసఫ్, రఫీ, రమేష్, పాల్గొన్నారు.

ఎల్బీనగర్‌లో : 21 డివిజన్ పరిధిలోని ఎల్బీనగర్ తారకరామా వీధి లోని పద్మశాలి సేవా సంఘం ట్రస్ట్ భవన్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో అధ్యక్షుడు సుంకనపల్లి శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గోరంటాల రాజు, గాదె ప్రభాకర్, బైరి మురళీకృష్ణ, ఆకేన వెంకటేశ్వర్లు, మహేష్, నాగరాజు,సారంగపాణి,సదానందం,ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సంరక్ష హాస్పిటల్ : వెంకట్రామ జంక్షన్ సమీపంలోని సంరక్ష సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో జరిగిన స్వాతంత్రం వేడుకలలో చైర్మన్ దొడ్డ రమేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వైద్యులను సిబ్బందిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైద్యులు దిడ్డి శ్రవణ్ కుమార్, అజిత్ మహ్మద్, మోహన్‌రావు, పూల నటరాజ్, లక్ష్మి, దీపక్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ నగర్‌లో : 14వ డివిజన్ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రధానోపాధ్యాయుడు వీరస్వామి జెండా ఆవిష్కరించారు. ఎన్టీఆర్ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షుడు పిట్టా నగేష్ జెండా ఆవిష్కరించారు. కమిటీ హాల్ వద్ద యూత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొమ్ము కుమారస్వామి జెండా ఆవిష్కరించారు. గ్రామంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవవేడుకలలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు అంకుస్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు, యూత్ పాల్గొన్నారు.

దుగ్గొండి :77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో, అన్ని రాజకీయ పార్టీల కార్యాలయాల ముందు మూడు రంగుల జెండాలనుఘనంగా ఎగరవేశారు. దుగ్గొండి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రవి చంద్రారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కాట్ల కోమల, పోలీస్ స్టేషన్లోసిఐ పుప్పాల కిషన్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ అధికారి దయాకర్, తోపాటు ఆయా గ్రామాల్లో సర్పంచులు, ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల్లో హెచ్‌ఎంలు, కరస్పాండెంట్లు, జెండాలను ఎగురవేశారు. టిఆర్ఎస్, కాంగ్రెస్, కార్యాలయంలో ఆయా పార్టీల అధ్యక్షులు జెండాలను ఎగరవేశారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై పరమేశ్వర్ తోపాటు సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయంలోఎంపీటీసీలు అధికారులు గ్రామపంచాయతీలో వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ : హంటర్ రోడ్డులోని జూ పార్క్ ఎదురుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ కాంగ్రెస్ నేత జంగా రాఘువరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు పోరాటాల ఫలితంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని,ఈ స్వాతంత్ర్య పోరాటంలో కాంగ్రెస్ పార్టీ ముందుండి నడిచిందని, కాంగ్రెస్ పార్టీతోనే ఈ దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. స్వాతంత్ర్యం అనంతరం భారతదేశాన్ని అన్ని రంగాల్లో ప్రగతి వైపు నడిపించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని జంగా పేర్కొన్నారు.

భీమదేవరపల్లి : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ జక్కుల అనిత రమేష్ రెవెన్యూ కార్యాలయం ఎదుట తాసిల్దార్ వెంకట భాస్కర్ వ్యవసాయ శాఖ ఎదుట ఏవో అష్ఫల్ ఐకెపి కార్యాలయం ఎదుట ఏపీఎం దేవానందం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్ఐ సాయిబాబు వంగర పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్సైవెంకటేశ్వర్లు, విద్యా వనరుల కేంద్రం ఎదుట ఎంఈఓ వెంకటేశ్వర రావు, ముల్కనూరు మహిళా సహకార డైరీ ఎదుట జనరల్ మేనేజర్ మర్పాటి భాస్కర్‌రెడ్డి, ముల్కనూరు మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎదుట అధ్యక్షులు దొంతర బోయిన శ్రీకాంత్ జాతీయ జెండాను ఎగురవేశారు.

శాయంపేట : మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీల పరిధిలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో సిఐ మల్లేష్, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సుభాషిని, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పీహెచ్సీలో డాక్టర్ సాయికష్ణ, సబ్ స్టేషన్ లో ఏఈ రాజ్ కుమార్, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ కుసుమ శరత్, చేనేత సొసైటీలో చైర్మన్ మామిడి శంకర్ లింగం, శాయంపేట రైతువేదికలో ఏవో గంగాజమున, గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలలో పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, గంగుల మనోహర్ రెడ్డి, పేదలు వేసుకున్న గుడిసెల ప్రాంతంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి జాతీయ జెండాలను ఎగురవేశారు. మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దేవేందర్, ఎంపీడీవో ఆమంచ కష్ణమూర్తి, డిప్యూటీ తహసిల్దార్ భద్రునాయక్, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. లిఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలి మండల కేంద్రంలోని నవోదయ ఉన్నత పాఠశాల విద్యార్థులు వేసుకున్న మహనీయుల వేషధారణ అందరిని ఆకట్టుకుంది. పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవ ఆవశ్యకతను తెలియజేస్తూ గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మామిడి పద్మ, హెచ్‌ఎం అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అధ్యక్షతన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి 76వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రెవెన్యూ, పోలీస్ స్టేషన్ కార్యాలయాలలో జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. స్వాతంత్ర వేడుకలకు వచ్చిన అతిథులకు స్వీట్లు అందించారు. డెబ్బై ఏడేళ్ల స్వాతంత్ర జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకొని స్వాతంత్ర్య పోరాటంలో మరణించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుమన వాణి, ఎంపీఓ పసరగొండ రవి, జెడ్పీటీసీ బత్తిని స్వప్న శ్రీనివాస్, ఎంపీటీసీలు బొడ పూలు భారతి, షేక్ సుబాన్‌బి, మౌలానా, మస్తాన్, వెంకట్ రెడ్డి, పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, అటెండర్లు సుజాత, రమేష్ , చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

దామెర : మండలంలోని ఉరుగొండ, పసరుగొండ , వెంకట పూర్, సింగరాజుపల్లి, ఓబులాపూర్ దామెర, మొదలైన అన్ని గ్రామాలలో వాడవాడలా మువ్వన్నెల జాతీయ జెండాలను ఎగురవేశారు. గ్రామాలలో గ్రామ సర్పంచులు ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. మండల కేంద్రంలో ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాల యందు జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

వికాస్ మాస్టర్జీ లో స్వాతంత్ర దినోత్స వేడుకలు

హనుమకొండ చౌరస్తా : వికాస్ మాస్టర్జీ హై స్కూల్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మరియు స్కూల్ లీడర్స్, గ్రూప్ లీడర్స్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ చ. రాజేశం గారు ముఖ్య అతిధి గ పాల్గొన్నారు. ముందుగా విద్యార్థులు గౌరవ వందనం తో తోడ్కొని వెళ్లగా జాతీయ జెండా ఎగుర వేసి స్వాతంత్ర వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భం గా ప్రొఫెసర్ రాజేశం గారు మాట్లాడుతూ స్వాతంత్ర భారతం దేశం లో మరియు విదేశాల్లో కూడా ఎంతో మంది మేధావులను మరియు సైంటిస్ట్ లను, నాయకులను ఇవ్వగలిగింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అన్ని కంపనీ ల సీఈఓ లు ఇప్పుడు భారత సంతతి కి చెందిన వారే అని ఆలా విద్యార్థులు కు చిన్నపాటి నుండే లీడర్షిప్ కి కావాల్సిన అర్హతలను నేర్పిస్తున్న మాస్టర్జీ యాజమాన్యాన్ని మరియు టీచర్ల ను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పుష్కలం గా లభిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అకాడమిక్ కో ఆర్డినేటర్ భరత్ కుమార్ గారు, వైస్ ప్రిన్సిపాల్ కే శ్రీదేవి. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కక్కెర్ల నాగరాజు, వీర హనుమాన్, రజిత, అనిత, వాసవి, రహంతున్నీసా, రాము తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ...

హన్మకొండ లో రాజాజీ నగర్ లో తెలుగుదేశం పార్టీ వరంగల్ పార్లమెంట్ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ అధ్యక్షులు అర్షనపల్లి విద్యాసాగర్ రావు జాతీయ జెండాను ఎగురవేయగా గాంధీజీ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి యం. డి రహీమ్పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విద్యాసాగర్ రావు మాట్లాడుతూ త్యాగానికి, శాంతికి, అభ్యుదయానికి, ధర్మానికి చిహ్న మైన జాతీయ జెండాను ఎగరవేసి స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం సంతోషంగా ఉందని, వారు కోరుకున్న శాంతి, సౌభ్రాతృత్వాలు జాతి సంపదను పెంపొందించి భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని, వారి ఆశయాలను ప్రభుత్వాలు సాధించాలని విద్యాసాగర్ రావు అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి యం.డి రహీమ్ తో పాటు రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు బండి పుల్లయ్య, పార్లమెంటు ఉపాధ్యక్షులు బర్ల యాకూబ్, పార్లమెంట్ కోశాధికారి కాగితాల జయశంకర్, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు హరిదాస్యం సురేష్, రాష్ట్ర టీ. ఎన్.టీ.యు.సి ప్రధాన కార్యదర్శి కుసుమ శ్యామ్ సుందర్, పార్లమెంట్ నాయకులు అనిశెట్టి సతీష్, బైరి శేషాద్రి, తోట రమేష్, కిన్నెర సుధాకర్, సిరాజ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ : 23వ డివిజన్ వివిధ కూడళ్లలో స్థానిక ప్రజలు నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,మాజీ కార్పొరేటర్ యెలుగం లీలావతి సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆటోయూనియన్ నాయకులు, డివిజన్ బీఆర్ఎస్‌నాయకులు డీసీసీబీ డైరెక్టర్ యెలుగం రవి రాజు,ఏల్పుల సునిల్, భాషకార్ల హరికృష్ణ, కొత్తపెల్లివినయ్, ఎండి.అక్బర్, లక్కర్స్ మొగిలి, ఇల్లందుల పద్మ బండి సంజీవ్, ఎస్‌కె.ఫక్రుద్దీన్, యాకూబ్, ఎండి.రెహన, కర్రె రవి, బండ గణేష్ , రాచర్ల భద్రయ్య,చిట్టి నాగబెల్లి రాజు, మండల శంకర్, బోల్లు సారంగపాణి, బస్వరాజు మల్లేశం,ఎండి అస్రఫ్,సోమరాతి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంగెం : మండలంలోని 33 గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో,మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, పోలీస్ స్టేషన్లో ఎస్సై భరత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అశోక్, వెటర్నరీ హాస్పిటల్ లో వల్లే రాజు జెండా ఎగరేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రవిచంద్ర హైస్కూల్లో కరస్పాండెంట్ కాసం చంద్రారెడ్డి, రామచంద్రపురం కాకతీయ హై స్కూల్లో కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ దిలీప్‌కుమార్, విధాత పాఠశాలలో కరస్పాండెంట్ సింగారపు లక్ష్మణ్, మొండ్రాయి శ్రీరత్న పాఠశాలలో కరస్పాండెంట్ మచ్చిక వేంకటేశ్వర్లు జండా ఎగురవేసి జెండా వందనం నిర్వహించారు.

ఎల్కతుర్తి : స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఐపీఎస్ అధికారి అంకిత్ షేర్వాంకర్, ఎస్సై గోదారి రాజకుమార్, సర్కిల్ కార్యాలయంలో సిఐ ప్రవీణ్ కుమార్, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జగత్‌సింగ్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మేకల స్వప్న, రైతు వేదిక వద్ద మండల కన్వీనర్ పోరెడ్డి రవీందర్ రెడ్డి, సొసైటీలో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, ఆటో యూనియన్ అధ్యక్షుడు లోకిని తిరుపతి, హమాలీ సంఘం ,సిఐటియు, తదితర సంఘాలు ఘనంగా నిర్వహించుకున్నారు. అన్ని గ్రామాల్లో గ్రామపంచాయతీ కార్యాలయాల్లో నిర్వహించారు.

వేలేరు : మండలకేంద్రం వేలేరు తో పాటు వివిద గ్రామాలలో ఘణంగా 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. తహశీల్దారు కార్యాలయంలో తహశీల్దార్ కోమీ, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి సమ్మిరెడ్డి, పోలీస్ స్టేషన్లో ఎస్సై హరిత, గ్రామపంచాయతీ కార్యాలయం వేలేరులో మండల సర్పంచుల ఫోరం అద్యక్షులు సర్పంచ్ కాయిత మాధవరెడ్డి, జెడ్పిహెచెస్ వేలేరులో హెచ్ ఎం నాగకుమారి, గ్రామపంచాయతి కార్యాలయాల్లో సర్పంచులు, ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో హెచ్ ఎం లు, అంబేద్కర్ సెంటర్, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు వాడవాడలా , ఇంటి ఇంటిలో, వివిద రాజకీయపార్టీల ఆద్వర్యంలో మువ్వన్నెల జెండాను ఎగురవేసారు. పాటశాలల్లో జరిగిన సాంసతిక కార్యక్రమాలు చూపరులను ఆకర్షించాయి. వివిద పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేసారు. కార్యక్రమంలో జెడ్పిటీసి చాడ సరిత, ఎంపిడిఓ లక్ష్మిప్రసన్న, ఎంపిఓ విమల, వైస్ ఎంపిపి అంగోతు సంపత్, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యాలయాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

6వ డివిజన్లో ...

హనుమకొండ చౌరస్తా : 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని 6వ డివిజన్ లో డివిజన్ కార్పొరేటర్ చెన్నం మధు అద్వర్యంలో డివిజన్ లోని పలు ప్రాంతాలలో జాతియ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు అనంతరం కార్పొరేటర్ మాట్లడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన వారి సేవలను కొనియాడారు. మునిసిపల్ సిబ్బందికి ఆర్థిక సహాయం చేసి ఫ్రూట్స్, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గౌరవ అధ్యక్షులు రెడ్డి రాజేశ్వర్‌రావు, డివిజన్ ప్రెసిడెంట్ మడిపెల్లి సుమన్‌గౌడ్, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ వెన్ను కొండయ్య, పద్మ అక్క, రాజేందర్ రాపర్తి, అజాజ్ రహీల్ హైమద్, ఓరం ప్రదీప్‌కుమార్, ఉమర్, నిసార్ ఖాన్, కేస హరీష్ ,హైమద్ , కిషోర్ , సంజయ్, రామునాయక్, సుధాకర్ (రిచ్‌అండ్‌లుక్) మహిళలు, కార్మిక , ఆటో యూనియన్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నెక్కొండ : మండలంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవనాన్ని పురస్కరించుకుని కార్యాలయాలు, సొసైటీలు, గ్రామపంచాయతీల్లో, వీధివీధుల్లో మువ్వన్నెల జెండాలు రెపరెపలాడాయి. నెక్కొండ రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రాజ్‌కుమార్, మండల పరిషత్‌లో ఎంపీపీ రమేష్‌నాయక్, నెక్కొండ, రెడ్లవాడ, సూరిపల్లి సొసైటీల్లో ఛైర్మన్లు మారం రాము, జలగం సంపత్‌రావు, దామోదర్‌రెడ్డి, నెక్కొండ జీపిలో సర్పంచ్ యమునారంజిత్‌రెడ్డి, గాంధీ విగ్రహం వద్ద ఉపసర్పంచ్ వీరభద్రయ్య, ఎమ్మార్సీలో ఎంఈఓ రత్నమాల, పశువైద్యశాలలో వైద్యాధికారి మమత, వ్యవసాయశాఖలో ఏఓ నాగరాజు, ఐకెపిలో అధ్యక్షురాలు లావణ్య, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపల్ ప్రణయ్‌కుమార్, మార్కెట్‌లో సూపర్‌వైజర్ జ్యోతిప్రకాష్, హస్టల్‌లో వార్డెన్ హలెసింగ్, టిఎస్ఆర్ఎస్ గురుకులంలో ప్రిన్సిపల్ రవీందర్, ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ తస్వీర్, సర్పంచ్‌లు గంగమ్మ, రజితసురేష్, కుమార్, ఫకీర్, అనంతలక్ష్మీరవి, శ్రీధర్, శ్రీలతప్రసాద్, పూర్ణ, సరితాతిరుమల్, స్వాతిరమేష్, మహబూబ్‌పాష, రవి, అరవింద్, సరోజ, తులసీలు జెండావిష్కరణలు చేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో శ్రీనివాస్, డీటీ రవి, ఆర్ఐ నరేందర్, గ్రామపంచాయతీలో ఉపసర్పంచ్ వీరభద్రయ్య కార్యదర్శి సదానందం, వార్డు సభ్యులు, ఏపీయంశ్రీనివాస్, ఏపివో జాకబ్, మండల పరిషత్‌లో ఎంపీటీసీలు, సిఈఓ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో....

కాశిబుగ్గ : వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో మంగళవారం 76వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.

ఎసిపిఎస్ ఆధ్వర్యంలో ...

మట్టెవాడ : 77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుండా ప్రభాకర్ గుప్త ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించుకున్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎ సి పి ఎస్ అధ్యక్షుడు స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని స్వతంత్ర సమరంలో పోరాడి ఆసువులు రాసిన వీరుల చరిత్రను పాఠశాల విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం చిన్నపిల్లలకు మిఠాయిలు పంచి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండ రాము, యాంసాని విశ్వేశ్వర రావు, నార్ల బాలరాజు, బజ్జూరి శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.























ఉద్యోగులకు అవార్డుల పంట



నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలో వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అవార్డుల పంట పండింది 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యల చేతులమీదుగా పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవనపల్లి విశ్వేశ్వర్, శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి బి.లక్ష్మి ప్రసన్న, ఆలయ అర్చకుడు డివిఆర్ శర్మ, పాలకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, పాలకుర్తి సర్కిల్ పరిధిలోని కొడకండ్ల పాలకుర్తి పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ కానిస్టేబులు కత్తుల సోమలింగం,రఘుపతి,త్యాగరాజులు అవార్డులు అందుకున్నారు. సందర్భంగా వారిని పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు అభినందించారు.

ఘనంగా స్వాతంత్ర దినోత్సవాలు



నవతెలంగాణ-జనగామ

ఘనంగా జనగామ జిల్లాలోని వివిధ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా స్థానిక అరబిందో, సెయింట్ పాల్స్ పాఠశాలలో 77వ స్వాతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అరబిందో ప్రిన్సిపాల్ అరబిందో స్థాపితం గురించి విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు వివరించారు.అలాగే పాఠశాలలో నిర్వహించిన 77వ స్వాతంత్ర వేడుకలను విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులకు మన దేశ సాంస్కృతి విధానాలను వివరించారు. అలాగే పాఠశాలలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో ప్రతిభావంతులకు పురస్కారాలు అందించారు.

సంస్కృతిక పోటీలకు షీల్డ్ ప్రధానం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని మాణిక్యపురం మంగళవారం 77వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా స్కూల్లో సంస్కృతిక పోటీలకు నిరుపేద విద్యార్థులకు బహుమతులు ఇచ్చి వారిని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ యువత దేశభక్తి పెంచుకోవాలని ధర్మం కోసం న్యాయం కోసం దేశ అభివృద్ధి కోసం యువత ముందుకు నడవాలని కోరడం జరిగింది. అదేవిధంగా స్కూల్ పిల్లలకి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పండ్లు,బిస్కెట్ ప్యాకెట్లు పంచడం జరిగింది. మాణిక్యపురం గ్రామంలో ప్రతి ఒక్కరి మనసులో దోచుకుంటున్న యువ యువకులను కలుపుకుంటూ ఎవరికి ఏ సహాయం కావాలో తెలుసుకొని తన వంతు సహాయం ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా ఇవ్వడం జరుగుతుంది. గత కొన్ని సంవత్సరాలు నుండి గ్రామంలో ఎలాంటి అధికారం లేకున్నా ఎలాంటి స్వార్థం లేకుండా ఇలాంటి సేవలు చేయడం గొప్ప విషయంగా గ్రామ ప్రజలు అనుకుంటున్నారు. ఇలాంటి యువకులు గ్రామం నుండి మరింత మంది రావాలని గ్రామ ప్రజలు కోరుకోవడం జరుగుతుంది. ఇలాంటి వ్యక్తులు రాజకీయాలు ఉంటే గ్రామాల అభివృద్ధికి దోహదం పడుతుందన్నారు.

రజితకు ఉత్తమ కార్యదర్శి అవార్డు



నవతెలంగాణ-గూడూరు

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి ప్రభుత్వ ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగ అవార్డు పురస్కారంలో మండలంలోని ఏపూరి గ్రామపంచాయతీ సెక్రటరీ తేజావత్ రజితకు ఉత్తమ కార్యదర్శిగా అవార్డు మంత్రి సత్యవతి రాథోడ్ చేతుల మీదుగా అందుకున్నారు.మ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఎంపి మాలోతు కవిత, జిల్లా కలెక్టర్ శశాంక, ఎస్పి శరత్చంద్ర పవర్, జెడ్పీ చైర్ పర్సన్ కుమారి ఆంగోతు బిందు, జిల్లా వివిధ శాఖల అధికారుల సమక్షంలో పురస్కారం అందుకున్నారు. జీపీలో కార్యదర్శిగా ఉత్తమ అవార్డు పొందిన కార్యదర్శి తేజావాత్ రజితకు ఏపూర్ సర్పంచ్ వాంకుడోత్ మౌనిక దిలీప్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు.

జిల్లా బెస్ట్ అవార్డు అందుకున్న శ్రీనాథ్ రెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో పనిచేస్తున్న సూపరింటెంట్ శ్రీనాథ్‌కు బెస్ట్ అవార్డు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలు తమకు అందాల్సిన సేవలను సకాలంలో అందించుటకు తన వంతు కృషి చేస్తానని అన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేత



నవతెలంగాణ-గార్ల

మండలంలో ఎంపిడివో గా విధులు నిర్వహిస్తున్న రవీందర్‌కు ఉత్తమ ఎంపిడివోగా, గిరిజన ఆశ్రమ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న డి.కోటేశ్వరికి ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపిక కాగ మంగళవారం మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపి మాళోత్ కవితా, జిల్లా కలెక్టర్ శశాంకల చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు.బాధ్యతగా ఉద్యోగాలు నిర్వహిస్తూ ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్న ఎంపిడివో రవీందర్, హెచ్ యం కోటేశ్వరిలకు ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు అభినందనలు తెలిపారు.

ఉత్తమ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా శ్రీనివాస్‌గౌడ్



నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ దుపటి శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉత్తమ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌గా ఎంపికయ్యారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్,పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్, కలెక్టర్ శశాంక చేతుల మీదుగా శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలల పూర్వ ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం, స్థానిక ప్రిన్సిపాల్ శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థుల సహాయ సహకారాలతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని సేవలను గుర్తించి ప్రభుత్వం అవార్డు అందజేసినట్లు తెలిపారు. అవార్డు రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యం



నవతెలంగాణ-పెద్దవంగర

విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యమని ప్రభుత్వ అధ్యాపకులు పాలకొండ లక్ష్మీనరసింహామూర్తి అన్నారు. అవుతాపురం జెడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆయన గ్రామ సర్పంచ్ సలిదండి మంజుల సుధాకర్, ఎస్ఎంసీ చైర్మన్ సంతోష్ కుమార్‌తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అల్లందాసు బిక్షపతి అధ్యక్షతన ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చేందుకు విద్యార్థులు లక్ష్యంతో ముందుకెళ్లాలన్నారు. పట్టుదలతో విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, గొప్ప ప్రయోజకులు కావాలని ఆకాంక్షించారు. తన తల్లిదండ్రుల స్మారకార్థం గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ జీపీఏ సాధించిన కొత్తగట్టు విగ్నేష్‌కు రూ. 5 వేలు, కోట శివకుమార్‌కు రూ. 3 వేలు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. అనంతరం విద్యార్థులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రతి సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాల విద్యార్థులకు తన తల్లిదండ్రుల స్మారకార్థం ప్రోత్సాహక బహుమతులు అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, రమేష్ కుమార్, రవి, శ్రీను, నరసింహారావు, రత్నం, సంతోష్ కుమార్, శ్రీనివాస్, సునీత రాణి, సునీత, గోవర్ధన్, సురేష్, రామతార, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభ కనభరిచిన విద్యార్థులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ పాఠశాలలో 2022-2023 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ ఘనపరిచిన ఆరుగురు విద్యార్థులకు ఆర్థిక సహాయాన్ని ప్రోత్సాక బహుమతులను 1964-69లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎస్సి విద్యను అభ్యసించిన విద్యార్థులు అయినా పూర్వ విద్యార్థులు గుండగాని సోమయ్య అక్కిర మోహన చారి, తవిషి ఉపేందర్, గడ్డల ఉప్పలయ్య అందజేసినట్లు మంగళవారం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏటా తాము విద్యను అభ్యసించిన పాఠశాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రోత్సహించేందుకు గాను తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. కన్న తల్లిదండ్రుల స్వప్నం నెరవేర్చేందుకు నేటి విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను అధిగమించాలన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అలాగే ఈసారి కూడా పదవ తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన వారికి ప్రోత్సాక బహుమతులను కూడా రానున్న రోజుల్లో అందిస్తామని అన్నారు. ఆర్థిక సహాయం అందించిన వారిలో సదానంద చారి, ఆంజనేయులు, గుండగాని సోమయ్యచంద రఘుపతితో పాటు తదితరులు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎడ్యుకేషన్ హబ్‌గా మహబూబాబాద్ : మంత్రి సత్యవతి



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా విద్యా కేంద్రం(ఎడ్యుకేషన్ హబ్)గా విరాజిల్లుతుందని రాష్ట్ర గిరిజన,స్త్రీ-శిశు సంక్షేమ శాఖల మంత్రివర్యులు సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ గురుకులాలు, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ విద్యాలయలతో పాటు, మెడికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, జేఎన్‌టీయూ అనుబంధంగా ఇంజనీరింగ్ కాలేజ్, ఎంబీఏ కాలేజీ ఇలా అనేక కాలేజీలు జిల్లాలో ఉన్నాయన్నారు. మహబూబాబాద్ జిల్లాలోని ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ వెనుకబడిన మహబూబాబాద్ జిల్లా సీఎం కేసీఆర్ ఆశీస్సులతో ఎడ్యుకేషన్ హబ్‌గా పేరుగాంచడం సంతోషకరం అన్నారు. మహబూబాబాద్ జిల్లా విద్యా కేంద్రంగా ఏర్పాటును స్వాగతిస్తూ విద్యార్థులు యువతతో కలిసి భారీ ర్యాలీని నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. నేడు బుధవారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి నెహ్రూ సెంటర్ వరకు ఐదువేల మందితో భారీ ర్యాలీ కొనసాగుతుందని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజల అవసరాలు తెలిసిన నాయకుడు సీఎం అయితే ఎలా ఉంటుందనడానికి జిల్లాలో ఏర్పాటైన ఈ విద్యాలయాలే అందుకు నిదర్శనం అని మంత్రి పేర్కొన్నారు. వందేళ్లలో జరగని అభివృద్ధి, సీఎం కేసీఆర్ పాలనలో 9 ఎండ్లలోనే జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ జిల్లా ప్రజలు విద్యార్థుల తరపున సీఎం కేసీఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారీ ర్యాలీలో విద్యార్థులు యువత ప్రజా ప్రతినిధులు పెద్దసంఖ్యలో పాల్గొని ర్యాలీని విజయవంతం చేయాలని మంత్రి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్పర్సన్ కుమారి అంగోత్ బిందు, శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, ఎంపీ మాలోత్ కవిత, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఫరీద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్‌ని ఆదరించండి : ఝాన్సీరెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఝాన్సీరెడ్డి ఫ్రీడం వాక్ నిర్వహించారు.చౌరస్తాలోని వ్యాపారస్తులతో పాటు చిరు వ్యాపారులను బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులను కలిసి నియోజకవర్గంలోని సమస్యలను అడిగి తెలుసు కొన్నారు. వారికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజల సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసిందని, ఆరోగ్యశ్రీ, ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించేందుకు 108ను ప్రవేశపెట్టిన ఘనత కూడా కాంగ్రెస్ దేనన్నారు. రైతులకు ఉచిత విద్యుత్తు, రేషన్ దుకాణాల ద్వారా ప్రజలకు 9రకాల నిత్యవసర సరుకులు కూడా అందించామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగురవే సేందుకు తోడ్పాటును అందించాలని కోరారు. తాను ఎప్పుడూ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజాసేవ చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అనుముల మల్లారెడ్డి, పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బైకానీ ఐలేష్ యాదవ్, జిల్లా నాయకులు చిలువేరు పెంటయ్య, కారుపోతుల శ్రీనివాస్, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమ్య నాయక్,దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షులు పెద్ది క్రిష్ణమూర్తి గౌడ్, కొడకండ్ల మండల అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,తొర్రూర్ మండల పార్టీ అధ్యక్షులు జక్కుల రాంరెడ్డి,పెద్దవంగర మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, రాయపర్తి మండల అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మండల మహిళా అధ్యక్షురాలు బండిపెల్లి మణెమ్మ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు దారావత్ రాజేష్ నాయక్, ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కార్యదర్శి కమ్మగాని మహేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాదాసు హరీష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గాదెపాక భాస్కర్, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు లావుడ్యా భాస్కర్ నాయక్, మూత్తరం ఎంపీటీసీ బొమ్మగాని మానస-భాస్కర్,పాలకుర్తి ఎంపీటీసీ కమ్మగాని పుష్పలీల, బమ్మెర సర్పంచ్ జలగం నాగ భాషణం, తిరుమలగిరి సర్పంచ్ బక్క పుల్లయ్య, పాలకుర్తి మండల సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కొండ శ్రీను, కమ్మగాని నాగన్న గౌడ్, బీర్రు సోమేశ్వర్, బత్తిని సురేష్ గౌడ్, పాలకుర్తి వార్డ్ మెంబర్లు పెనుగొండ రమేష్, గాదెపాక ఎల్లయ్య, మండల నాయకులు భైరు భార్గవ్, బానోత్ రమేష్ నాయక్, ముస్కు సుధాకర్, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సమాజ సేవ పై అవగాహన పెంపొందించుకోవాలి

రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు వరప్రసాద్



నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థులు సమాజ సేవ పై అవగాహన పెంపొందించుకోవాలని రెడ్ క్రాస్ సొసైటీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వరప్రసాద్ అన్నారు. 15 ఆగస్టును పురస్కరించుకొని నిష్పక్షపాత ఎన్నికలు అనే అంశంపై తొర్రూరు మండల ప్రభుత్వ పాఠశాలల్లో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి ఆ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు, ప్రశంసపత్రంతో పాటు నగదు పారితోషికాన్ని మంగళవారం స్థానిక డివిజన్ కేంద్రంలోని లైన్స్ భవనంలో విద్యార్థినీలకు అందజేశారు. ఈ సందర్భంగా వరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు సమాజ సేవ పై అవగాహన కల్పించాలని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులలో కనీసం ఐదు నుండి పది మందిని సమాజసేవ వైపు మళ్ళించేలా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలన్నారు. రాబోవు రోజుల్లో ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థిని విద్యార్థుల్లో నిష్పక్షపాత ఎన్నికలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో తొర్రూరు మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేట్ పాఠశాలలను గుర్తించిన కొన్ని పాఠశాలలకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఇటీవల జరిగిన ఆలిండియా సైన్స్ ఇన్స్పైర్‌లో కూరగాయలు కట్‌చేసేవిధానం, వాటిని వేరు చేసే ప్రాజెక్టు అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం కోరిపల్లి గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎడ్ల నాని ఆల్ ఇండియాలోనే మొదటి స్థాయిలో నిలిచి ఇటీవల రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సందర్భంగా నాని, ప్రాజెక్టు శిక్షణ ఉపాధ్యాయుడు, తండ్రిని శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి వెంకట్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ మెంబర్ తమ్మెర విశ్వేశ్వరరావు, లక్ష్మీనరసింహారావు, చర్లపాలెం హెచ్ఎం మహంకాళి బుచ్చయ్య, మడూరు హెచ్ఎం, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సుధాకర్ రావుకు నామినేటెడ్ పదవి

రెండేళ్లు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ గిరి

వడ్డెకొత్తపల్లిలో హర్షాతిరేకాలు



నవతెలంగాణ-పెద్దవంగర

ప్రముఖ వైద్య నిపుణులు, మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నెమరుగొమ్ముల సుధాకర్ రావుకు ఎట్టకేలకు నామినేట్ పదవి వరించింది. సుదీర్ఘకాలం నిరీక్షణ తర్వాత సీఎం కేసీఆర్ ఆయనకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ బాధ్యతలు అప్పగించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం జారీ చేసింది. ఈ పదవిలో సుధాకర్ రావు రెండేళ్ల పాటు కొనసాగనున్నారు. దీంతో ఆయన స్వస్థలం మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండల పరిధిలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

ఎట్టకేలకు 'డాక్టర్ సాబ్' కు పదవి...

సుధాకర్ రావు తండ్రి యతిరాజారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 7 సార్లు ఎమ్మెల్యేగా, దేవాదాయ శాఖ మంత్రిగా పని చేశారు. ఆయన వారసత్వాన్ని కొనసాగిస్తూ, సుధాకర్ రావు వైద్య వృత్తిని వదులుకొని రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న ఆయన 1999-2004 మధ్య కాలంలో ఎమ్మెల్యేగా ఉన్నారు. మృదుస్వభావి, వివాదరహితుడు, ప్రముఖ వైద్యుడిగా పేరుగాంచారు. ఎండోక్రైనాలజిస్టుగా పలు సంస్థల్లో, వివిధ హోదాల్లో పనిచేశారు. 2015లో ఆయా రంగాల్లో చేసిన సేవలకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. 2010లో బీఆర్ఎస్‌లో చేరిన ఆయన 2014 నాటి ఎన్నికల్లో ఆ పార్టీ తరపున పోటీ చేసి 2,700 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. ఆ తర్వాత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి టిక్కెట్ రాకపోవడంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం కృషి చేశారు. అప్పుడు తొలుత ఎమ్మెల్సీ పదవి వస్తుందని ప్రచారం జరిగింది.కానీ పదవి కాకపోవడంతో నిరాశ ఎదురైంది.అప్పటి నుండి ఏ పదవి లేకుండా పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.ఇటీవల హైదరాబాద్ లో స్థిరపడి వైద్య రంగంలో సేవలు అందిస్తున్నారు.ఆయన సేవలను గుర్తించిన సీఎం కేసీఆర్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో సుధాకర్ రావుకు ఎట్టకేలకు నామినేటెడ్ పదవి కట్టబెట్టారు.

వడ్డెకొత్తపల్లిలో హర్షాతిరేకాలు...

సుధాకర్‌రావుకు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ పదవి వరించడంతో వడ్డెకొత్తపల్లి గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.సుదీర్ఘకాలం తర్వాత పదవి రావడంతో ఆయన వర్గీయులు సంబరాలు జరుపుకున్నారు. పదవి రావడం పట్ల నాయకులు ముత్తినేని శ్రీనివాస్, తంగళ్ళపల్లి మల్లికార్జున చారి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, బొల్లు ఉషయ్య, వెంకన్న, రవి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ పాలనలోని తెలంగాణ అభివృద్ధి

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

నవతెలంగాణ-జనగామ

ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ పాలనలోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజల కలలను ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేరుస్తున్నారన్నారు. స్వాతంత్రం వచ్చిన 77 సంవత్సరాలలో కాంగ్రెస్ ఇతర పార్టీ పాలనలో చేసిన అభివృద్ధి ఏం లేదన్నారు. కానీ 14 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో సీఎం కేసీఆర్ దీక్షతో పనిచేసి బంగారు తెలంగాణ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. రాష్ట్రం ఏర్పడితే బ్రతకలేరు అన్న ఆంధ్ర వలసవాదులకు తాము బ్రతకడమే కాదు ఇతరులకు మెతుకులు పెట్టే స్థాయికి ఎదిగామని నిరూపించారన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.సిద్ధిలింగం, పలువురు కౌన్సిలర్లు సర్పంచులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.





రోడ్డు పై గుంతలు పూడ్చిన ఎస్సై సతీష్

నవతెలంగాణ-నర్సింహులపేట

కొద్ది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొర్లి రోడ్లపైకి వరద నీరు రావడంతో వరద ఉధతినకి రోడ్లు పాక్షికంగా దెబ్బతిన్న నర్సింహులపేట నుండి మహబూబాబాద్ వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు ఏర్పడటంతో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉనందున వాహనదారుల ఇబ్బందులను గమనించిన స్థానిక ఎస్సై గండ్రాతి సతీష్ మండలంలోని రామన్నగూడెం రొడ్డుపై పలుచోట్ల జేసీబి సహాయంతో మట్టితో గుంతలను పూడ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మోటార్ వెహికల్ యాక్ట్ నియమ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించినప్పుడే అందరూ క్షేమంగా తమ గమ్యాలను చేరుకుంటారని,దేశ భవిష్యత్తును నిర్ణయించే యువత ప్రమాదాలకు లోనవడం బాధాకరంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. పోలీసు ఉద్యోగం అంటే శాంతి భద్రతలు కాపాడటం, ట్రాఫిక్ రూల్స్ బ్రేక్ చేస్తే ఫైన్ ం వేయడమే కాకుండా సామాజిక బాధ్యతగా రోడ్డుపై ఏర్పడిన గుంతలు పూడ్చిన ఎస్సైని మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంతోపాటు ఆయాగ్రామాలలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో, గ్రామపంచాయతీలలో ఆయా పార్టీల నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయి పంచారు. మండలంలోని నైనాలలో గ్రామ ప్రత్యేకాధికారి ఐనా ఎంపీడీవో శేషాద్రి జెండా ఆవిష్కరణ చేయగా,వివిధ గ్రామాలలో సర్పంచ్‌లు ఎగరవేశారు. నెల్లికుదురులో ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి ఎర్రబెల్లి మాధవి, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ తరంగిణితో కలిసి తహసీల్దార్ భగవాన్ రెడ్డి, పోలీస్ స్టేషన్లో సిబ్బందితో కలిసి ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్, విద్యుత్ సబ్ స్టేషన్లో ఏడి పాపిరెడ్డి, సహకార సంఘంలో చైర్మన్ కాసం లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ గుగులోతు రాము, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ముక్కెర ప్రకాష్ బాబు, గౌడ్ మోడల్ పాఠశాల/కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వంశీకృష్ణ, ఎస్బిఐ బ్యాంకులో మేనేజర్ పర్వతం రాజేష్ గౌట్ హైస్కూల్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు జీవన్,నెల్లికుదురు గ్రామపంచాయతీలో సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పరిపాటి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హెచ్ వెంకటేశ్వర్లు కార్యకర్తలతో కలిసి జండా ఆవిష్కరణ చేశారు. ఆయా మండల పార్టీ కార్యాలయల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు జెండా ఆవిష్కరణలు చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ లాన్సింగ్, డిప్యూటీ తహసిల్దార్ తరంగణి, ఎంపీఓ బండారిపార్థసారథి గౌడ్, ఏఎస్సైలు కందునూరి వెంకన్న గౌడ్, గుంటుక యాకయ్య సీనియర్ అసిస్టెంట్ రేణుక, జూనియర్ అసిస్టెంట్ దీపిక, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎండి రహిమాన్, ఎంఆర్ఐ మహమ్మద్ అబ్దుల్ రెహ్మాన్‌తోపాటు ఆయా గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడి టీచర్లు హెచ్ఇవో వెంకటేశ్వర్లు, ఏఎన్ఎంలు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యోద్యమ చరిత్రను నేటితరం తెలుసుకోవాలి

సిద్ధార్థ హై స్కూల్ కరస్పాండెంట్ జయప్రకాష్



నవతెలంగాణ-తొర్రూరు

స్వాతంత్ర్యోద్యమ చరిత్రను నేటి తరం విద్యార్థులు తప్పనిసరిగా తెలుసుకోవాలని సిద్ధార్థ హై స్కూల్ కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల్లో భాగంగా సిద్ధార్థ హై స్కూల్ ఆధ్వర్యంలో మంగళవారం డివిజన్ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.త్రివర్ణ పతాకాలు చేతబూని నినాదాలు చేస్తూ స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని చాటారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో జయప్రకాష్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర్యం మా జన్మ హక్కు అని స్వాతంత్ర్యం కోసం, బ్రిటిష్ పాలన అంతం కోసం పోరాడిన అమరవీరులు ప్రాణత్యాగాలకు తెగించి పోరాడిన ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని గుర్తు చేశారు. విద్యార్థులు స్వాతంత్రోద్యమ వీరుల చరిత్రను తెలుసుకోవాలని, విద్యార్థులు ఉత్తమంగా చదువుకొని పేరు తీసుకురావాలని సూచించారు.విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఎల్ల గౌడ్, ప్రభాకర్, భానుచందర్, కుమార్, స్వామి, రమేష్, రాజు, సోమల్లు, మంజుల, విజయలక్ష్మి, కవిత, కల్పన,కోమల, ధనలక్ష్మి, శారద, కృష్ణవేణి, శ్రావణి, సుకన్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-లింగాలఘనపురం

హైదరాబాద్‌లోని తన వ్యక్తిగత కార్యాలయంలో జన్మదినం సందర్భంగా వరంగల్ స్థానిక సంస్థల శాసన మండలి సభ్యులు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పూష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా పోచంపల్లి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నర్మెట్ట

నర్మెట్ట మండలంలోని ఆగాపేట గ్రామంలో ఎంపీటీసీ ఏర్పుల చైతన్యం ఎబినేజర్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ గతంలో ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు కేవలం ఉత్సవ విగ్రహాలుగా ఉండేవారని అలాంటి వారికి ప్రత్యేక నిధులు కేటాయించి పలు అభివృద్ధి పనుల సహకారం అందించిన నాయకుడు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేజవత్ గోవర్ధన్ వైస్ ఎంపీపీ మంకీన ఆ గారెడ్డి సీనియర్ నాయకులు సుధాకర్ వివిధ గ్రామాల సర్పంచులు శంకర్ నాయక్, పావని జయరామ్, ముప్పిడి లక్ష్మీ విజయ ప్రతాప్, అనిత మంగనియ, పిఎసిఎస్ డైరెక్టర్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులుగా బుడాన్



నవతెలంగాణ-గార్ల

ఇటివల మానుకోట జిల్లా కేంద్రంలో జరిగిన టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా ద్వితీయ మహాసభల్లో జిల్లా ఉపాధ్యక్షులుగా మండలానికి చెందిన షేక్ బుడాన్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కోశాధికారిగా గండి సీతారాములు, జిల్లా సహాయ కార్యదర్శిగా రావూరి ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ సభ్యునిగా తోడేటి రాములను జాతీయ కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణా రెడ్డి, డి.శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు జి.మధు,రాంనారాయణల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నిక చేసిన యూనియన్ జాతీయ, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నిక పట్ల మండల ప్రెస్ క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

నిరుద్యోగి ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే కారణం

పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

నిరుద్యోగి ఆత్మహత్యకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు మండలంలోనిఅమ్మాపురం గ్రామ శివారు బొత్తల తండాకు చెందిన గుగులోత్ రాజకుమార్ ఆత్మహత్య చేసుకున్న కుటుంబాన్ని మంగళవారం పరా మర్శించారు.రాజకుమార్ పార్థివ దేహంపై పూలమాలవేసి నివాళులర్పించి పదివేల రూపాయల సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రాజకుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని మృతుడి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి 25 లక్షల పరిహారాన్ని తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిరుద్యోగుల పాలిట శాపంగా తయారైందని, నిరుద్యోగ భృతి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ మభ్యపెడుతుందని విమర్శించారు. రాజకుమార్ కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా ఉంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

జెండా ఆవిష్కరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భారతదేశ 77వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముంజాల రవీందర్ గౌడ్, గ్రంథ పాలకులు తుడుం చంద్ర మౌళి, శారద, సిబ్బంది రవీందర్, సాంబయ్య, రాకేష్ మరియు ముత్తు, మొగిలి పాల్గొన్నారు.



గిరిజనాభివృద్ధే ఐటీడీఏ లక్ష్యం : ఐటీడీఏ పీఓ అంకిత్

ఏటూర్‌నాగారం ఐటీడీఏ పీఓ అంకిత్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

గిరిజనగుడాల్లో ప్రత్యేక సంస్కృతి సంప్రదాయాలతో జీవనాన్ని కొనసాగిస్తున్న గిరిజన తెగలను విద్య వైద్య రంగాలలో అభివద్ధికి కషి చేస్తూ ఆరోగ్య సంరక్షణ చర్యలను విస్తతపరిచి వారి జీవన ప్రమాణాలను పెంచేందుకు ఐటిడిఏ లక్ష్యంగా ఎంచుకొని కృషి చేస్తున్నదని ఐటీడీఏ పిఓ అంకిత్ తెలిపారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఐటీడీఏ కార్యాలయంలో మంగళవారం జాతీయ జెండా ఏర్పాటు చేశారు. స్కౌట్ విద్యార్థులు గౌరవ వందనంతో పిఓను వేదిక వద్దకు స్వాగతించగా పోలీస్ బందం పరేడ్ నిర్వహించారు. అనంతరం పీవో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయా పాఠశాలల నుండి వచ్చిన ఉపాధ్యాయులు, విద్యార్థులకు, ప్రజాప్రతినిధులకు పీఓ సందేశాన్ని ఇచ్చారు. ఇటీవల భారీ వరదల సమయంలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి క్షేత్రస్థాయిలో లోతట్టు ప్రాంతాల్లో పర్యటించడం జరిగిందన్నారు. రూ. 27 లక్షలు విలువైన నిత్యవసర వస్తువులను వరద బాధిత గ్రామాలైన ఎలిసెట్టిపెల్లి, కొండాయి ,మల్యాల ,కాల్వపల్లి, మేడారం గ్రామాల్లోని వరద బాధితులందరికీ అందించామన్నారు. వరదల కారణంగా నష్టపోయిన



గిరిజన కుటుంబాలకు తక్షణ సహాయం కింద ట్రైబల్ రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా 300 మందికి దాదాపు రూ. 21 లక్షలు ఇవ్వడం జరిగిందన్నారు. వర్షాకాలం పూర్తిగా తగ్గేవరకు ముంపు ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయించి వారికి మెరుగైన వైద్యం అందించామన్నారు. శానిటేషన్, క్లోరినేషన్‌పై ప్రత్యేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి రెండేండ్లకు గాను తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో 2024లో నిర్వహించే సమ్మక్క సారలమ్మ మహా జాతరకు 21 శాఖల ద్వారా జరిగే అభివద్ధి పనులను అంచనావేసి రూ.75 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. 2022-23 విద్యా సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి గిరిజన పాఠశాలలు కళాశాలల్లో బాలురు 11,859, బాలికలు 11,733 మంది



విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. కాగా 26 గురుకుల విద్యాసంస్థల్లో10,528 మంది గిరిజన విద్యార్థిని విద్యార్థులు చదువుకుంటున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గిరిజనులు ,ఇతరుల మూత్రపిండాల వ్యాధిగ్రస్తులకు మెరుగైన డయాలసిస్ అందించడానికి తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. ఇంజినీరింగ్ విభాగం, ట్రైకార్ ,ఎమ్మెస్ఎంఇ శిక్షణ విభాగం, గిరిజన మత్స్య పారిశ్రామిక సొసైటీల ఏర్పాటు, అర్హత కలిగిన అభ్యర్థులకు శిక్షణ కార్యక్రమాలు, ప్రకతి వ్యవసాయం, గిరి వికాసం, గిరిజన సహాయనిధి అటవీ హక్కుల చట్టం, పోడు భూములు, గిరిజన సహకార సంస్థ ద్వారా అడవి ఉత్పత్తుల సేకరణ, పెట్రోల్ బంకుల ఏర్పాటు ఇలా ఎన్నో కార్యక్రమాలను ఏర్పాటు చేయించి ఐటిడిఏ



ద్వారా గిరిజనులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయా పాఠశాల నుండి వచ్చిన గిరిజన విద్యార్థులు సంస్కృతిక నాట్యాలు, ఆటపాటలతో అలరించారు. అనంతరం వరద బాధితులకు అండగా నిలబడి సేవలు అందించిన అధికారుల అందరికీ అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపిఓ వసంతరావు, ఏఓ దామోదర స్వామి, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారి హేమలత, విద్యా విభాగం డిప్యూటీ డైరెక్టర్ పోచం, ఏటిడిఓ దేశిరామ్, జీసిసి డిఎం ప్రతాప్, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీధర్, పీసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, వ్యవసాయ శాఖ ఏవో వేణు, ఆయా శాఖల అధికారులతోపాటు ప్రజా ప్రతినిధులు, జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి, ఉపాధ్యాయులు,ట్రైటీడీఏ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా...

నవతెలంగాణ - ములుగు

77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శాసనమండలి విప్ ఎమ్మెస్ ప్రభాకర్ రావు, జిల్లా న్యాయస్థాన సముదాయంలో జిల్లా న్యాయమూర్తి పివిపి లలితా శివజ్యోతి, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గౌష్ ఆలం, జిల్లా పరిషత్ కార్యాల యంలో జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సీతక్క జాతీయ జెండాను ఎగరవేశారు. అదేవిధంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ జగదీశ్వర్, ఆర్డీవో సత్యనారాయణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, డిఆర్డిఓ నాగ పద్మజ, డిడబ్ల్యువో ఈపి ప్రేమలత, డీఈవో పాణి ని, డిఎవో గౌస్ హైదర్, డీఎఫ్ఓ జాదవ్, తాహసిల్దార్ విజయభాస్కర్, ఎంపీపీ గండ్ర కోట శ్రీదేవి సుధీర్ ల తో పాటు వివిధ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు.

మల్హర్‌రావు : మల్హర్‌రావు మండల పరిషత్ కార్యక్రమంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శ్రీనివాస్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ ప్రకాష్ రావు, కొయ్యూర్ పోలిస్ స్టేషన్‌లో ఏఎస్ఐ కుమారస్వామి, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ దేవరాజ్, కొయ్యూర్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ కిరణ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి రాజు, పశు వైద్యశాలలో వైద్యాధికారి జగపతిరావు,వ్యవసాయ కార్యాలయంలో ఏఓ మహేష్ ఆయా గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు,ప్రభుత్వ, ప్రయివేటుపాఠశాలలు,అంగన్ వాడిలు, నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, వివిధ రాజకీయ పార్టీలు,అంబేద్కర్, కుల సంఘాల ఆధ్వర్యంలో మువ్వెన్నెల జెండాను ఆవిష్కరించారు. జెడ్పిటిసి కోమల, ఎంపిడిఓ నరసింహమూర్తి, ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

గణపురం : గణపురం మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో సీఈ సిద్దయ్య లాంగ్ బాల్ ప్రాజెక్టులో పీఓ రాజశేఖర్, తహసీల్దార్ సతీష్ కుమార్, ఎంపీపీ రజిత, ఎస్సై సాంబమూర్తి, సర్పంచులు దేవేందర్ గౌడ్ నడిపెల్లి మధుసూదన్‌రావు, పొట్ల నగేష్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు లక్ష్మీనరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, బీజేపీ మండల అధ్యక్షుడు సాంబయ్య, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు తిక్క సంపత్, ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు కూతురు రమణ జెండా ఆవిష్కరించారు. కన్నెబోయిన కుమార్ యాదవ్, ఏవో ఐలయ్య , ఎంపీటీసీ శివశంకర్ గౌడ్ నాయకులు మోతే కర్నాకర్ రెడ్డి, గుర్రం తిరుపతి. కట్ల శంకర్, బోయిని సాంబయ్య, హఫీజ్, వాజీద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



ఎంజీఎం హైస్కూల్ లో

మండలంలోని చెల్పూర్ గ్రామంలోని ఎంజీఎం హైస్కూల్‌లో మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ప్రతి విషయాన్ని నేర్చుకోవాలని సూచించారు. సమాజం పట్ల సహదయ సద్భావన కలిగి ఉండాలన్నారు. డైరెక్టర్స్ గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి,సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రాణి బాయ్, తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కష్ణ, పోలిస్‌స్టేషన్‌లో సిఐ కిరణ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శ్రీపతి బాబు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ తిరుపతి రెడ్డి, సామాజిక ఆస్పత్రిలో సూపరింటెండెంట్ చంద్రశేఖర్, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా కార్యాలయాల అధికారులు జాతీయ జెండా ఎగరవేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్బర్ ఖాన్, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు,ప్రెస్ క్లబ్‌లో అధ్యక్షుడు లచ్చయ్య యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు శ్రీమన్నారాయణ జాతీయ జెండా ఎగరవేశారు. వ్యవసాయ కార్యాలయంలో ఏడి శ్రీనివాసరాజు, గుడ్ మార్నింగ్ పాఠశాలలో ఎంఎంశశి గ్రీన్ వుడ్ పాఠశాలలో చీరల శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు పాల్గొన్నారు

కాళేశ్వరం దేవస్థానం ప్రాంగణంలో

మహాదేవపూర్ మండల పరిధి కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ మహేష్, సర్పంచ్, ఎంపీటీసీ, ధర్మకర్తలు, నాయకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో...









మహదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో స్వాతంత్ర్య దినోత్సవంను సర్పంచ్ శ్రీపతిబాపు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య వీరుల త్యాగ ఫలితమే గ్రామ వికాసమని అన్నారు. ప్రజల భాగస్వామ్యం, సమిష్టి కషితో ఆదర్శ గ్రామం చేయాలన్న కల నెరవేరుతుందని అన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, కాళేశ్వరం దేవస్థానం ఛైర్మెన్ లింగంపల్లి శ్రీనివాస్‌రావు, కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పెండ్యాల మమత, వ్యవసాయ సహకార సంఘం ఛైర్మెన్ చల్ల తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ సల్మాన్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

బొమ్మపూర్ జీపీ కార్యాలయంలో...

మహాదేవపూర్ మండలంలోని బొమ్మపూర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ ఓడేటి పద్మ రవీందర్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులు అర్పించారు. వైస్ ఎంపీపీ బడంపుష్పలత లక్ష్మారెడ్డి, కార్యదర్శి దారకొండ రాజు, వార్డు మెంబర్లు పుప్పిరెడ్డి మదు, తగరం దేవేందర్,వెంకటమ్మ , ఎంపీహెచ్ఎస్ ప్రధానో ఉపాధ్యాయులు శంకరయ్య ,అంగన్వాడి టీచర్ శ్రీలత,యుపియస్ టిచర్ లావణ్యస్వర్ణలత మనోజ్ గారు, ఫీల్డు అసిస్టెంట్ అజ్మత్ గ,మాహదేవపూర్ మండల ఆర్ఎంపీ, పీఎంపీ అధ్యక్షులు సింగిరెడ్డి రమేష్ రెడ్డి, ఒడేటి బాల్ రెడ్డి ,వెన్నపురెడ్డి రాంరెడ్డి ,పుప్పిరెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మండల పరిషత్ కార్యాలయంలో...

స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండల ప్రజాపరిషత్ కార్యాలయం మహాదేవపూర్ ఆవరణలో మండల పరిషత్ అధ్యక్షులు రాణి బాయి రామారావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్, ఎంపీ ఓ ప్రసాద్, కార్యాలయ పర్యవేక్షకులు శ్రీధర్ బాబు, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్ళ పల్లి : మండలకేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాణి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ సుజాత సంజీవరెడ్డి, పోలిస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీధర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ నాగరాణి, ఐకెపి కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు మంజుల, పీఏసీఎస్‌లో చైర్మన్ నరసింగరావు, ఆయా పార్టీ కార్యాలయాల్లో వివిధ పార్టీల మండల అధ్యక్షులు, ఎంజేపీ పాఠశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, మోడల్ స్కూల్‌లో హైమావతి, కెజిబివి లో శైలజ, వెటర్నరీ హాస్పిటల్ లో డాక్టర్ శ్రీరాంనాయక్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

వేడుకల్లో పాల్గొన్న మొట్లపల్లి ఎన్సీసి విద్యార్థులు

జిల్లా కేంద్రంలో జరిగిన77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మండలంలోని మొట్లపల్లి ఎన్సీసి విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబర్చినట్లు ఎన్సీసి ఆఫీసర్ గుండెల్లి రాజయ్య తెలిపారు. డిఈఓ ఆదేశాల మేరకు పదవ తెలంగాణ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ అజయ్ నందన్ అనుమతితో జిల్లా కేంద్రంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని పరేడ్ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, డీఈఓ రాంకుమార్, సిఎంఓ కిషన్‌రావు, లక్ష్మణ్ కలిసి ఎన్సీసి విద్యార్థులను, వారికి శిక్షణ అందించిన ఎన్సీసి ఆఫీసర్ గుండెల్లి రాజయ్యను అభినందించారు.









చిట్యాల : మండల కేంద్రంలో మండల తహసీల్దార్ కార్యాలయాలంలో తహసీల్దార్ సుమన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ వేణుచందర్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ దావు వినోద వీరారెడ్డి, చిట్యాల గ్రామపంచాయతీలో సర్పంచ్ పూర్ణచందర్రావు, ప్రెస్ కార్యాలయంలో ప్రెస్ అధ్యక్షులు కటుకూరు మొగిలి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అరెపల్లి మల్లయ్య, కాంగ్రెస్ నాయకులు గూట్ల తిరుపతి, బీజేపీ నాయకులు బుర్ర వెంకటేష్ గౌడ్ మువ్వన్నెల జెండా ఆవిష్కరించారు.

తాడ్వాయి : మండల కేంద్రంలో తహసిల్దార్ తోట రవీందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ గొంది వాణిశ్రీ, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ పులి సంపత్ గౌడ్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయశాఖ అధికారి పోరిక జైసింగ్, సీడీపీఓ కార్యాలయంలో సీడీపీఓ మల్లీశ్వరి, తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ రణధీర్, మండల విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈఓ యాప సాంబయ్య, ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం పద్మ, తాడ్వాయి అడవి శాఖలో టెరిటోరియల్ రేంజ్ లో ఎఫ్ఆర్ఓ కోట సత్తయ్య, వన్యప్రాణి విభాగం ఎఫ్ఆర్ఓ చౌకతలి, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ జాతీయ జెండా ఎగరవేశారు. అన్ని పాఠశాలల్లో నీ ప్రధానోపాధ్యాయులు, ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎంలు, 18 గ్రామ పంచాయతీలలో సర్పంచులు, అంబేద్కర్ యువజన సంఘాలు, బాబు జగ్జీవన్ రామ్ యూత్ అధ్యక్షులు జెండాలను ఎగరవేశారు. ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, డిప్యూటీ తాసిల్దార్ సురేష్, మండల రెవెన్యూ ఆఫీసర్లు సాంబయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : ఎందరో స్వతంత్ర పోరాట యోధులు మహనీయుల త్యాగఫలమే ఈ స్వతంత్ర దినోత్సవం అని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 77 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాసరెడ్డి జండా ఆవిష్కరించారు. ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎంపీటీసీలు, సర్పంచులు, ఉపసర్పంచులు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లేయులు పాలన నుండి విముక్తి కలిగిన రోజు

తెల్ల దొరల పరిపాలన నుండి భారతదేశానికి విముక్తి కలిగిన రోజునే స్వతంత్ర దినోత్సవం గా జరుపుకుంటున్నామని తాసిల్దార్ అల్లం రాజకుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ అల్లం రాజకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పస్రా పోలీస్ స్టేషన్ పోలీసులు చేసిన పరేడ్ స్థానికులను ఆకట్టుకుంది. .











కాటారం : కాటారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగరాజు, పోలీస్ స్టేషన్‌లో, సింగిల్ విండో కార్యాలయంలో వైస్ చైర్మన్ దబ్బెట స్వామి, వర్తక సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు కలికోట శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి, బిజెపి మండలాధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, బీఎస్పీ మంథని నియోజకవర్గం ఇంచార్జ్ కందుగుల రాజన్న, వివిధ పార్టీల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగరవేశారు.

వాజేడు : రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్ శ్రీనివాసరావు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సీఈవో సోమ సత్యనారాయణ, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ శ్యామల శారద, మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర రావు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు చిత్రికరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాలు స్వీకరించి జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. ఎంపీపీ శ్యామల శారద, జడ్పీటీసీ తల్లడి పుష్పలత, విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ విజయ, ఆర్ఐ రాజు,తదితరులు పాల్గొన్నారు.

రేగొండ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మి రవి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అంకం రాజేందర్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ విజన్ రావు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు నరసయ్య, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి, రేగొండ మండల కేంద్రంలో సర్పంచ్ నిషిద్ధ రెడ్డి, కృషి వికాస్ యూత్ క్లబ్ లో అధ్యక్షులు ఇమ్రాన్ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో సురేందర్ గౌడ్ పిఎస్ఎస్ వైస్ చైర్మన్ పాపిరెడ్డి టౌన్ అధ్యక్షులు బిక్షపతి, స్థానిక ఎంపిటిసి సుమలత బిక్షపతి,నాయకులు శంకర్ ప్రతాప్ రెడ్డి శ్రీధర్ గౌడ్, లింగారెడ్డి రాజేశ్వరరావు రజినీకాంత్ ప్రశాంత్ రావు, నరేష్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : మండల కేంద్రంలోని పలు కార్యాలయాలతో పాటుగా మండలంలోని అన్ని గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో, మంగళవారం 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ మంజుల, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ గట్ల సుధాకర్ జాతీయ జెండా ఎగురవేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



జెండావిష్కరించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. పీసీసీ సభ్యులు చల్లూరు మధు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, ఐ ఎన్ టి యు సి పసునూటి రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి అజ్మీర జంపన్న, జిల్లా ఉపాధ్యక్షులు గద్దె సమ్మిరెడ్డి, కుంభం స్వప్న రెడ్డి, దేవేందర్ రెడ్డి, మహేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్,రూరల్ అధ్యక్షులు సుంకరి రామచంద్రయ్య, పట్టణ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పుప్పాల రాజేందర్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా చైర్మన్ వంశవర్ధన్ రావు పట్టణ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ ఎ సి ఐ నాయకులు, ఐ ఎన్ టి యు సి తదితర నాయకులు పాల్గొన్నారు.



జెండావిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకట రాణిసిద్దు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, మున్సిపల్ ఫోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



జెండావిష్కరించిన అంబేద్కర్ యువజన సంఘం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం భూపాలపల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షుడు రత్నం అశోక్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు సుమన్, కళ్యాణ్, హరికష్ణ , బద్రి, రాజ్ కుమార్, మోహన్, రంజిత్, వినయ్ మరియు యువజన సంఘం సలహాదారులు కన్నూరి కుమారస్వామి, రత్నం రవి, సంపత్ ,ఓంకార్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



అమృత్ సరోవర్ జలాశయం వద్ద

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో ఆదివాసీ పిల్ల కొమ్ములోని అమృత్ సరోవరం జలాశయం వద్ద ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సర్పంచ్ శ్రీపతిబాపు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆదివాసీ నాయకపోడు గిరిజనుల జీవనాధారమైన పిల్ల కొమ్ములో జెండా ఎగురవేయడం ఆదివాసీ అస్తిత్వానికి నిదర్శనమని సర్పంచ్ అన్నారు. రాష్ట్రంలో ఆదివాసీ గిరిజనుల అభివృద్ధికి కొమరంభీం పోరాటమే స్పూర్తిగా నిలుస్తుందని అన్నారు. గిరిజన వికాసమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి,అమలులో అగ్రగామి రాష్ట్రంగా తెలంగాణ వర్ధిల్లుతుందని అన్నారు. నీటిపారుదల జలవనరుల అభివద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులతో, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెరువుల అభివృద్ధికి చేపట్టిన మిషన్ కాకతీయ తరహా లోనే అమత్ సరోవర్ జలాశయాలు నిర్మించడం జరిగిందని అన్నారు. జాతీయ సంస్థ నీతి ఆయోగ్ తో ప్రశంసలు పొందిన మిషన్ కాకతీయ స్పూర్తితో దేశవ్యాప్తంగా చెరువులఅభివద్ధికి చేపట్టిన పథకమే అమత్ సరోవర్ అన్నారు. ఆదివాసీలు మరింత అభివృద్ధి చెందడానికి అమృత్ సరోవర్ జలాశయం దోహదపడుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్,వార్డు సభ్యులు సిరంగి రవీందర్, కడార్ల శంకర్, భరాస మండల అధ్యక్షులు అలీం ఖాన్,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ వెన్నంపల్లి మహేష్,ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవలిక,నాయకపోడు గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ములుగు జిల్లా అధికారులకు ఉత్తమ అవార్డులు

నవతెలంగాణ - ములుగు

77వ స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా మంగళవారం హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా మంగళవారం ములుగు జిల్లా అధికారులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డులు,ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

ప్రభుత్వ ఉద్యో గులు పాయం వీనయ్య (ఎస్టీటి, గిరిజన సంక్షేమం)

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం కొండాయ్ గ్రామంలో వరదల్లో చిక్కుకున్న పాఠశాల విద్యార్థులను రక్షిం చారు. అతని సేవలను గుర్తించి ఉత్తమ అధికారిగా గుర్తించి ప్రశంస పత్రం అందించారు.

సంజీవ్ రావు (పంచాయతీ సెక్రటరీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ)

జిల్లాలోని ముత్యాలధార జలపాతం లో చిక్కుకున్న 80 మంది యాత్రికులను రక్షించడంలో సమన్వయం



కనబరిచారు.

ప్రసన్న రాణి(జెడ్పీ సీఈఓ, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ)

కొండాయ్ గ్రామంలో వరదల్లో చిక్కు కున్న గర్భిణులను క్షేమంగా తరలించ డంతో పాటు, వాయుమార్గం ద్వారా చేప ట్టిన ఆహారపంపిణీని జాగ్రత్తగా పర్యవేక్షిం చారు.

జి రాంబాబు (అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్)

మేడారంలో వరదల్లో చిక్కుకున్న 19 మందిని తన





టీమ్ తో పాటు రక్షించారు.

కె శ్రీకాంత్ (పోలీస్ కానిస్టేబుల్, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ స్పెషల్ పార్టీ)





తన టీమ్‌తో కలిసి మేడారం వరదల్లో చిక్కుకున్న 19 మందిని రక్షించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.



అధికారులకు ఉత్తమ సేవా అవార్డులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదలు ఉప్పొంగిన విషయం తెలిసిందే. వరదల్లో చిక్కుకున్న మండలంలోని పివినగర్ కు చెందిన ఇద్దరు బాధితులను ధైర్య సహసాలతో కాపాడిన కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్‌కు స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా స్పెషల్ అవార్డు అందజేశారు. వరద బాధితులకు సేవలందించిన, దశాబ్ది ఉత్సవాలను నిర్వహించిన మండలంలోని కొండంపేట,వళ్లెంకుంట,తాడిచెర్ల పంచాయతీ కార్యదర్శులు కె.కుమారస్వామి, కె.నరేష్, జె.శేఖర్ లకు పంచాయితీ రాజ్ శాఖ విభాగం నుంచి ఉత్తమ అవార్డులు, ప్రశంస పత్రాలు ఎమ్మెల్సీ పళ్ళ రాజేశ్వర్ రెడ్డి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి,డిపిఓ ఆశాలత చేతులమీదుగా మంగళవారం జిల్లా కేంద్రంలో అందజేశారు.



ఉత్తమ అధికారులకు దక్కిన అరుదైన గౌరవం

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

ప్రభుత్వ శాఖలలో ఉత్తమ ప్రతిభ కనబరచి సేవలందించిన అధికారులకు మంగళవారం జిల్లా కేంద్రంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భం గా జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో అరుదైన గౌరవం దక్కింది. స్థానిక ఎస్సై శ్రీధర్, కానిస్టేబుల్స్ సారంగపాణి, శంకర్,ఎంపిడిఓ ఆఫీసులో సూపరిం టెండెంట్ సత్యనారాయణ, అంకుషాపురం జీపి కార్యదర్శి సుమత, మొగుళ్ళ పల్లి జీపి కార్యదర్శి నరేష్,పర్లపల్లి జీపి కార్యదర్శి నాగార్జున, విద్యుత్ శాఖలో ఫోర్ మెన్ గా పని చేస్తున్న యాదగిరిలకు ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర రమణారెడ్డి, కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ కరుణాకర్ చేతుల మీదుగా అవార్డులు,ప్రశంసా పత్రాలు అందుకున్నారు.



ముత్తయ్యకు ఉత్తమ ఉద్యోగి అవార్డు

నవతెలంగాణ- తాడ్వాయి

మండలంలోని కాటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ (మెల్)గా ఉత్తమ సేవలందించిన మొగిలిపల్లి ముత్తయ్య అనే హెల్త్ అసిస్టెంట్ కు మంగళవారం ఐటీడీఏ పీవో అంకిత్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి అవార్డు అందుకున్నారు. మొగిలి పెళ్లి ముత్తయ్య సమయపాలన పాటిస్తూ నిరంతరం ఉద్యోగ ధర్మంగా విధులు నిర్వహిస్తున్నందున ప్రభుత్వం గుర్తించి పిఓ చేతుల మీదుగా అందించినందుకు వైద్య ఉద్యోగ సంఘాలు, ఆదివాసి సంఘాలు,తుడుందెబ్బ సంఘాలు ప్రశంసించాయి.



మండలంలోని ఉత్తమ అధికారులు వీరే

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోనిపోలీస్ ఇతర అధికారులు ఉత్తమ సేవలు అందించినం దుకు మంగళవారం జిల్లా కేంద్రంలో రైతుబంధు రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పీ కరుణాకర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మహాదేవపూర్ సిఐ టి కిరణ్, మహదేవపూర్, కాళేశ్వరం ఎస్ఐలు ఎం రాజ్ కుమార్, సల్ల రాజు, లక్ష్మణరావు, కానిస్టేబుళ్ల బాల్ సింగ్ విజయ్, బొమ్మ పూర్ పంచాయతీ సెక్రెటరీ రాజు పాల్గొన్నారు.



తాసిల్దార్ వీరస్వామికి ఉత్తమ సేవా అవార్డు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ఏటూరు నాగారం తాసిల్దార్ వీరస్వామికి మంగళవారం ఉత్తమ సేవా అవార్డు లభించింది. వరదల సమయంలో కొండాయి, దొడ్ల మల్యాల తదితర ప్రాంతాల నుండి మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు వరద బాధితులు తరలివచ్చారు. ఆ సమయంలో తాసిల్దార్ బాధితులందరికీ ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వారికి అన్ని ఏర్పాట్లు చేశారు. తిరిగి గ్రామాల్లోకి వెళ్లేంతవరకు ప్రతిరోజు బాధితులను గమనిస్తూ వారికి అండగా ఉన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో స్వాతంత్ర వేడుకల సందర్భంగా ప్రభుత్వ విప్ ప్రభాకర్ రావు చేతుల మీదుగా తాసిల్దార్‌కు ఉత్తమ సేవా అవార్డును అందించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ తాసిల్దారును అభినందించారు.

శ్రమకు దక్కిన ఫలితమే ఉత్తమ ఉద్యోగ పురస్కారం

పీసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్

నవతెలంగాణ-ఏటూర్‌నాగారం ఐటిడిఏ

గిరిజన గుడాల్లో గిరిజనులను ఏకం చేసి వారికి చట్టాలపై అవగాహన కల్పించి వారిని ఆర్థిక పురోగతి వైపు మళ్ళించడంలో చేసిన కృషిని గుర్తించి ఉత్తమ ఉద్యోగ పురస్కారం అందించినందుకు పీసా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ ఐటీడీఏ పీఓకు కృతజ్ఞతలు తెలిపారు. 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా పిఓ అంకిత్ పీసా కోఆర్డినేటర్ గా కొనసాగుతున్న కొమరం ప్రభాకర్‌కు మంగళ వారం ఉత్తమ ఉద్యోగ పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి మూడు ఏజెన్సీ జిల్లాలు అయిన ములుగు ,వరంగల్, మహబూబాబాద్ లలో 215 గ్రామపంచా యతీలలో 463 పైగా



గ్రామసభలు నిర్వహించి పీసా చట్టాన్ని గిరిజనుల్లోకి విస్తతంగా తీసుకువెళ్లి ఆదివాసి గిరిజనులకు చట్టాలపై పూర్తిగా అవగాహన కల్పించా మన్నారు. గిరిజన గ్రామాల్లో పోడు భూములలో ఫారెస్ట్ అధికారులు కందకాలు తీస్తున్న సమయంలో ప్రజలతో కలిసి అడ్డుకున్నామని చెప్పారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇసుక తవ్వకాల ద్వారా ఆదివాసి గిరిజన ప్రజలకు ఆర్థిక ఆదాయాన్ని అందించ డంలో కృషి చేశానన్నారు. అటవీ హక్కుల చట్టం పరి రక్షణకు హక్కు పత్రాల సాధనకు అనేక గ్రామసభలు నిర్వహించి ఆదివాసి ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేశానన్నారు. మేడారం జాతర ప్రాంతంలో స్థానిక గిరిజనలు భూములు కోల్పోయే సమయంలో 1996లో ప్రవేశపెట్టిన పీసా చట్టాన్ని గిరిజన్లోకి తీసుకెళ్లి గ్రామ సభలు నిర్వహించి అట్టి భూములను స్థానికులకు దక్కే విధంగా చూశామన్నారు. ఇకముందు కూడా గిరిజనుల కోసం ప్రవేశపెట్టబడిన పథకాలను వారికి అర్థమయ్యే రీతిలో ప్రజల్లోకి తీసుకెళ్తానని ప్రభాకర్ తెలిపారు. ఉత్తమ అవార్డు లభించినందుకు అధికారులకు , గిరిజనులకు ఆయన కతజ్ఞతలు తెలిపారు.



కోల్‌బెల్ట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం కోల్ బెల్ట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సింగరేణిలో నిర్వహించిన వేడుకలలో ఏరియా జనరల్ శ్రీనివాసరావు జీఎం కార్యాలయంలో జాతీయ పతాకావిష్కరణ గావించారు. అనంతరం సుభాష్ కాలనీ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి ఏరియాలో సింగరేణి సంస్థ కార్యకలాపాలు ప్రారంభించి 35 సంవత్సరాలు పూర్తిచేసుకుని అత్యంత త్వరితగతిన అభివద్ధి చెందిన ఏరియాగా గుర్తింపు పొందిందన్నారు. సింగరేణిలో రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఉత్పత్తిని సాధించడం జరుగుతుందని, భూపాలపల్లి ఏరియా గతంలో కంటే నష్టాలను పూడ్చుకోవడంలో కొంత మెరుగైందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఏరియాలో ఉద్యోగుల గైర్హాజర్ శాతం బాగా ఇబ్బందిగా ఉందని, కొత్తగా నియామకాలు పొందిన యువకులు విధులకు సరిగా హాజరు కావడం లేదని తద్వారా కుటుంబానికి, సంస్థకి నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, సంస్థ సిఎండి ఎం శ్రీధర్ ఆదేశాలు , సహాయ సహకారాలతో సింగరేణిలో ఎక్కడ లేని విధంగా ఏరియాలో మొట్టమొదటి సారిగా కార్మికులకు 994 డబుల్ బెడ్ రూమ్ క్వార్టర్లు రామప్ప కాలనీలో నిర్మించడం జరిగిందన్నారు. వాటిని మే నెలలో ఐటీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసుకున్నట్టు తెలిపారు. ఏరియాలో ఇప్పటివరకు 1165 మందికి కారుణ్య నియామక ఉత్తర్వులు అందించినట్టు చెప్పారు. వేడుకలలో 25 మంది యువకులకు కారుణ్య నియామక పత్రాలు అందించారు. సింగరేణి సేవా సమితి ద్వారా సింగరేణి కుటుంబీకులకు , సింగరేణి ప్రభావిత ప్రాంతాలకు, కుటుంబాలకు ఆర్థిక స్వావలంబనకు అనేక శిక్షణా కార్యక్రమాలు, సహాయ కార్యక్రమాలు చేపట్టినట్ట తెలిపారు. అనంతరం ఏరియాలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందించి సత్కరించారు. పట్టణంలోనే వివిధ పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థులు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు.



గురుకుల ఉద్యోగులకు పారిటీ స్కేల్స్ వర్తింపచేయాలి

నవతెలంగాణ-వేలేరు

రాష్ట్రంలోని వివిధ గురుకుల పాఠశాలలు, కళాశాలలో పనిచేస్తున్న బోధన సిబ్బందికి గతంలో మాదిరిగా పారిటీ స్కేల్స్ వర్తింపచేయాలని తెలంగాణ గురుకుల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ (టీజీపీఏ) ఆధ్వర్యంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డికి వినతిపత్రం అందచేశారు. ప్రభుత్వ విద్యాశాఖకు వర్తింపచేసే అన్ని జీవోలను గురుకుల సొసైటిలకు అమలు చేయాలన్నారు . కుటుంబాలకు దూరంగా సుదూర ప్రాంతాల్లో పనిచేసేవారికి కౌన్సెలింగ్ తో బదిలీలు చేపట్టాలని కోరారు. అన్ని గురుకుల సొసైటీ ఉద్యోగులకు ఏకరూప పే స్కెల్ లు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కళాశాలలో పనిచేసే ప్రిన్సిపాల్స్, లెక్చరర్స్ కి మాదిరిగా గురుకుల ప్రిన్సిపాల్స్ లెక్చరర్స్ కి గెజిటెడ్ హెూదా కల్పించాలన్నారు. మైనార్టీ సొసైటీ పాఠశాలలు, కాలేజీలలో కామన్ ఎంట్రన్స్ ద్వారా అడ్మిషన్లు నిర్వహించాలన్నారు. నిత్యం పనిభారంతో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు అనారోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని, వారికి క్యాష్ లెస్ ట్రీట్ మెంట్ సదుపాయం కల్పించాలని కోరారు. వినతిపత్రం ఇచ్చినవారిలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రౌతు అజయ్ కుమార్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ తనుగుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అవార్డు గ్రహీత కు సన్మానం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో గణపురం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బుల్లితెర నటుడు ఇంజపెల్లి శ్రీనివాస్ తెలుగు బుక్ ఆఫ్ ది రికార్డ్, ఇండియా బుక్ ఆఫ్ ది రికార్డ్, కార్మికుల సమస్యల కొరకు శ్రమ శక్తి అవార్డు అందుకున్నారు. మంగళవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా గణపురం మండల సచివాలయంలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్ర రెడ్డి ఎంపీటీసీ శివశంకర్ గౌడ్ సన్మానించారు గాంధీనగర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ ఈ అవార్డుల కు ఎంపికై బహుమతులు పొందడం గణపురం మండలానికి ఎంతో గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గణపురం మండల పార్టీ అధ్యక్షులు పోలుసాని లక్ష్మీనరసింహారావు,, బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ గుర్రం తిరుపతి గౌడ్, ఉప సర్పంచ్ పోతర్ల అశోక్ యాదవ్,మండల అధికార ప్రతినిధి మోతే కరుణాకర్ రెడ్డి, రత్నం రవి, బోయిని సాంబయ్య ముదిరాజ్, కట్ల శంకరయ్య, ఎండి హామీద్, తిక్క సంపత్, శనిగరపు రాజేందర్, చిలువేరు ఒధాకర్, మండల సోషల్ మీడియా కన్వీనర్ హఫీజ్, వాజిత్,రియాజ్ ,దూడపాక శ్రీనివాస్, కొలెపాక శంకర్ లు పాల్గొన్నారు



వరదలో సాహసించి ప్రాణాలు కాపాడిన శ్రీనివాస్‌కుసన్మానం

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాల్లో వరదల్లో పసర గ్రామానికి చెందిన ఈ శ్రీనివాస్ అత్యంత ధైర్య సాహసాలను కనబరిచి ఒక కుటుంబ సభ్యులను ప్రాణాలతో కాపాడే తీసుకురావడంతో 77వ స్వాతంత్ర దినోత్సవ సంద ర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ అల్లం రాజకుమార్ మాట్లాడుతూ శ్రీనివాస్ సాహసోపేతంగా వరద నీటిలో వెళ్లి వరదల్లో చిక్కుకున్న కుటుంబ సభ్యులను కాపాడే తీసుకురావడం అందరం హర్షించదగిన విషయం అన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం శ్రీనివాస్ ను సన్మానిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసరెడ్డి ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ లతోపాటు పలువురు ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయాల సిబ్బంది ఎంపీటీసీలు సర్పంచులు గ్రామ పెద్దలు ఉన్నారు.



జిమ్మ వరలక్ష్మికి ఉత్తమ సేవా అవార్డు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామ పంచాయితీ పరిధిలో డిఆర్డిఏ సేల్స్ డిపో నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న జిమ్మ వరలక్ష్మి మంగళవారం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ పీవో అంకిత్ చేతుల మీదుగా ఉత్తమ సేవ అవార్డు అందుకున్నారు. కాగా గ్రామానికి చెందిన మహిళ మరియు మాజీ సర్పంచ్ అయిన జిమ్మ వరలక్ష్మి స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా అవార్డు అందుకోవడంతో స్థానికులు విస్తతంగా శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి అవార్డులు ముందు ముందు మరెన్నో అందుకోవాలని గ్రామానికి మండలానికి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించి పెట్టాలని కోరుకుంటున్నట్లుగా సోషల్ మీడియాలో అభినందనలు తెలియజేశారు. పసర గ్రామ సర్పంచిగా ప్రజాసేవలో ముందున్న వరలక్ష్మి ప్రస్తుతం తాను నిర్వర్తిస్తున్న విధులలో కూడా చక్కగా రానిచ్చి ఉన్నతాధికారులతో అభినందనలు అవార్డులు అందుకోవడం గర్వించదగ్గ విషయమని పలువురు గ్రామస్తులు తెలుపుతున్నారు.



ఉత్తమ కార్మికునిగా రమేష్

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సింగరేణి సివిల్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్న గుండ రమేశ్ తన సేవలకు గాను ఉత్తమ కార్మికునిగా గుర్తింపు పొందారు. మంగళవారం సింగరేణిలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఏరియా జియం బళ్లారి శ్రీనివాసరావు చేతుల మీదుగా సత్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ ను సహచరులు, సింగరేణియులు అభినందించగా తాను హర్షం వ్యక్తం చేశారు.



ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా కల్తీ శ్రీనివాస్

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత పాఠశాల కర్లపల్లి ప్రధానోపాధ్యాయులు కల్తీ. శ్రీనివాస్ జిల్లా స్థాయి ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా స్వాతంత్ర దినోత్సవం నాడు ఐటిడిఏ పిఓ అంకిత్ చేతుల మీదుగా మంగళవారం అవార్డు అందుకున్నారు. ఉత్తమ ప్రధానోపాధ్యాయులు అవార్డు అందుకున్న కల్తీ శ్రీనివాస్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాల్గవ తరగతి ఉద్యోగులు శుభాకాంక్షలు తెలిపారు. కర్లపల్లి పాఠశాలలో నాల్గు సంవత్సరాలుగా వివిధ పాఠశాలల విద్యార్థులకు కోచింగ్ క్యాంపు నిర్వహించడం తో వందశాతం ఫలితాలు సాధించడంలో కృషి చేశారు. ఇందుకుగాను ఐటీడీఏ పీఓ అంకిత్ అవార్డు అందజేశారు.



మీనయ్యకు సీఎం చేతుల మీదుగా అవార్డు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం కొండాయి వరదల్లో గత నెల 27వ తేదీన మల్యాల(కొండాయి) ఆశ్రమ పాఠశాలలోని 40 మంది విద్యార్థులను మీనయ్య కాపాడారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాయం మీనయ్యకు హైదరాబాద్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సందర్భంగా సీఎం కేసీఆర్ అవార్డును మంగళవారం అందజేశారు. సీఎం మీనయ్యను అభినందించారు. దీంతో ఉద్యోగులు, ఉపాధ్యాయులు మీనయ్య సేవలను కొనియాడారు.



స.హ చట్టం ఆధ్వర్యంలో ఉత్తమ పురస్కారాలు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

సమాచార హక్కు చట్టం ఆధ్వర్యంలో ఉత్తమ పురస్కారాలను మండలంలోని మొట్లపల్లి జీపి కార్యదర్శి సుజాతకు, కానిస్టేబుల్ సారంగపాణికి స హ చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు మంగళవారం అందించారు. మొట్లపల్లి కార్యదర్శిగా సుజాత రైతులకు అందుబాటులో ఉంటూ, కేంద్రం, రాష్ట్రం నుండి వచ్చిన నిధులను గ్రామాభివద్ధికి వినియోగిస్తు అవినీతి లేకుండా నిస్వార్థంగా విధులు నిర్వహిస్తున్నందుకు ఆమెకు జిల్లా స్థాయి పంచాయతీ కార్యదర్శిగా ఘనంగా శాలువతో సత్కరించి మెమొంటో అందించారు.

సారంగపాణికి గాన కోకిల అవార్డు

మండలకేంద్రంలోని పోలిస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సారంగపాణికి గాన కోకిల అవార్డు అందజేశారు. 100 డయల్, గ్రామాల్లో సిసి కెమెరాల ఏర్పాటు, దాని వల్ల కలిగే లాభాలు, ,హెల్మెట్ లేని ప్రయాణం, చెడు వ్యసనాల వల్ల కలిగే నష్టాలు, పిల్లలపై తల్లిదండ్రుల బాధ్యత, ఆడపిల్లలను వేధిస్తే కలిగే అనర్థాలు తదితర అంశాలపై తన పాటలతో, ఆటలతో ప్రజలకు,యువకులకు అవగాహన కలిగించి చైతన్యం తీసుకురాడానికి చేసిన కృషిని గుర్తించి శాలువతో ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నరహరి పద్మ వెంకట్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి,ఎంపిటిసి కల్పన సుధాకర్ రెడ్డి సహ చట్టం మండల నాయకులు విజేందర్, కరుణాకర్, జీపి కార్యదర్శి శ్రీకాంత్,రచయితల సంఘం రాజేశం, ఉప సర్పంచ్ లు, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



అర్హులందరికీ 'గృహలక్ష్మి' : ఎంపీపీ రాజేశ్వరి

నవతెలంగాణ-పెద్దవంగర

మండలంలోని అర్హులైన పేదలందరికీ 'గృహలక్ష్మి' పథకం ద్వారా సొంత స్థలంలో ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. మూడు లక్షల ఆర్థిక సాయం అందిస్తుందని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 'గృహలక్ష్మి' దరఖాస్తులపై ఎంపీపీ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు గృహలక్ష్మి దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే అర్హులను ఎంపిక చేయాలన్నారు. పారదర్శకంగా అర్హుల జాబితాను రూపొందించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో మండలంలోని అర్హులందరికీ గహలక్ష్మి ద్వారా ఇండ్ల నిర్మాణానికి కషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ సత్యనారాయణ, ఆర్ఐ భూక్యా లష్కర్, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, అనురాధ, బీఆర్ఎస్ నాయకులు బానోత్ సోమన్న, ఎర్ర వెంకన్న, ఈరెంటి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ సోమన్న, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సిరి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని బాల్యతండా గ్రామానికి చెందిన అజ్మీర సిరి ఇటీవల మృతి చెందగా మంగళవారం వారి కుటుంబాన్ని సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను కలిసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సహాయం చేసి అండగా ఉంటామని, అనారోగ్యంతో అకాల మరణం పొందడం భాధాకరమని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చి మనోధైర్యం కోల్పోవద్దని ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అజ్మీర కుమార్, వస్రాం, నంద్యా, రమేష్, భారతమ్మ, చిలకమ్మ తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలి

గోపా సంఘం జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్

నవతెలంగాణ-నెల్లికుదురు



శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఆయన అడుగుజాడల్లో ముందుకు సాగాలని గౌడ గోపా సంఘం జిల్లా అధ్యక్షులు కుర్ర శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన రాజస్థాపకుడు ఆయన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న ఆశలను సాధనకు ప్రతి ఒక్కరు కంకణ బద్ధులై మన హక్కులను మనం కాపాడుకునే విధంగా గౌడ కులస్తుల ఏకతాటిపైకి వచ్చి గౌడ అభివృద్ధి కోసం కలిసికట్టుగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డివిజన్ అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్, స్థానిక ఉపసర్పంచ్ యాకన్న, మండల గోపా సంఘం నాయకులు గడ్డం యాలాద్రి, కృష్ణయ్య, ఉపేందర్, చంద్రమౌళి, విజయ్ కుమార్, గౌడ సంఘం నాయకులు బత్తిని నవీన్, చిర్రా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏసిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మట్టెవాడ

77వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గుండా ప్రభాకర్ గుప్త ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎసిపిఎస్ అధ్యక్షుడు ప్రబాకర్ గుప్త స్వతంత్ర సమరయోధులను స్మరించుకొని స్వతంత్ర సమరంలో పోరాడి ఆసువులు బాసిన వీరుల చరిత్రను పాఠశాల విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం చిన్నపిల్లలకు మిఠాయిలు పంచి స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గుండ రాము, యాంసాని విశ్వేశ్వర రావు, నార్ల బాలరాజు, బజ్జూరి శ్రవణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి : సీఐ సత్యనారాయణ

నవతెలంగాణ-తొర్రూరు



విద్యార్థులు ప్రాథమిక దశ నుండే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని సిఐ వై. సత్యనారాయణ అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ సంబరాలను పురస్కరించుకొని బాలికల భద్రత - చట్టాలు అనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో సీఐ మాట్లాడారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ పసునూరి వనజ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సీఐ మాట్లాడుతూ చట్టాలపై ప్రతీ ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని పేర్కొన్నారు. అపరిచిత వ్యక్తులు, పరిచయస్తులు, సామాజిక మాధ్యమాల్లో మెసేజ్‌లు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే నిర్భయంగా డయల్ 100కు ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు.మానవఅక్రమ రవాణా, పిల్లలపై లైంగిక దాడులను నివారించాలని తెలిపారు. మహిళలు, బాలికలకు రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ లక్ష్యమన్నారు.18 ఏళ్లలోపు బాల బాలికలకు చట్టం రక్షణ కల్పిస్తుందన్నారు.18ఏళ్లలోపు బాలికలకు వివాహం చేస్తే చట్ట రీత్యా నేరమని తెలిపారు. చదువుకునే వయసులో సోషల్ మీడియా, సెల్ ఫోనుకు దూరంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, స్టేటస్‌లో పెట్టుకోవద్దని, వాటిని సైబర్ నేరగాళ్లు మార్ఫింగ్ చేసి వేధింపులకు గురిచేసే అవకాశం ఉంటుందన్నారు.మార్కులు ప్రతిభకు కొలమానం కాదని, నైపుణ్యాలు పెంపొందించుకోవడం అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ శ్రీవిద్య ఆలూరి, మాజీ కోఆర్డినేటర్ శ్రీదేవి, ఉపాధ్యాయులు రేణుక, రజిని, జ్యోతి, జీనత్, మాధవి, సునీత,రూప,కరుణ, మేరీ, సౌమ్య,రుబీనా, ఫాతిమా, కోమాలు శ్రీ, ప్రవళిక, ఉమా, స్వప్న, స్నేహలత, స్వరూప, సరిత, అనిత, చంద్రకళ, ఆస్మా, సుమాశ్రీ పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

కాంగ్రెస్ మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్ అన్నారు. నెల్లికుదురు మండలంలోని శ్రీరామగిరి గ్రామ సర్పంచ్ డోనికేని జ్యోతి భర్త శ్రీనివాస్‌కి స్టంట్ వేయగా విషయం తెలుసుకున్న మాజీ కేంద్రమంత్రి వర్యులు పోరిక బలరాం నాయక్ మంగళవారం వారి సొంత గ్రామమైన శ్రీరామగిరిలోని ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే గ్రామానికి చెందిన గుర్రాల త్రిషాంత్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందగా వారికుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించి మీ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నీకుటుంబాన్ని ఆదుకునేందుకు నావంతు కృషి చేస్తానన్నారు. ఈ గ్రామాన్ని అభివృద్ధిపరిచేందుకు గ్రామ సర్పంచ్ భర్త శ్రీనివాస్ ఎంతో కృషి చేస్తున్నాడన్నారు. ఇలాంటి వ్యక్తి అనారోగ్యం పాలు కావడం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ఏదళ్ళ యాదవ్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనవత్ రాధ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, మాజీజడ్పీటీసీ హెచ్ వేంకటేశ్వర్లు, మాజీ మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ గంజి గోవర్ధన్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ నాయకురాలు సత్య మన హెూరమ్మ, విజయ, పీఏసీఎస్ డైరెక్టర్స్ మద్దెల సమ్మయ్య,బెల్లి నరసయ్య, ఆవుల వెంకన్న,నర్సింగ్ అశోక్, గొల్లపల్లి వెంకన్న, రామగిరి సుమన్, శ్రీశైలం, శీలం అశోక్, డోనికేని, నర్సింగ్ వెంకన్న, అనుముల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డోర్నకల్ గడ్డ బహుజనుల అడ్డా : పార్వతి రమేష్ నాయక్

నవతెలంగాణ-నరసింహులపేట



డోర్నకల్ గడ్డ బహుజనుల అడ్డా, డోర్నకల్ లో నీలి జండా ఎగరేస్తాం అని బహుజన్ సమాజ్ పార్టీ డోర్నకల్ నియోజకవర్గ మహిళ కన్వీనర్ గుగులోత్ పార్వతి రమేష్ నాయక్అన్నారు.మంగళవారం.మండల మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అసెంబ్లీ మరిపెడ మండలంలోని ఆనేపురం గ్రామంలో బిఎస్పీ ఆధ్వర్యంలో నూతన గద్దెపై జండా ఆవిష్కరణ బిఎస్పీ గ్రామ కన్వీనర్ చిత్రాల శిరీష ఆవిష్కరించారు.అనంతరం జరిగిన పార్టీ సమావేశానికి బిఎస్పీ డోర్నకల్ నియోజకవర్గ మహిళ కన్వీనర్ గుగులోత్ పార్వతి రమేష్ నాయక్, బిఎస్పీ జిల్లా కార్యదర్శి, డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరశురాములు ముఖ్య అతిధులుగా పాల్గొని వారు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గం వెలమ, రెడ్డి దొరల కబంధ హస్తల్లో రాజకీయం, పరిపాలన తమ చెప్పు, చేతల్లో పెట్టుకొని సంక్షేమ పథకాలను అడ్డుపెట్టుకొని సామాన్య,పేద,మధ్యతరగతి ప్రజలను అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంచుతున్నారన్నారు.పాలకులు వారి చేతిలో కీలుబొమ్మలుగామారి దొరలకు ఊడిగం చేస్తున్నారని బహుజనులు మహనీయుల స్ఫూర్తితో, బిఎస్పీ ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇచ్చిన ధైర్యంతో దొరల పార్టీలను, దొరల పార్టీల పాలకులకు తగిన గుణపాఠం చెప్పుటకు ప్రజలు సిద్ధమవుచున్నారని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీలు కలిసికట్టుగా బహుజన రాజ్యం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ మరిపెడ మండల అధ్యక్షులు జినక కృష్ణమూర్తి, మండల నాయకులు ఏడెల్లి అఖిల్, పోలేపంగు ప్రవీణ్ కుమార్, మండల మహిళ కన్వీనర్ జినక సువార్త కృష్ణమూర్తి, స్థానిక నాయకులు మంద మహేష్, ఉపేందర్, కోమిరే విజయ్, లింగ్యానాయక్, సూర్యానాయక్, వెంకటమ్మ, వీరమ్మ తదితరులు పాల్గొన్నారు.

బెస్ట్ సర్వీస్ ఓరియంటెడ్ డాక్టర్ అవార్డు అందుకున్న డాక్టర్ అజిత్ మహమ్మద్

నవతెలంగాణ-మట్టెవాడ



ఉత్తమ వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నందుకు గాను బెస్ట్ సర్వీస్ ఓరియంటెడ్ డాక్టర్ అవార్డును ప్రముఖ డయాబెటాలజిస్ట్, ఉస్మానియా ఆసుపత్రి అధినేత డాక్టర్ అజిత్ మహమ్మద్ ఎంపిక అయ్యారు. 77వ భారత స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా అజం జాహిమిల్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో విశిష్ట అతిథి శాసన మండలి వాయిస్ చైర్మన్ బండ ప్రకాష్, వరంగల్ సిపి ఏవి రంగనాథ్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా వైద్య సేవలు అందించిన ఉత్తమ వైద్యునిగా అవార్డును అందుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవార్డుతో వైద్యునిగా తన బాధ్యతను మరింతగా పెంచిందని అవార్డు అందించిన స్ఫూర్తితో రెట్టింపైన ఉత్సాహంతో పేదలకు వైద్య సేవలు అందిస్తానని డాక్టర్ అజిత్ ఈ సందర్భంగా తెలియజేశారు. అవార్డు అందించిన వారిలో జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు ఆరూరి రమేష్ నన్నపునేని నరేందర్ బిఆర్ఎస్ నాయకులు సాంబారి సమ్మరావులు ఉన్నారు.

దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్య్ర వేడుకలు

నవతెలంగాణ - మట్టెవాడ

దేశయిపేట రోడ్డు వర్తక సంఘం ఆధ్వర్యంలో 77వ భారత స్వతంత్ర దినోత్సవ వేడుకలను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. వర్తక సంఘంలోని సభ్యులు ప్రజలు జాతీయ పతాక ఆవిష్కరణలో పాల్గొని జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణాల నరేందర్, దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం అధ్యక్షులు ఆడెపు రవీందర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారతదేశ స్వతంత్రం కోసం పోరాడిన అమరవీరుల చరిత్రను భావితరాలు ఎప్పుడు స్మరించుకుంటూ ఉండాలని వారి పోరాటాల ఫలిత మే స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో వర్తక సంఘం కార్యదర్శి వీరరాఘవ, విజయభాస్కర్ రెడ్డి, కోశాధికారి శిరుప మదన్ కుమార్, ఉపాధ్యక్షులు మార్గం నాగరాజు, కనుగంటి అశోక్, గోరంటాల రవి, ప్రకాష్, తిరుమల రమేష్, నేరెళ్ల ప్రవీణ్, సత్యనారాయణ, కృష్ణ, ఇనుగాల ప్రభాకర్, రాజు, ప్రశాంత్, పూర్ణచందర్ పాల్గొన్నారు.



ప్రతిభావంతులైన విద్యార్థులకు పొన్నాల వెంకటలక్ష్మి ట్రస్ట్ ఆర్థిక సహాయం

నవతెలంగాణ-నడికూడ

ఎల్కతుర్తి మండలం కేశవపూర్ వాస్తవ్యులు పొన్నాల వెంకటలక్ష్మి ట్రస్ట్ చైర్మన్ వ్యవస్థాపకులు పొన్నాల రామయ్య ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థిని విద్యార్థులకి ప్రతి సంవత్సరం ఉపకార వేతనాలు అందచేయడం జరుగుతుంది. అందులో భాగంగా మంగళవారం నడికూడ మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామానికి చెందిన వైద్య విద్యార్థిని దోమ శ్రీనివాస్ కుమార్తె దోమ ప్రత్యూషకు రూ.10వేలు, మరో వైద్యవిద్యార్థిని బొట్ల స్వామి కుమార్తె బొట్ల సంజనకి రూ.10వేల చొప్పున అందజేశారు.



వికలాంగులకు బస్సు పాస్‌లు పంపిణీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

కోతుల నడుమ గ్రామంలో వికలాంగుల పాసులను పంపిణీ చేసిన హుజురాబాద్ డిపో మేనేజర్ పి అర్పిత, సర్పంచ్ రజిత దేవేందర్ రావు, ఉపసర్పంచ్ తిరుపతి రజని ఆధ్వర్యంలో గ్రామంలో ని ప్రజలందరూ, వికలాంగులు అందరూ కూడా గ్రామపంచాయతీ ఆవరణలో వికలాంగులకు,పాసుల పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హుజరాబాద్ డిపో మేనేజర్ పి.అర్పిత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సంబంధించినటువంటి, సంక్షేమ పథకములు ప్రజలకు అందుబాటులో ఉన్నటువంటి, బస్సు పాసుల వివరములు , వివాహ ది శుభకార్యములకు సంబంధించినటువంటి, బస్సుల బుకింగ్ గురించి ప్రజలందరికీ తెలిపారు.విలేజ్ బస్సు ఆఫీసర్ మీకు మీ గ్రామానికి సంబంధించినటువంటి బస్సు పాసులు, శుభకార్యములకు, విహారయాత్రలకు, బస్సుల బుకింగ్ కు సంబంధించినటువంటి ఏ సమాచారం అయినా మా విలేజ్ బస్ ఆఫీసర్ మీకు అందుబాటులో ఉండి మీకు సేవలను కొనసాగిస్తారని తెలియజేశారు.

ప్రపంచ దేశాలకు భారత్ ఒక దిక్సూచీ



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రపంచ దేశాలకు భారత్ ఒక దిక్సూచీ అని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి వాస్ స్వాతంత్ర్య దివస్ ప్రాముఖ్యతపై ప్రసంగించారు. ఆజాదీ కా అమత్ మహోత్సవం సందర్భంగా స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ (సాక్) నిర్వహించిన కార్యక్రమాలను హైలైట్ చేశారు. అతను భారతదేశచరిత్ర నుండి కొన్ని ముఖ్యమైన, ప్రామాణికమైన విషయాలను ఉటంకించారు. ముఖ్యంగా స్వాతంత్ర్యం కోసం తమ జీవితాలను త్యాగం చేసిన చారిత్రక స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకున్నారు. దేశ శ్రేయస్సు కోసం కృషి చేయడంలో కిట్స్ వరంగల్ యువ వర్ధమాన ఇంజనీర్లు కీలకపాత్ర పోషించాలని ఆయన సూచించారు. 2022-2023 విద్యా సంవత్సరానికి గాను 1100 పై చిలుకు మంది విద్యార్థులు ప్రఖ్యాత మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. పోటీతత్వ డిజిటల్ ప్రపంచానికి భారతదేశాన్ని సమాయత్తం చేసేందుకు మా ఇన్‌స్టిట్యూట్ అత్యంత ప్రొఫెషనల్, నిష్ణాతులైన ఇంజనీర్లను తయారు చేసే బాధ్యతను చేపట్టిందన్నారు. ఆజాదీ కా అమత్ మహోత్సవ్‌లో భాగంగా సాక్ ఆధ్వర్యంలో ఎండీఎఫ్, పీఎంసీ, లిటరరీ క్లబ్‌లు నిర్వహించిన పోస్టర్ డిజైనింగ్, వక్తత్వం, కవిత్వం, డిబేట్, ఫైన్ ఆర్ట్స్ గానం, విభిన్న నత్యాల పోటీలలో విజేతలను ప్రకటించి వారికి బహుమతులను అందజేశారు.

కిట్స్ వరంగల్ ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ డాక్టర్ ఎం.రణధీర్‌కుమార్, ఏ.వర్షిత్ కుమార్ నేతత్వంలో ఎన్‌సీసీ పెరేడ్ చేసి జాతీయ జెండాకు వందనం సమర్పించారు. దేశభక్తి పాటలతో, సంగీత వాయిద్యాలతో, డాన్స్‌లతో వేడుకను హరితాల ధ్వనులతో ముగించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పింగిళి రమేష్‌రెడ్డి, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ ఎం.రణధీర్‌కుమార్, ప్రొఫెసర్లు వి.శంకర్, ఎం.నర్సింహరావు, వి.రాజగోపాల్, పి.కామాక్షి, పి.నిరంజన్‌రెడ్డి, ఎల్.సుధీంరెడ్డి, వి.రామయ్య, కె.శ్రీధర్, డాక్టర్ డి.ప్రభాకరాచారి, విద్యార్థి నాయకులు, కళాకారులు ఆడెపు వర్షిత్, జైద్, మేజ్‌హర్, తేజ, దీపిక, జయంత్, తనుశ్రీ, జావెద్, త్రిష,శ్రీగౌరి, ప్రజ్ఞ, సంహిత్, 102 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

కాజీపేట : మండల పరిధిలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కాజీపేట 63వ డివిజన్ బాపూజీ నగర్ వాటర్ ట్యాంక్ విష్ణుపురి పలు సెంటర్లలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముల్కల రాజు, నర్సింగ్, నాగేష్, చిన్న, ఏతఊలు రామన్న, వెంకటేశ్వర్లు, వర్క్ ఇన్స్పెక్టర్ గోపి సాయి మహేందర్ సింగ్ రవి సానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

కాజీపేట గూడ్స్ ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు యూనియన్ అధ్యక్షులు చిలువేరు మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా మిట్టపల్లి రవీందర్ హాజరై జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో రాజు, సమ్మయ్య, మహేందర్, సంపత్, హరికష్ణ, రామ్ సింగ్, రియాజ్, రంజిత్ కుమార్, సోనీ తదితరులు పాల్గొన్నారు.

విష్ణుపురిలో...

63వ డివిజన్ పరిధిలోని కాజీపేట విష్ణుపురి ఏడవ బ్లాక్ నందు టిఆర్ఎస్ 63వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పిట్టల కళ్యాణ్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుక నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మిట్టపల్లి రవీందర్ హాజరై జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రంజిత్, మాజీ డివిజన్ అధ్యక్షుడు వినయ్, నాయకులు సోనీ, సర్వర్, మహిముద్, కుమార్, శీను,రామచందర్, శేఖర్, బాచి, దస్తగిరి, రంజిత్, సాయిరాం, రోహిత్, అభిరామ్, ప్రణయ్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

కడిపికొండలో ...

45వ డివిజన్ పరిధిలోని కడిపికొండ నందు కాంగ్రెస్ యూత్ నాయకులు కట్కూరి రేవంత్, బస్కే ప్రణయ్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కట్కూరి రమేష్, కుమార్, సదానందం, వేణు, దీపక్, శివ, పవన్ పాల్గొన్నారు.

రైల్వే జనరల్ ఇనిస్టిట్యూట్లో...

సౌత్ సెంట్రల్ రైల్వే కాజీపేట జనరల్ ఇన్స్టిట్యూట్ నందు చైర్మన్ దేవుల పల్లి రాఘవేందర్ అధ్యక్షతన స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాజీపేట ఎలక్ట్రికల్ లోకో షెడ్ సీనియర్ డిఈఈ ప్రశాంత కృష్ణసాయి, డిజిల్ లోకో షెడ్ సీనియర్ డిఎంఈ సందీప్ కుమార్ హాజరై జాతీయ పథకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశంలో భాషలు మతాలు వేరైనప్పటికీ భారతీయులంతా ఒకటేనన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్టిట్యూట్ కార్యవర్గ సభ్యులు రాజయ్య, రాజేశ్వరరావు, మాధవ రావు, రవికిరణ్, ప్రశాంత్, ప్రవీణ్, ప్రశాంత్ కుమార్, రఘు, సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు సదానందం, చింత మురళి, సంతోష్ కుమార్, ప్రవీణ్ కుమార్, రైల్వే జేఏసీ చైర్మన్ నరసింగరావు, పాక వేదప్రకాష్ పాల్గొన్నారు.

జీప్ యూనియన్..

తెలంగాణ జీప్ కార్ యూనియన్ జిల్లా అధ్యక్షులు, ఆర్టిఏ మెంబర్ కాటాపూర్ రాజు ఆధ్వర్యంలో కాజీపేట నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ రాష్ట్ర జాగృతి ఉపాధ్యక్షులు దాస్యం విజయ్‌భాస్కర్ హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్, నాయకులు రాజు మల్లయ్య రాజు, పరమేష్, రాజు, బాలస్వామి, గణేష్, అనిల్ కుమార్ రాజేష్, సదానందం, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

నిట్ వరంగల్...



జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిట్ వరంగల్ డైరెక్టర్ బిద్యాధర్ సుబుధి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశ సేవలో ముందుండాలని, మహనీయులను ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ విద్యార్థులు పాల్గొన్నారు..

62వ డివిజన్..

కాజీపేట 62 వ డివిజన్ పరిదిలో స్వతంత్ర దినోత్సవం వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించరు. ఈ కార్యక్రమంలో నాయకులు బొయిని కుమార్‌యాదవ్, పెద్దపల్లి విజయ్, యాసీన్, చిన్న, మద్దేల శోభారాణి, రఫీ, రైమాన్, గౌస్, ఒలి, బాలశ్రీ, రైమినిసబేగం, రజియా, విజయ, భరత్ పాల్గొన్నారు.

మడికొండలో ..

మడికొండ పోలీస్‌స్టేషన్‌లో వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా సీఐ వేణు హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశసేవ చేయడంలో యువత ముందు ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజబాబు, దివ్య, జయరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఏకశిలా పాఠశాలలో..

కాజీపేట మండలం మడికొండఏకశిల పబ్లిక్ పాఠశాల నందు స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏకశిల గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల త్యాగాల జెండావందనం అంటే దేశ సమగ్రతకు చిహ్నం, దేశ ఐక్యతకు నిదర్శనం అన్నారు. అనంతరం చిన్నారులు చేసిన నత్య ప్రదర్శనలు సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండల్ రెడ్డి, ప్రిన్సిపల్ కందికొండ బిక్షపతి, వైస్ ప్రిన్సిపల్ దీపక్ కుమార్, ఇంచార్జ్ శివకుమార్, ఉపాధ్యాయులు ఇందిరా కుమారి, ఆబెద, బిందు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : మండల పరిధిలోని తహసీల్దార్ ఫణికుమార్ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాదావత్ విజేందర్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్లో ఎస్ఐ తోట మహేందర్ ఆధ్వర్యంలో కేజీబీవీ లో స్పెషలాఫీసర్ మెట్టుపల్లి జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం విద్యార్థినులకు బహుమతులు అందజేశారు.

గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ...

77వస్వతంత్ర దినోత్సవ పురస్కరించుకొని హనుమకొండ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జాతీయ జెండాని ఆవిష్కరించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ అజీజ్‌ఖాన్ ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ సెక్రటరీ శేషిజదేవి, డైరెక్టర్ సముద్రాల మధు,11వ డివిజన్ అధ్యక్షులు కందుల సజన్ కాంత్, గ్రేడ్1 ఆఫీసర్ కరుణకుమారి, గ్రేడ్2 మాల్సూర్, పురుషోత్తం, సంతోష్, మమత, రాజేష్, శివ గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

తోట మైదానంలో ....

వరంగల్ : గోపాల్ స్వామి గుడి తోట మైదానం వాకర్స్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా 22వ డివిజన్ కార్పొరేటర్ బసవరాజు కుమారస్వామి హాజరై పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్ సభ్యులు జీ సారయ్య, జయప్రకాష్, పులి ప్రభాకర్, అంజయ్య , వెంకటేశ్వర్లు, రాజేశం, ఓ.ప్రభాకర్, ఐలయ్య, సల్ల కుమార్, సుధాకర్, శివ, నవీన్, వెంకటేశ్వరరావు, రవి ప్రసాద్, సత్యనా రాయణ, తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండలంలో ఎంతో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎన్ నగేష్ జెండా ఆవిష్కరణ చేశారు. పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ శెట్టిపల్లి మురళీధర్ రావు, మహిళాసమాఖ్య కార్యాలయంలో అధ్యక్షురాలు, గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ నానబోయిన రాజారం జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉన్నత పాఠశాలలో శాశ్వత దాతగా పాఠశాలకు విద్యార్థులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించే గంగిశెట్టి శ్రీనివాస్ గౌడ్‌కు జిల్లాలో ఉత్తమ దాతగా గుర్తించి కలెక్టర్ గారి చేతుల మీదుగా బహుమతిని తీసుకోగా వారిని గౌరవించి శాలువలతో సన్మానించడం జరిగింది. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు. ఎమ్మార్వో కార్యాలయంలో తహశీల్దార్ బి.రాజేష్ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఓడుగుల సునీత ప్రవీణ్ గౌడ్, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని అధ్యక్షుడు ఎండి.చాంద్‌పాషా ఆవిష్కరించారు. మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో పాఠశాలలో ఉన్నత అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమాలలో వైస్ ఎంపీపీ గందే శ్రీలత శ్రీనివాస్ గుప్తా, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగేల్లి శ్రీనివాస్, రైతు వేదికల మండల కోఆర్డినేటర్ గోనెల పద్మ నరహరి, టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, ఎంపీడీవో విజయ్ కుమార్, మండల అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ : 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకొని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ పరిధిలోని 31వ డివిజన్‌లో కార్పొరేటర్ మామిండ్ల రాజు తన కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కృషిఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందని అలాంటి మహనీయులను ప్రజలు ఎప్పుడు గుండెల్లో పెట్టుకుని ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

నడికుడ : మండల కేంద్రంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ గుండాల నాగరాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, గ్రామ పంచాయతీ కార్యాలయాలలో స్థానిక సర్పంచ్ లు, రైతు వేదికలో ఏఈఓ రాకేష్, బస్టాండ్ సమీపంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను మండల అధ్యక్షుడు



దురిశెట్టి చంద్రమౌళి(చందు), జడ్పీఎస్ఎస్ ప్రాథమిక పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. సందర్భంగావారు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితమే ఈ స్వాతంత్రమని, స్వాతంత్రం కోసం పోరాడిన అమరులను స్మరించు కుంటు వారి అడుగుజాడలో నడిచి ముందుకు పోవాలని పలువురు నాయకులు కోరారు. మండలకేంద్రంతో పాటు కౌకొండ, సర్వాపూర్, నర్సక్కపల్లి, వరికోల్, నార్లాపూర్, చర్లపల్లి, పులిగిల్ల, ముస్త్యాలపల్లి, రాయపర్తి, ధర్మారం, కంతాత్మకూర్, రామకష్టా పూర్, చౌటుపర్తి, వెంకటేశ్వర్లపల్లె మొదలైన గ్రామాల సర్పంచులు ఆయా గ్రామ పంచాయతీలలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లవుడియా హేమ నాయక్, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి గణపతి రెడ్డి, మండల పశు వైద్యాధికారి డాక్టర్ బాలకష్ణ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, బిఆర్ ఎస్ నాయకులు, అంగన్వాడి టీచర్లు, ఆశాలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకావిష్కరణ చేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్. పతకావిష్కరణ అనంతరం నిర్వహించిన సమావేశంలో వారు పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆనాడు స్వర్గీయ మహాత్మాగాంధీ భారతదేశ నలుమూలల ఊరు,వాడ,పల్లె,పట్నం అని తేడా లేకుండా కుటుంబాన్ని వదిలేసి ఒక్కడే ఒక మహోత్తర శక్తిగా ఆంగ్లేయుల పరిపాల, నిర్బంధ ఉక్కు సంకెళ్ళ నుండి ప్రజలకు విముక్తి కల్పించి స్వతంత్ర భారతావని వడిలో పేద ,బడుగు బలహీన వర్గాలకు ప్రజా పోరాటాల ద్వారా సాధించుకున్న స్వాతంత్రాన్ని, ప్రజలుపొందిన పలాలను గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న జిల్లా నాయకులు ఎండీ రఫీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి, మండల అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్ ,మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి రహీంపాషా, మహిళా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఇల్లందుల ఎలిషా, కటుకూరి బాబు, బర్గెల కుమారస్వామి, బొల్లెపల్లి సంపత్ గౌడ్, ఎస్సీసెల్ మండల ఉపాధ్యక్షులు కొత్తూరు ప్రతాప్ పాల్గొన్నారు.

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం నందు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేస్తున్న దేవాలయ కార్యనిర్వాహణ అధికారి అద్దంకి నాగేశ్వర్ రావు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధానార్చకులు పాతర్లపాటి రవీందర్ ముఖ్య అర్చకులు పాతర్లపాటి శ్రీనివాస్ ఐనవోలు మధుకర్ శర్మ, అర్చక సిబ్బంది దేవాలయ ఒగ్గు పూజారులు నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

వర్తక సంఘం ఆధ్వర్యంలో ....

మట్టెవాడ : దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం ఆధ్వర్యంలో 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. వర్తక సంఘంలోని సభ్యులు ప్రజలు భారతదేశ జాతీయ పతాక ఆవిష్కరణలో పాల్గొని జెండాకు వందనం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పద్మశాలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్దాల నరేందర్, దేశాయిపేట రోడ్డు వర్తక సంఘం అధ్యక్షులు ఆడెపు రవీందర్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం భారతదేశ స్వతంత్రం కోసం పోరాడిన అమరవీరుల చరిత్రను భావి తరాలు ఎప్పుడు స్మరించుకుంటూ ఉండాలని వారి పోరాటాల ఫలితమే స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో వీరరాఘవతు విజయభాస్కర్‌రెడ్డి, కోశాధికారి శిరుప మదన్‌కుమార్, ఉపాధ్యక్షులు మార్గం నాగరాజు కనుగంటి అశోక్ గోరంటాల రవి ప్రకాష్ తిరుమల రమేష్ నేరెళ్ల ప్రవీణ్, సత్యనారాయణ, కష్ణ, ఇనుగాల ప్రభాకర్, రాజు, ప్రశాంత్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

హనుమకొండ చౌరస్తా : 77స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలదరికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేసారు. నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడు తూ బ్రిటిష్ పాలన కింద బానిస జీవితం గడుపుతున్న దేశ ప్రజలకు స్వాతంత్ర్య ఫలాలను అందించింది కాంగ్రెస్. భారతదేశానికి స్వాతంత్ర్య పోరాటంలో స్వా తంత్ర్యం సాధించిన కాంగ్రెస్ పార్టీలో ఉండడం చాలా సంతోషంగా ఉన్నదని అ న్నారు. స్వాతంత్ర్యం కోసంఎంతో మంది కాంగ్రెస్ నేతలు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారు.

ఎందరో అమరుల త్యాగాల ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం అని అన్నారు.నేడు ప్రజాస్వామ్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియంతల ప్రభుత్వాలు నడిపిస్తున్నారు. కానీ ప్రస్తుతం దేశంలో కొంత మంది యకులు మహాత్మా గాంధీని హత్యచేసిన గాడ్సేని బిజేపి కీర్తించడం బాధాకరమని అన్నారు స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో కాంగ్రెస్ కార్యకర్తలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

కొత్త ఓటర్ నమోదు డిజిటల్ మొబైల్ వ్యాన్ ను ప్రారంభించిన నాయిని ఇండియన్ యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొత్త ఓటర్ నమోదు డిజిటల్ మొబైల్‌వ్యాన్‌ను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఇది దేశ వ్యాప్త కార్యక్రమంలో భాగంగా ఈ రోజు వరంగల్ పార్లమెంట్ లో ప్రారంభించడం జరిగింది. ఈకార్యక్రమంలో మాజీ ఎంపి సిరిసిల్ల రాజయ్య, వర్దన్నపేట నియోజకవర్గ కో-ఆర్డినేటర్ నమిండ్ల శ్రీనివాస్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి కూచన రవళి, కార్పోరేటర్ తోట వెంకటేశ్వర్లు, పోతులశ్రీమాన్, టిపిసిసి సభ్యులు గంగారపు అమృతరావు, పిసిసి మాజీ సభ్యులు ఈవి శ్రీనివాస్‌రావు, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్‌సి డిపార్టుమెంటు చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.













కృప సేవా సంస్థ నగదు పురస్కారాలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని కొప్పుల గ్రామంలో గత ఏడాది వచ్చిన ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కప సేవా సంస్థ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా మంగళవారం నగదు పురస్కారాలను అందజేశారు. గ్రామానికి చెందిన ఆకుతోట ప్రీతి ఇంటర్లో 974 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలువగా, పదవ తరగతిలో వేములపల్లి అక్షయ 9.8 జీపిఏ, కుమ్మరి నిషిత 9.3 జీపిఏ, ఇంటర్ మొదటి సంవత్సరంలో 467 మార్కులు సాధించి స్టేట్ థర్డ్‌ర్యాంక్ సాధించిన చాడ సౌమ్యరెడ్డిలను కృపాసేవాసంస్థ తరపున మెమెంటో, ఒక్కొక్కరికి రూ.4 వేల నగదు పారితోషికాలను అందజేయగా, స్థానిక సర్పంచ్ గోలి మాధురి మహేందర్ రెడ్డి, ఎంపిటిసి మేకల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ తోట కుమారస్వామి, ఉప సర్పంచ్ ఆట్ల తిరుపతి, వార్డు సభ్యులు శిరీష, సునీత, నాయకులు పల్లె బుచ్చిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్న కప సేవా సంస్థ అధ్యక్షుడు తోట మహేష్‌ను అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టి అందరికీ ఆదర్శంగా నిలవాలని కొనియాడారు.

ప్రోత్సహించడానికే నగదు పారితోషికాలు


నవతెలంగాణ-శాయంపేట

విద్యార్థులను ప్రోత్సహించడానికి నగదు పారితోషకాలు అందజేస్తున్నట్లు మాజీ సొసైటీ చైర్మన్ దిడ్డి రమేష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం హెచ్ఎం వనం వెంకటేశ్వరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బాసాని శంకరయ్య స్మారకార్థం వారి సోదరుడు బాసాని సుబ్రహ్మణ్యం, దిడ్డి సుశీల సాంబయ్య స్మారకార్థం వారి కుమారుడు రమేష్, సామల వీరేశం స్మారకార్థం అతని కుమారుడు బిక్షపతి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషికాలను అందజేశారు. ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన అల్లం అక్షిత్, బిట్ల సాయిప్రకాష్‌లకు రూ.5వేలు, తృతీయ ర్యాంకు సాధించిన అబ్బుర గొండ చరణ్‌కు రూ.3 వేలు నగదు బహుమతులను అందజేశారు.

పాఠశాల స్థాయిలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ అబ్దుల్లా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం, ఆర్థిక చేయూత

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్స వ సందర్భంగా 2021 వి ద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఐఐటీలో సీట్లు సాధించడంతో మంగళవారంసిద్దార్థ విద్యాసంస్థల చైర్మెన్ కంది గోపాల్ రెడ్డి, విద్యార్థులను భూక్య బాలాజీ, రితీష్‌రెడ్డి, జాటోత్ వినీత్, భూపతి, భరత్‌లను ఘనంగా సన్మానించి ఒక్కొక్కరికి రూ.5వేలు ఆర్థికంగా సహాయంగా అందించారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి గణితం, ఫిజిక్స్ విషయాలపై మరింత అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్‌రెడ్డి, జక్కుల జగదీశ్వర్, మేడి రమేష్‌గౌడ్, కొండపర్తి కృష్ణమోహన్, వల్ల వేణు, వైనాల రాజు, విష్ణు, గణేష్, వీరాచారి, వెంకటేశ్వర్లు, నవీన్, కుమారస్వా మి, కవిత, స్వప్న, రోజా, సృజన, శైలజ, పద్మ, సునీత, స్రవంతి, మౌనిక, సంధ్య పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట తహసిల్దార్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన సుభాషిణిని మంగళవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పరకాల ఏఎంసి మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, పరకాల ఏఎంసీ వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఎంపిటిసిలు గొట్టిముక్కల స్వాతి విష్ణు, గడిపే విజయ విజయ్‌కుమార్, గజ్జి ఐలయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు మోహిబుద్దీన్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, నాయకులు చిందం రవి, మారేపల్లి రవీందర్, వైనాల కుమారస్వామి, మారపల్లి కట్టయ్య, విజేందర్, మార్కండేయ, రఫీ, ప్రపంచ రెడ్డి, రవిపాల్, శ్రీనివాస్‌లు తహసిల్దార్ సుభాషినిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యాలయానికి వచ్చే రైతుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

తహశీల్దార్, డీటీకి రేషన్ డీలర్ల సన్మానం



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ రెవెన్యూ కార్యాలయానికి బదిలీపై వచ్చిన తహసీల్దార్ రాజ్‌కుమార్, డిప్యూటీ తహసీల్దార్ రవిలను మండల రేషన్‌డీలర్ల సంఘం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రేషన్‌డీలర్ల సంఘం మండల అధ్యక్షులు గోరంట్ల వెంకటనారాయణ ఆధ్వర్యంలో డీలర్లు మర్యాద పూర్వకంగా తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌ను కలిసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐ నరేందర్, డీలర్లు జనగాం వెంకట్‌నారాయణ, బీర్రు దర్శన్, పడాల శ్రీలతసురేందర్, వాగ్యానాయక్, అంబాల గోవర్థన్, మహేందర్, ప్రవీణ్, హట్టిసింగ్, శాంతారాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ పోచంపల్లి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నెక్కొండ

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన వేడుకలను నెక్కొండలో మహిళా మండలి ఆధ్వర్యంలో రైతువేదిక, షాదిఖానాలో ఘనంగా నిర్వహించారు. సొసైటీచైర్మన్ మారం రాము కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహ్మద్ రఫీ, మహ్మద్ హమీద్, అరుంధతి, రజియా, షాహిన్, సుల్తానా, లహరి తదితరులు పాల్గొన్నారు.

ఉత్తములకు ప్రశంసాపత్రాలు, అభినందనలు

తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు భాషబోయిన రవి పిలుపుని చ్చారు. తెలంగాణ ఉద్యమ కారుల పోరంరాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఈ నెల 20వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సభ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యమకారుల కొరకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని కోరారు. మండల అధ్యక్షులు చిలువేరు రమేష్ మాట్లాడుతూ ఈరోజు భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా ఆరోజు స్వాతంత్ర్యం కోసం పోరాడిన వాళ్ళను సమరయోధులుగా గుర్తించి వారికి పింఛన్లు ఇచ్చారో అదే విధముగా తెలంగాణ కోసం కొట్లడిన ఉద్యమకారులను గుర్తించి నెలకు రూ.15 వేల చొప్పున పింఛాన్ ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ఉద్యమ కారుల గురించి మాట్లాడిన ఆనాటి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ప్రస్తుత నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు, నియోజవర్గ ఇంచార్జి రవీందర్‌రెడ్డి, సీతంపేట చేరాలు, కందుకూరి చంద్రమోహన్, అనుమాండ్ల విద్యాసాగర్, శీలం యాదగిరి, గరిగె మురళి, జన్ను కిషన్, ఇమ్మడి రాజేందర్, పోతరాజు ప్రభాకర్, డాక్టర్ బలరాం, తెలంగాణ ఉద్యమ జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘం పటిష్టతకు పాటుపడాలి

వారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవ్



నవతెలంగాణ-హసన్‌పర్తి

వారాల కుల సంఘం పటిష్టతకు కుల పెద్దలు పాటుపడాలని వారాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిగ్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వారాల కుల సంఘం కమ్యూనిటీ భవనంలో సోమవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారాల కుల సంఘం హసన్‌పర్తి అధ్యక్షుడు గౌరిశెట్టి సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిగ్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో ఉద్యమ నాయకుల పోరాట ఫలితమే భారతదేశ స్వాతంత్ర్యానికి మూలమన్నారు. అలాగే వారాల కుల సంఘం సంక్షేమ ఫలాల సాధన కోసం కుల సభ్యులందరు ఏకదాటిపైకి వచ్చి ఐకమత్యం చాటాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వారాల కుల సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు పావుశెట్టి వెంకటేశం, గుండమీది రవీందర్, పావుశెట్టి శ్రీధర్, కందుకూరి చంద్రమోహన్, గుండమీది రాజేందర్, కందుకూరి సుధాకర్, గంట నాగేశ్వర్‌రావు, పావుశెట్టిరాజు, రుషి, కందుకూరి శ్రీకాంత్, పావుశెట్టి యాదగిరి, మహెందర్, సత్యం, కోటిలింగం, సాంబయ్య, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయుడు అచ్చ సుదర్శన్

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రానికి చెందిన అచ్చ సుదర్శన్ ఆదర్శ ఉపాధ్యాయుడిగా అందరికి సుపరిచితుడే. ఆయన నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో హెడ్‌మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా ఇంటినుంచి సర్కారు బడికి బయలుదేరాడు. బస్సు కోసం ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డు వద్ద స్కూల్‌కు వెళ్లేందుకు సర్కారు బడి స్కూల్ యూనిఫాంలో రోడ్డుపై వేచి చూస్తుండడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఆయన చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు అచ్చ సుదర్శన్ కావడంతో ఆయన ఫోటో తీసుకొని సోషల్ మీడియాలో వైరల్ చేసారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడంటే ఇలాఉండాలి అని ఆయనలాంటి వారు విద్యార్థులకు ఆదర్శమని, ఆచరించి పాటింపజేసే ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గదర్శకులంటూ ఒక్కొక్కరు ఒక్కో కామెంట్ పెడుతూ సోషల్ మీడియాలో వైరల్ చేయడం అందరిని ఆలోచింపజేయడమే కాకుండా సర్కారు బడులలో పనిచేసే ఉపాధ్యాయులు అచ్చ సుదర్శన్‌ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులకు బోధన చేస్తే ప్రతి విద్యార్థి ఒక గొప్ప పౌరుడుగా తీర్చిదిద్దబుతాడని పలువురు చర్చించుకుంటున్నారు.

19న జరిగే ధర్నాను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ జిల్లా భీమారంలోని జీఎంఆర్ గార్డెన్స్ లో హనుమకొండ జిల్లా రెడ్డిసంక్షేమ సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రెడ్డిసంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గోపు జయపాల్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వము 2018లో హామీ ఇచ్చిన విధంగా రెడ్డి కార్పొరేషన్ ను రూ.5వేల కోట్లతో సత్వరమే ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 19న హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా సుమారు పదివేల మంది రెడ్డి కులస్థులచే నిర్వహించ తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘాల రాష్ట్ర, జిల్లా నా యకులు రెంటాల కేశవరెడ్డి, రావుల నరసింహారెడ్డి, చందుపట్ల నరసింహారెడ్డి, కామిడి సతీష్‌రెడ్డి, రాధారపు సంజీవరెడ్డి, బిల్లా సుధీర్ రెడ్డి, జనగాం జిల్లా అధ్య క్షుడు లోకమంతరెడ్డి, వీసం సురేందర్‌రెడ్డి, మన్నెం ఇంద్రారెడ్డి, కూచన రవళి రెడ్డి, రాజిరెడ్డి, పులివీరారెడ్డి, లెక్కల జలంధర్ రెడ్డి, కోయగూర వెంకటరంగారెడ్డి, వీసం రమణా రెడ్డి, జినుగు గోవర్ధన్‌రెడ్డి, మాడుగుల పాపిరెడ్డి, దూదిపాల తిరుప తిరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, నల్ల సంతోష్ రెడ్డి, గంగిడి ప్రభాకర్ రెడ్డి, వనంరెడ్డి, అర్జుల కిషన్ రెడ్డి, పత్తి సం పత్ రెడ్డి, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ జిల్లా రెడ్డి సంఘం నూతన కమిటీ ఎన్నిక

హనుమకొండ జిల్లా రెడ్డిసంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా అర్జుల కిషన్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడుగా పత్తి సంపత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఊకంటి వనంరెడ్డితో పాటు మరో 30 మందిని జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఘనంగా ఎమ్మెల్సీ పోచంపల్లి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నడికూడ

వరంగల్ ఉమ్మడి జిల్లాల స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం నడికూడ మండల కేంద్రంతో పలు గ్రామాల్లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్సీ పోచంపల్లికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో వైస్ ఎం పీపీ చందా కుమారస్వామి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చంద్ర మౌళి(చందు) ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతిరెడ్డి, గ్రామ సర్పంచులు ఊర రవీంద్రావు, మేకల రమేష్, ఎంపిటిసిలు మేకల సతీష్, బిఆర్ఎస్ పార్టీ సమన్వయ సభ్యులు మచ్చ రవీందర్, కోడెపాక కరుణాకర్, పర్నెం తిరుపతి రెడ్డి, టిఆర్ఎస్వి జిల్లా కో-ఆర్డినేటర్ పోచంపల్లి రఘుపతి, టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు దురిశెట్టి వెంకటేష్, టిఆర్ఎస్వి సీనియర్ నాయకులు గుడికందుల శివ, ఓనపాకల శివ టిఆర్ ఎస్వై యూత్ ప్రధాన కార్యదర్శి సురాబు శ్రీకాంత్, గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

గుడిబండల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

వరంగల్ నగరంలోని హన్మకొండ గుడిబండల్ ప్రాంతం లో వాడ పెద్దలు సల్వాది పర్శరాములు, సల్వాది కొరివి, సల్వాది రాజారామ్, ఆవుల గోపి, దార సదానందం బూజుగుండ్ల రాజయ్య తదితరులు జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ వాడలో జాతీయ జెండా పండుగ జరుపుకోవడం సోంతోషంగా ఉందని, ఈ ప్రాంత యువత మహనీయుల స్ఫూర్తితో వాడ అభివృద్ధికి కృషిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సల్వాది లోకి, బుజుగుండ్ల శివరాజ్, ఆవుల సతీష్, పనికెల రాజు, గిద్దె కిరణ్, సంపతి కమలాకర్, మన్నెవాసు, గరిగేఅశోక్, గరిగే బాల, రాజు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.







నవతెలంగాణ-వరంగల్

తెలంగాణ రాష్ట్ర ఎన్పీడీసీఎల్‌లో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ ఎం.సాల్మన్ బెస్ట్ ఎంప్లాయ్ అవార్డ్‌ను తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ చేతుల మీదుగా మంగళవారం అజంజహి మిల్‌గ్రౌండ్స్‌లో అందుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిన్యా, వరంగల్ జెడ్ పి చైర్‌పర్సన్ గండ్రజ్యోతి, వరంగల్ ఎంపి పసునూరి దయాకర్, బీఆర్ఎస్ నాయకులు చెరుకు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

పత్రి లక్ష్మికి సామాజిక సేవ అవార్డు

హనుమకొండ జిల్లాలోని పోలీసు పరేడ్ గ్రౌండ్ లో 77 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో బాగంగా ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్ ,జిల్లా కలెక్టర్, కుడ చైర్మన్, అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా సామాజిక సేవ అవార్డు ను నెహ్రూ యువ కేంద్ర వాలెంటర్ పత్రి లక్ష్మీ స్వీకరించారు. అదేవిధంగా వంగపహాడ్ గ్రామానికి చెందిన నక్క భరత్, రాయపర్తి మండలానికి చెందిన దోమల నవీన్ నెహ్రూ యువ కేంద్రవాలెంటర్స్‌గా తాము చేసిన సామాజిక సేవలకుగాను అతిధుల చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి శ్రీనివాస్ కుమార్, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్స్ భరత్ వీర్ లు పత్రి లక్ష్మి నక్క భరత్, దోమల నవీన్ లను అభినందించారు.

బల్దియా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు....

భారత స్వాతంత్ర్య దినోత్సవంసందర్భంగా మంగళవారం ఉత్తమ సేవలు అందించిన బల్దియా కు చెందిన అధికారులు సిబ్బందికి హన్మకొండ, వరంగల్ లలో నిర్వహించిన వేడుకలలో ముఖ్య అతిధుల చేతుల మీదుగా ప్రశంసపత్రాలు అందజేశారు. హన్మకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయభాస్కర్, నగర మేయర్ గుండు సుధారాణి,జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా చేతుల మీదుగా పౌర సంబం ధాల అధికారి మొహమ్మద్ అయుబ్‌అలీ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాజయ్య, సంజయ్ కుమార్, డి ఈ రవికుమార్, ఏ ఈ కార్తీక్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ నవీన్ కుమార్, బిల్ కలెక్టర్ రాకేశ్, సానిటరీ ఇన్స్పెక్టర్లు అనిల్‌కుమార్, భీమయ్య, డిఆర్ఎఫ్‌టీం సభ్యులు సాయికుమార్ గోనెల స్వామి, పీహెచ్ వర్కర్ ఎర్ర విజయ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. అదే విధంగా వరంగల్ ఐడీఓ సి స్థలంలో జీ డబ్ల్యూ ఎంసీటౌన్ ప్లానింగ్ టిపి టి గౌరీ శంకర్, సూపర్వై జర్ అవినాష్, అసిస్టెంట్ ఇంజనీర్లు ముజమ్మిల్ సతీష్ కుమార్, సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్, చైన్మెన్ పోచయ్య, యు డి ఆర్ ఐ విజయ్ కుమార్, డిఆర్ ఎఫ్ టీం సభ్యులు రాజు, ఉపేందర్ పారిశుద్ధ్య కార్మికు, జే ప్రవీణ్ లకు శాసన మండలి డెప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జడ్పీ చైర్మన్ గండ్రజ్యోతి, ఎంపీ పసునూరి దయాకర్, శాసన సభ్యులు పెద్ది సూదర్శన్ రెడ్డి, చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు.

దుగ్గొండి : మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులకు స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ అధికారులుగా ఎంపికయ్యారు.మండలంలోని పీఆర్ ఏఈ హరిధాస్యం వెంకటేశ్వర్లు, గ్రామీణ ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాస్ లు ఉత్తమ మండల అవార్డు గ్రహీతలుగా ఎంపిక కాగా ఎంపీడీవో కష్ణ ప్రసాద్ అధ్యక్షతన ముఖ్య అతిథిగా ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య హాజరు కాగా మండల పాత్రికేయులు,అవార్డు గ్రహితలకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీ శ్రీధర్‌గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దోర్నాల రమేష్, ప్రధాన కార్యదర్శి రౌతు హరికృష్ణ, కోశాధికారి తోకల శ్రీనివాస్ రెడ్డి, వంగాల ప్రేమ్ సాగర్ రెడ్డి, పర్లపెల్లి ప్రతాప్, కందుల శ్రీనివాస్,పొగాకు సాయి తేజ గౌడ్, ఎంపీటీసీలు కుమారస్వామి మోర్తాల రాజు,సుమన్, సోనీ, మమత, అరుణ, ఈజీఎస్ ఈసి రాజు, సమ్మయ్య, భద్రు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామపంచాయతీలుగా పత్తిపాక, కొప్పుల

శాయంపేట : మండలంలోని పత్తిపాక, కొప్పుల గ్రామాలను ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపిక చేశారు. హనుమకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో మంగళవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ గ్రామపంచాయతీ పురస్కారాలను ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, డిప్యూటీ కలెక్టర్ మహేందర్ జి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను ఆయా గ్రామాల సర్పంచులు చిట్టిరెడ్డి రాజిరెడ్డి, గోలి మాధురి మహేందర్ రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గండ్ర దంపతుల సహకారంతో గ్రామాలను అభివద్ధి చేశామని, తాము చేసిన సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ గ్రామపంచాయతీ పురస్కారంతో సత్కరించడం ఆనందంగా ఉందన్నారు.ఉత్తమ గ్రామపంచాయతీ పురస్కారం పొందిన సర్పంచ్లను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అభినందించారు. ఎంపీడీవో కార్యాలయంలో పనిచేస్తున్న అటెండర్ మొహరున్నీసా ఉత్తమ పురస్కారం అందుకున్నారు.

ఉత్తమ పురస్కారం అందుకున్న డీటీ భద్రు నాయక్

శాయంపేట మండల డిప్యూటీ తాసిల్దారు గా పనిచేస్తున్న భద్రు నాయక్ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం హన్మకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ మున్సిపల్ కమిషనర్ గుండు సుధారాణి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఉత్తమ పురస్కారం అందుకున్న డిటి ని తహసిల్దార్ సుభాషిని, సిబ్బంది అభినందించారు.

ఉత్తమ మండలంగా కమలాపూర్

కమలాపూర్ : మండలానికి జిల్లాలోనే ప్రత్యేకమైన గుర్తింపు లభించింది. జిల్లాలోనే ప్రథమంగా కమలాపూర్ మండలంలో ప్లాస్టిక్ బాటిల్స్ తో బస్సు షెల్టర్ నిర్మించడం, వాటర్ బాటిల్ క్రషింగ్ మెషిన్ ప్రారంభించడం, వందకు వందశాతం ఇంకుడు గుంతలు నిర్మించడం, మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకానికి సంబంధించి అత్యధికంగా పని దినాలు కల్పించడం, ఇలాంటి మరెన్నో విభాగాల్లో కూడా కమలాపూర్ మండలాన్ని అభివద్ధి చేస్తున్నందుకు జిల్లాలోనే ఉత్తమ మండలం గా ఎంపిక చేశారు. మండలాన్ని ఉత్తమ మండలం గా తీర్చిదిద్దడంలో ఎంతగానో కషిచేసిన కమలాపూర్ ఎంపీపీ తడక రాణి శ్రీకాంత్, జడ్పిటిసి లాండిగే కళ్యాణి లక్ష్మణరావు, ఎంపీడీవో జి.పల్లవిలను జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్ భాస్కర్ అభినందించి అవార్డులు అందజేశారు.

ఉత్తమ పోలీసు అధికారిగా సిఐ సంజీవ్

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతి సంవత్సరం ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు అవార్డులు అందజేయడం, ప్రశంసా పత్రాలు ఇవ్వడం జరుగుతుంది. అందులో భాగంగానే ఈ సంవత్సరం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉత్తమ పనితీరు కనబరిచిన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా కమలాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ కుమార్ కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. కమలాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సంజీవ్ కుమార్ కు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఉత్తమ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా అవార్డు రావడం పట్ల అన్ని పార్టీల రాజకీయ నాయకులు, మండల అధికారులు, జర్నలిస్టులు, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

ఉత్తమ జీపీ, సర్పంచ్, సెక్రటరీలకు అవార్డు

వేలేరు: మండలంలోని ఎర్రబెల్లి గ్రామం జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీ, సర్పంచ్, సెక్రటరీగా ఎంపిక కావడంతో హన్మకొండలో జరిగిన 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే వినయ్ బాస్కర్, కలెక్టర్ సిక్తా పట్నాయక్ లు ఆ గ్రామ సర్పంచ్ గూడ కవితా-రాజ్ కుమార్, సెక్రటరీ ఎం క్రాంతికుమార్ లకు అవార్డ్ ప్రశంసా పత్రం అందజేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ గూడ కవితా-రాజ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజల మౌళిక వసతులు రోడ్డు, వీధిదీపాలు, పారిశుధ్యం విషయంలో అసౌకర్యం కలగకుండా, శ్మశానవాటిక, డం పింగ్ యార్డ్, పల్లెప్రకతివనం, సామూహిక మరుగుదొడ్డి తదితర పల్లెప్రగతి పనులు పజలసౌకర్యార్థం సకాలంలో ఏర్పాటు చేసుకున్నందుకు అవార్డు రావడం జరిగిందని తెలిపారు. ఇట్టి అవార్డుని గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులతో ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్, కలెక్టర్ సిక్తాపట్నాయక్ ల చెతులమీదుగా అందుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు.

ఛాంబర్ సేవలకు గుర్తింపు ...

కాశిబుగ్గ: వరంగల్ నగరంలో ఎంతో కాలంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి నగర అభివద్ధిలో పాలుపంచుకుంటున్న చాంబర్ ఆఫ్ కామర్స్ ఇటవల సంభవించిన భారీ వర్షాల వలన నిరాశ్రయులైన లోతట్టు ప్రాంత ప్రజలకు పునరావాస కేంద్రాలలోని బాధితులకు ఆహారంతో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. వారిసేవలకు గుర్తింపుగా మంగళవారం శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య పోలీస్ కమిషనర్ రంగనాథ్ జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతిల చేతుల మీదుగా చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ప్రశంస పత్రం అందుకున్నారు. కార్యక్రమంలో ఛాంబర్ కామర్స్ ప్రతినిధులు మొగిలి చంద్రమౌళి, మాడూరి వేద ప్రకాష్, సాగర్ల శ్రీనివాస్, అల్లే సంపత్, కంభంపాటి కుమారస్వామి, కటకం పెంటయ్య, గోరంటాల యాదగిరి, దుగ్యాల గోపాల్ రావు, కంది రవీందర్ రెడ్డి, కైలాస హరినాథ్, రాజేశ్వర్ రావు, కంచ సంపత్ పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న డీటీ మధుసూదన్

చెన్నారావుపేట: మండలపరిధిలోని రెవెన్యూ శాఖ డిప్యూటీ తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న మధుసూదన్ స్వతంత్ర దినోత్సవం పురస్కరిం చు కొని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు.

ఉత్తమ పురస్కారంఅందుకున్న ఫ్రాన్సిస్కా

మండల పరిధిలోని వైద్య ఆరోగ్యశాఖ విభాగంలో జల్లి గ్రామంలో ఏఎన్ఎంగా విధులునిర్వహిస్తున్న ఫ్రాన్సిస్కా స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకున్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్నగ్రామ సర్పంచ్

నెక్కొండ :77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పంచాయతీ రాజ్ శాఖ విభాగంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎంపికైన నెక్కొండ మండలంలోని అమీన్ పేట గ్రామము,ఉత్తమ సర్పంచ్‌గా గరికపాటి హనుమంతరావు, సెక్రెటరీ పుట్టపాక ప్రియాంకకి ఉత్తమ పంచాయతీ కార్యదర్శి అవార్డు రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ చేతుల మీదుగా వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా అవార్డు ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ వైస్ చైర్పర్సన్ గండ్ర జ్యోతి ఎంపీ దయాకర్ నన్నపనేని నరేందర్ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్‌రెడ్డిల మధ్య అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ చిల్పూరి ఎల్లయ్య, వార్డు సభ్యులు మంద యాకయ్య, డెక్క సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మన అగ్రిటెక్ ఫౌండేషన్ సేవలకు గుర్తింపు

కాశిబుగ్గ : వరంగల్ వ్యవసాయ మార్కెట్ లోని మన అగ్రిటెక్ ఫౌండేషన్ రైతులకు చేస్తున్న సేవలకు గుర్తింపు లభించింది. మంగళవారం స్వాతం దినోత్సవం సందర్భంగా హన్మకొండ లోని పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్, ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, పోలీస్ కమిషనర్ రంగనాథ్‌ల చేతుల మీదుగా మన అగ్రిటెక్ ఫౌండర్ పాశికంటి రమేష్ ప్రశంస పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా పాశికంటి రమేష్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ద్వారా వ్యవసాయరంగాన్ని ఆధునికరణ దిశగా తీసుకు వెళ్లేందుకు తాము చేస్తున్న కృషిని గుర్తించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో రైతులకు, వ్యవసాయ రంగానికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని అన్నారు.

మండలంలో ఉత్తములు ముగ్గురు....

నెక్కొండ : మండలంలో ముగ్గురు జిల్లా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రశంసా పత్రాలను అందుకున్నారు. నెక్కొండ రెవెన్యూ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సిహెచ్.రఘు ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యారు. అలాగే విద్యుత్‌శాఖలో రెడ్లవాడ లైన్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తున్న దుర్గాల భద్రయ్య, ఉపాధి హమీ పథకం జేఈ(ఈసీ) బి. రజితలు ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికయ్యారు. జిల్లా కలెక్టర్‌రేట్ జరిగిన స్వా తంత్ర్య దినోత్సవ వేడుకల్లో శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి, ఎంపీ పసూనూరి దయాకర్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి ప్రశంసాపత్రాలను ఉద్యోగులు అందుకున్నారు. రెవెన్యూ కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ రఘు ఉత్తమ ఉద్యోగిగా ఎంపికవ్వడంపట్ల తహసీల్దార్ రాజ్‌కుమార్, డీటీ రవి, ఆర్ఐ నరేందర్, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులు వెంకటనారాయణ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. జేఈ రజిత ఉత్తమ ఉద్యోగిగా ఎంపికవ్వడంపట్ల ఎంపిడిఓ శ్రీనివాస్, ఏపివో జాకబ్, టెక్నికల్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది అభినందించారు. అలాగే విద్యుత్‌శాఖ లైన్ ఇన్స్‌పెక్టర్ దుర్గాల భద్రయ్య ఉత్తమ ఉద్యోగి ఎంపికవ్వడంపట్ల విద్యుత్ శాఖ ఏడీఈ అయిలయ్య, ఏఈ చిరంజీవి, విద్యుత్‌శాఖ సిబ్బంది, ఉపసర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య, ముదిరాజ్ సంఘం మండలసభ అధ్యక్షులు, వార్డు సభ్యులు తోట సాంబయ్యతోపాటు సంఘం సభ్యులు యాకయ్య, రాజు, స్వామి, కనకయ్య తదితరులు అభినందించి ప్రశంసించారు.

ఉత్తమ పురస్కారం అందుకున్న డాక్టర్ దిలీప్ కుమార్

హనుమకొండ చౌరస్తా : హనుమకొండ నయీమ్ నగర్ లో కీర్తి చిల్డ్రన్ హాస్పిటల్ డాక్టర్ దిలీప్ కుమార్ 77వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మంగళవారం హనుమకొండలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ పురస్కారం అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ నాకు ఈ రోజు ఉత్తమ పురస్కారం రావడంఎంతో ఆనందంగా ఉంది. జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్, వరంగల్ మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా షేక్, హనుమకొండ పశ్చిమ ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ వినయ్ భాస్కర్, వరంగల్ మేయర్ గుండుసుధారాణి, కూడా చైర్మన్ సుందర్ రాజ్‌యాదవ్ వంటి ప్రముఖుల ఈరోజు వారి చేతుల మీదుగా ఉత్తమ పురస్కారం అందుకోవడం స్వతంత్ర దినోత్సవం రోజున అవార్డుఅందుకోవడం గర్వంగా ఉందన్నారు. నేను గత 15 ఏళుల్లఆ ప్రాక్టీస్ చేయడం జరుగుతుంది. నా దగ్గరికి వచ్చే పేషెంట్స్ చాలా నిరుపేద కుటుంబానికి చెందిన వారు ఉంటారు నా శాయశక్తుల పేషెంట్స్ కు ఎంతో సేవ చేస్తాను, ఇంకా చేస్తాను ఇంకా భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ అవార్డు అందుకోవడానికి ఎంతగానో కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాల అందజేత

ఆత్మకూర్ : స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా ఆత్మకూర్ మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో విధి నిర్వహణలో సమర్ధ వంతమైన సేవలు అందించిన అధికారులకు ప్రశంసాపత్రాలను అందించారు. మంగళవారం హన్మకొండ పేరేడ్ గ్రౌండ్లో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ చేతుల మీదుగా తహసిల్దార్ సురేష్ కుమార్, పోలీస్‌విభాగంలో ఎస్సై ప్రసాద్,కానిస్టేబుల్స్ బి.శ్రీనివాస్,ఆర్.శ్రీనివాస్ అధికారులు ప్రశంసాపత్రాలను అందుకున్నారు.

ఎస్సై ఉద్యోగం సాధించిన వ్యక్తికి సన్మానం

సంగెం : మండలంలోని వంజరపల్లి గ్రామానికి చెందిన పొన్నాల గోవర్ధన్ ఇటీవల ప్రకటించిన ఎస్సై ఫలితాల్లో విజయం సాధించి ఉద్యోగం పొందారు. ఈ సందర్భంగా సర్పంచ్ పెంతల స్రవంతి అనిల్ ఘనంగా సన్మానించారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వంజరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో లక్కమారి కాపు సంక్షేమ సంఘం మండల,జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని ఎస్సై ఉద్యోగం సాధించిన వ్యక్తిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పెంతల స్రవంతి అనిల్ లక్కమారికాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎడాకుల మల్లారెడ్డి,కూస రవీందర్,కూస సంపత్ కుమార్,గోనె మల్లయ్య, కర్దూరి సంపత్, మొంద్రాయి ఎంపీటీసీ కొనుకటిరాణి మొగిలి,సర్పంచ్ గూడ కుమారస్వామి, పెండ్లి పురుషోత్తం,కొనుకటి ప్రశాంత్ పాల్గొన్నారు.



















